A-000451

సంపుటము - I
నెం. 5

23 ఫిబ్రవరి, 1999
మంగళవారము
(శక సం. 1920
ఫాల్గుణ - 4)

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

### విషయసూచిక

పేజి నెం.

1. సభాకార్యక్రమము : ... 559
వాయిదా తీర్మానముల అనుమతి గురించి
2. ప్రశ్నలు-వ్రాతపూర్వక సమాధానములు ... 561
3. స్వల్ప వ్యవధి ప్రశ్న ... 581
4. జీరో అవర్ ... 589
5. ప్రభుత్వ ప్రతిపాదన ... 604
కొంతమంది కాంగ్రెస్ సభ్యుల సస్పెన్షన్
6. అర్జీల సమర్పణ ... 616
7. సభాసమక్షంలో వుంచిన పత్రములు ... 620
8. ప్రకటన ... 620
శ్రీ అసదుద్దీన్ ఓవైసీ అరెస్టు మరియు విడుదల గురించి
9. సంతాప ప్రతిపాదన ... 621
మాజీ సభ్యులు శ్రీ వేమారెడ్డి రామచంద్రా రెడ్డి మృతిపట్ల
10. 1999-2000 సం.నకు వార్షిక ఆదాయ వ్యయపట్టిక (బడ్జెట్) ... 621
సాధారణ చర్చ - రెండవ రోజు
11. హోమ్ శాఖమంత్రి స్టేట్‌మెంటు ... 646
రంగారెడ్డి జిల్లాలో 22-2-1999 వ తేదీన జరిగిన డెకాయిటీ గురించి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే
శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది.
1999

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ యనమల రామకృష్ణుడు |
| ఉప సభాపతి | : | శ్రీ ఎస్. మహమ్మద్ ఫరూక్ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ బుచ్చయ్య చౌదరి |
| | | శ్రీ కె. జయరాం |
| | | శ్రీ కరణం రామచంద్రరావు |
| | | శ్రీ బషీరుద్దీన్ బాబూఖాన్ |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | శ్రీ డి. రాజగోపాల్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ పి. వెంకటేశన్ |
| కార్యదర్శి | : | శ్రీ ఎస్.డి. కమలాకర్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఓ.వి. శర్మ |
| | | శ్రీ కె. తుల్జానందసింగ్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ టి.వి. సత్యనారాయణ |
| | | శ్రీ డేవిడ్ జ్ఞానకన్ |
| | | శ్రీ ఆర్. భాస్కరన్ |
| | | శ్రీ సయ్యద్ అహమద్ |
| | | శ్రీ ఎస్.వి. రామిరెడ్డి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీమతి ఇందిరాగాంధి |
| | | శ్రీ పి. కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణరావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| | | శ్రీ ఎం.ఎ. సిద్దిఖీ |
| | | శ్రీ ఎస్.ఆర్.పి. వత్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి.ఎస్. గోపాలకృష్ణ |
| | | శ్రీ జి. నారాయణరెడ్డి |
| | | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి |
| | | శ్రీమతి బి. కనకరామలక్ష్మి |
| | | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

పదహారవ సమావేశము: ఐదవ రోజు

మంగళవారము, ఫిబ్రవరి 23, 1999

(సభ ఉదయం 9.00 గంటలకు సమావేశమైనది)

(గౌ.సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు.)

సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల అనుమతి గురించి

(ప్రతిపక్ష పార్టీలకు చెందిన గౌరవ సభ్యులందరు మూకుమ్మడిగా లేచి నిల్చొని వారు ఇచ్చిన వాయిదా తీర్మానాల గురించి మాట్లాడ ప్రయత్నించారు.)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి(ఖైరతాబాద్):- న్యైవెలి కార్పొరేషన్...

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి(పాతపట్నం):- అధ్యక్షా....

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ(పెదకూరపాడు):- అధ్యక్షా, ఈ రాష్ట్రం అంధకారం అయిపోతున్నది. అసెంబ్లీ సమావేశాలు జరుపుకునే పరిస్థితి లేదు. 'సర్వాంధ్ర ప్రదేశ్' బదులు 'అంధకార ఆంధ్ర' అంటే బాగుంటుంది.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, అధ్యక్షా,......

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి(ఆత్మకూర్):- ముఖ్యమైన విషయం సర్.

Mr. Speaker:- I have received five adjournment motions.

Notice of adjournmet motion given by Sri P. Ramaiah, Sri N. Raghava Reddy, Sri Jakka Venkaiah, Sri M.A. Gafoor, Sri N. Narasimha Reddy, Sri N. Ram Mohan Rao, Smt. P. Bharathi, Sri D. Rajagopal, Sri Kunja Bojji, Sri K. Ramulu, Sri S. Venkata Veeraiah, Sri J. Ranga Reddy, Sri T. Chenchaiah and Ch. Raji Reddy with regard to the threat given by Nyveli Lignite Corporation and NTPC to stop power supply for non-clearing the dues by A.P. TRANSCO and imposition of 24% sur-charge leading to critical position in the State, has been disallowed.

Notice of adjournment motion given by Sri P. Nageswara Rao, Sri Ch. Rajeswara rao, Sri Vanka Satyanarayana, Sri M. Anjaneyulu, Sri Ch. Vittal Reddy, Sri K. Subba Raju, Sri K. Ramakrishna, Sri D. China Mallaiah, Sri M.B. Chowhan, Sri U. Narayana Rao, Sri P. Saraiah, Sri V. Abbaiah, Sri G. Demudu, Sri G. Yadagiri Reddy, Sri G. Mallesh and Sri B. Pullaiah, with regard to the threat for stoppage of power supply by Nyveli Lignite Corporation to the State of Andhra Pradesh for non-payment of their dues has been disallowed.

Notice of adjournment motion given by Smt. N. Lakshmi Parvathi with regard to the death of eight persons in Narsipatnam of Visakhapatnam due to Gastro Enterities and also for the death of some people in Adilabad District in the past due to the same cause, has been disallowed.

Notice of adjournment motion given by Sri P. Janardhan Reddy, Sri Gade Venkat Reddy, Sri J.C. Diwakar Reddy, Sri K. Lakshminarayana, Sri D.S. Redya Naik, Sri D. Nagender, Sri M. Shashidhar Reddy, Dr. P.V. Ranga Rao, Dr. D.L. Ravindra reddy, Sri K.R. Suresh Reddy, Sri T. Jeevan Reddy, Sri N. Venkat Rama Raju, Sri S. Sambaiah, Sri M. Narayana Reddy, Sri N. Varadarajulu Reddy, Sri E. Prathap Reddy, Sri M. Sikhamani, Sri R. Venkat Reddy, Smt. K. Jyothi Devi, Sri M. Narasimhulu, Sri G. Muddu Krishnama Naidu, Sri D. Rajasekhar, Sri Kothakota Prakash Reddy, Sri P. Indra Reddy, Sri H. Appaiah Dora and Sri Gudibandi Venkat Reddy with regard to the non-clearance of dues of Rs.683 crores to Nyveli Lignite Corporation by the Andhra Pradesh State and its threat to divert the power allocated to Andhra Pradesh to other States, has been disallowed.

Notice of adjournment motion given by Sri Asaduddin Owaisi and Sri Mumtaz Ahmed Khan with regard to the threat by Nyveli Lignite Corporation to divert the power allocated to Andhra Pradesh to other State for non-clearance of dues of Rs.683 crores, has been disallowed.

Anyway, budget discussion is going on. You can discuss it.

(Interruptions continued)

Mr. Speaker:- O.K, you agree for discussion under rule 304. You will commonly agree for it. I will post it. Give notice under Rule 304.

Sri Asaduddin Owaisi:- What about tomorrow?

Mr. Speaker:- You tell me. I will post it whenever you want, either tomorrow or day-after-tomorrow. You give notice. I will post it.

### ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు·

### రాష్ట్రంలో అల్యూమినియం పరిశ్రమలు నెలకొల్పుట

41-

*7888-సర్వశ్రీ ఎం·ఎ· గఫూర్(కర్నూలు), ఎన్· రాఘవరెడ్డి(నకిరేకల్), పాటూరు రామయ్య(నిడుమోలు), సి·హెచ్· రాజిరెడ్డి(జనగామ), ఎన్, నరసింహారెడ్డి (ఇబ్రహీంపట్నం), కె· రాములు(నల్గొండ), కుంజ బొజ్జి(భద్రాచలం), టి· వెంకయ్య (సంతనూతలపాడు), ఎన్· రామమోహనరావు((మంగళగిరి), శ్రీమతి పి· భారతి, సర్వశ్రీ డి· రాజగోపాల్, ఎస్· వెంకట శ్వరయ్య, జె· రంగారెడ్డి: గనులు, భూగర్భ శాఖామంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో ముడి అల్యూమినియం నిల్వలు పెద్ద మొత్తంలో లభ్యమౌతున్న విషయం విదితమేనా;

(ఆ) అయినచో, వాటికి సంబంధించిన వివరాలెవ్వి;

(ఇ) అల్యూమినియం పరిశ్రమలు నెలకొల్పుటకు ఏవైనా ప్రయివేటు మరియు ప్రభుత్వ కంపెనీలు ఆసక్తి చూపినవా; అయినచో అందుకు సంబంధించన వివరాలెవ్వి; వాటిలో దేనికి అనుమతి నివ్వకపోవడానికి గల కారణములెవ్వి;

(ఈ) రాష్ట్రంలో లభ్యమౌతున్న ఖనిజ నిల్వలను వినియోగించుకొనే అల్యూమినియం పరిశ్రమలను నెలకొల్పడానికి తీసుకున్న, తీసుకొనబోవు చర్యలెవ్వి?

గనుల భూగర్భశాఖామంత్రి (శ్రీ బి.వి. మోహన్‌రెడ్డి):-(అ) అవునండి.

(ఆ) రాష్ట్రంలోని బాక్సైటు నిక్షేపాలు రెండు ప్రాంతాలలో అంటే విశాఖపట్నం, తూర్పుగోదావరి జిల్లాలలో చింతపల్లి, అరకు ప్రాంతాలలో వున్నాయి. ఈ నిక్షేపాలు రిజర్వు, అటవీ ప్రాంతాలలో చేరివున్నాయి. చింతపల్లిగ్రూపు నిక్షేపాల గ్రామాలలో సప్పర్లగూడెం, జెర్రాల కాపుంరాజు కొండ (గుర్తేడు) గ్రామాలు, అరకులోయల నిక్షేపాల గ్రామాలలో గాలికొండ, రక్తకొండ, కాటూరి. చిత్తమ్మగొండి గ్రామాలలో అల్యూమినా/అల్యూమినియంతయారీలో ఉపయోగించే మెటలర్జికల్ గ్రేడ్ బాక్సైటు నిక్షేపాలు దాదాపు 547 మిలియను టన్నులు వుండ గలవని అంచనావేయడమయింది. వైజాగు, తూర్పుగోదావరి జిల్లాలలోని బాక్సైటు నిక్షేపాలు ప్రత్యేకంగా ప్రభుత్వరంగం వినియోగంకోసం రిజర్వుచేయడమయింది.

(ఇ)(ఈ): అవునండి. బాక్సైటుకోసమే విలువైన ఖనిజాల అన్వేషణ వినియోగాల కోసం సంయుక్త రంగంలో ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థ లిమిటెడ్‌ను తన నోడల్ సంస్థగా ప్రభుత్వం గుర్తించింది. అటవీప్రాంతాలలోని బాక్సైటు ఖనిజంకోసం సంస్థ 24 మైనింగ్ లీజు దరఖాస్తులను దాఖలుచేసింది. ఈ సంస్థ అటవీపర్యావరణ శాఖల ఆమోదం కోసం ఎదురుచూస్తున్నది. ఉమ్మడిరంగంలో అల్యూమినా/అల్యూమినియం పరిశ్రమలను ఏర్పాటుచేసేందుకు ఆసక్తిగల పార్టీలను ఆహ్వానిస్తూ, ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి కార్పొరేషను లిమిటెడ్ ఒక ప్రకటనను జారీచేసింది. ప్రకటనకు స్పందించి 10 పార్టీలు ఆసక్తి కనపర్చాయి. వీటిలో ఆరు పార్టీలు ప్రభుత్వం ఏర్పాటుచేసిన కమిటీ సమక్షంలో తమ ప్రజంటేషను సమర్పించాయి. బాక్సైటు మైనింగ్ తవ్వకం, అల్యూమినా/అల్యూమినియం ప్లాంటు స్థాపనలకోసం ఒక పార్టీని స్వల్పవ్యవధి పట్టికలో చేర్చింది. బాక్సైటు మైనింగ్ తవ్వకం కలిసిండే బాక్సైటు నిమిత్తం యూనిటును స్థాపించడానికోసం, 4 పార్టీలను కమిటీ కుదించిన జాబితాలో చేర్చింది. తదుపరి సంప్రదింపులు కొనసాగుతున్నాయి.

9.10 ఉ. శ్రీ ఎం.ఎ. గఫూర్:- అధ్యక్షా, మంత్రిగారు చాలా సుదీర్ఘమైన సమాధానం యిచ్చారు గాని మేము అడిగింది మాత్రం దానిలో లేదు. సమస్య ఏమిటంటే ఈ రాష్ట్రంలో మనం పారిశ్రామికంగా వెనుకబడివున్నాం. పారిశ్రామికాభివృద్ధి కావడంకోసం ప్రభుత్వం రకరకాల ప్రయోగాలు చేస్తోంది. మన రాష్ట్రంలో యింకొకవైపు ఖనిజ నిల్వలు చాలా విలువైనవి వున్నట్లు సర్వేలో తేలింది. విశాఖపట్నం, తూర్పుగోదావరి జిల్లాలలో బాక్సైటు వుంది. బాక్సైటు తవ్వించాల్సిన అవసరం లేకుండా కొండలు కొండలుగా వున్నాయని సర్వేలో తేలింది. మారుతున్న కాలంలో అల్యూమినియం ఇండస్ట్రీకి చాలా ప్రాధాన్యత వచ్చింది. అల్యూమినియం ఎగుమతి చేసే అవకాశాలు వున్నాయి అని చెబుతున్నారు. ఇంత విలువైన ఖనిజం రాష్ట్రంలో వున్నదని తేలిన తర్వాత ప్రభుత్వం ఏం చేస్తోంది. మేము దీనిలో స్పష్టంగా అడిగాము వివరాలు చెప్పుమని. కంపెనీలు చెప్పాలని. 10 కంపెనీలు వచ్చాయని అంటున్నారు. అవి ఏమిటి? జాప్యం ఎక్కడవుతున్నది? తూర్పుగోదావరి, విశాఖపట్నం జిల్లాలలో ప్రభుత్వ రంగంలో బాక్సైటు అల్యూమినియం ఇండస్ట్రీస్ పెట్టడానికి రిజర్వుకూడా చేశారు. చేసిన దానిని ఎందుకు

వాడుకోలేకపోతున్నారు? కొన్ని అనుమానాలు ఉన్నాయి. ప్రక్క రాష్ట్రాలలో పెద్దపెద్ద కొటీశ్వరుల కంపెనీలు ఉన్నాయి. వారి బాక్సైటు కంపెనీలు. హిండాల్కో కంపెనీ వంటి వారి ప్రమేయంతో ఈ రాష్ట్రంలో అల్యూమినియం ఇండస్ట్రీ డెవలప్ కాకుండా ప్రయత్నాలు జరుగుతున్నాయని, అధికారులు వారితో లాలూచీ పడుతున్నారని అంటున్నారు. ఇందువల్లనే ప్రయత్నాలు జరగడంలేదనే ఆక్షేపణ ఉంది. ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. దీనిని స్పష్టం చేయడానికి ఈ ఇండస్ట్రీస్‌ను రాష్ట్రంలో స్థాపించి తూర్పుగోదావరి, విశాఖపట్నం జిల్లాలలో అనేకమందికి ఉపాధి కల్పించడానికి ప్రభుత్వానికి ఆదాయం తేవడానికి ప్రయత్నాలు చేస్తారా? 5 కంపెనీలు వివరాలు ఏమిటి?

శ్రీ బి.వి. మోహన్‌రెడ్డి:– అధ్యక్షా, 1996 మైనింగు కొత్త విధానం ప్రకారం ఎ.పి. ఎం.డి.సి. నోడల్ సంస్థగా గుర్తించబడింది. దీనిద్వారా జాయింటు సెక్టారులో అల్యూమినియం ఫ్యాక్టరీ తేవాలని నిర్ణయం చేయబడింది. దానికోసం 1998 మేలో దేశ విదేశాలకు సంబంధించిన అడ్వర్టయిజుమెంటు ఇచ్చి రాష్ట్రంలో బాక్సైటుద్వారా మైనింగు ద్వారా యిక్కడ అల్యూమినియం ఫ్యాక్టరీ పెట్టాలనే ఉద్దేశంతో పారిశ్రామికంగా, ఆర్థికంగా, సాంకేతికంగా ముందుకు వచ్చిన 10 సంస్థలను పిలిపించడం జరిగింది. 1998 మేలో ఈ కంపెనీలను పిలిపించడం జరిగింది. ఈ కంపెనీలలో 3 విదేశీ సంస్థలు. అవి(1) దుబాయ్‌కు చెందినది – ఇ.బి.ఎ. (2) హంగేరీ దేశానికి చెందినది. (3) ఆస్ట్రేలియా దేశానికి చెందిన ఇండియన్ మినరల్ కార్పొరేషన్. ఇకపోతే మన దేశానికి చెందిన సంస్థలు 7 ఉన్నాయి. అవి (4) ఎ.పి. రేయాన్సు (5) ఓంపెక్స్ లిమిటెడ్, చెన్నయి (6) శ్రీవాసవి ఇండస్ట్రీస్ లిమిటెడ్, చెన్నయి (7) కందుల అల్యూమినియం కంపెనీ, హైదరాబాదు (8) ఎస్.కె. సర్రాఫ్ అండ్ కంపెనీ (9) హిండాల్కో కంపెనీ, రేణుకూట్, ఉత్తరప్రదేశ్ (10) నిర్మాన్ ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్, చెన్నయి.

ఈ పది కంపెనీలు ముందుకు వచ్చాక ఒక కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. దానికి డైరెక్టర్ ఆఫ్ మైన్సు, ఎం.డి. ఎ.పి.ఎం.డి.సి. ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్సు ప్రతినిధి, పరిశ్రమల శాఖ ప్రతినిధి, ఆర్థిక శాఖ ప్రతినిధి, మొత్తం 5 మంది ఈ కమిటీలో వుంటారు. ఈ పది కంపెనీలలో 6 మంది మాత్రమే హాజరుకావడం జరిగింది. ఈ 6 లో ఒకరు అల్యూమినియం ఫ్యాక్టరీ చేయలేమని చెప్పడం జరిగింది. అందువేత 5 కంపెనీలు మాత్రమే ముందుకు వచ్చినవన్నాయింకీ. ముఖ్యంగా మేజర్ ఇండస్ట్రీస్ తెవాలనే ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది. మాకు రిజర్వు ఫారెస్టువల్ల కొంత యిబ్బంది ఉంది. దీని క్లియరెన్స్ కొరకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– మినిస్టరుగారు యితర దేశాల కంపెనీల ముచ్చట చెప్పారు.

మిస్టర్ స్పీకర్:– చాలా విపులంగా చెప్పారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– అసలు విషయం చెప్పలేదు. పోయిన సంవత్సరం ప్రారంభంలోనే రాష్ట్రంలోవున్న రెడ్డీలాబ్స్‌వారి, కందుల అల్యూమినియం కంపెనీ గాని, జాతీయ అల్యూమినియం కంపెనీవారు గాని అప్లయి చేశారా? పెడతామని తెలుపుతూ బాధ్యత అంతా ఒక జాయింటు డైరెక్టర్ మీద పెట్టి మాట్లాడకుండా కూర్చున్నారు. ఇప్పుడు

ఆ కంపెనీలు ఈ కంపెనీలు వచ్చాయని లిస్టు యిస్తున్నారు. 80 కోట్ల టన్నుల బాక్సైటు నిక్షేపాలు ఉన్నాయని శాస్త్రవేత్తలు అంచనా వేశారు. వాటిని ఉపయోగించుకోకుండా ప్రపంచబ్యాంకు వారికోసం ఎదురు చూస్తున్నారు. వారు వస్తే వారు చెప్పిన వారికి యివ్వ వచ్చుననీ చూస్తున్నారు. లేకపోతే ఏమీ జరగవు మరి రాష్ట్ర అభివృద్ధి ఎక్కడ ఉంటో చెప్పండి. 80 కోట్ల టన్నుల నిక్షేపాలు వున్నచోట్ల 3 లేక 4 సంస్థలు దరఖాస్తు చేస్తే యింతవరకూ చర్య తీసుకోకుండా సింపుల్‌గా జె.డి.కి. బాధ్యత యిచ్చి నువ్వు చూసుకో అంటే ఏమిటి? కేంద్రం నుంచి మంజూరు తెచ్చేటందుకు గాని, అదేవిధంగా వారికి యిప్పించేందుకు గాని మీరు తీసుకున్న చర్యలు చెప్పండి.

శ్రీ టి.వి. మోహన్‌రెడ్డి:— అధ్యక్షా, దీనిలో ప్రైవేటు వ్యక్తులు రావడానికి లేదు. 75 లక్షల బాక్సైటు రిజర్వుచేయడం జరిగింది. గిరిజన ప్రాంతాలలో సమస్య ఉంది. ఫారెస్టు క్లియరెన్సు కూడా కావాలి. ఎన్.ఎం.డి.సి.తో ప్రయత్నాలు చేస్తున్నాము. మా ప్రయత్నాలు మేము తీవ్రంగా చేస్తున్నాము. ఫారెస్టు క్లియరెన్సుకొరకు మినిస్టరుగారితో ఒక మీటింగు పెట్టబోతున్నాం. 1996 తర్వాతనే ఈ ప్రక్రియ మొదలైంది. అంతకు ముందు లేదు. ఎ.పి.ఎం.డి.సి. కొత్త విధానంలో జరుగుతున్నాయి. ప్రక్రియ మొదలుపెట్టాం. గౌరవసభ్యులు అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. గతంలో యింత జరగలేదు. అల్యూమినియం ఫ్యాక్టరీ విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది. ప్రయివేటు వ్యక్తులకు యివ్వడానికి లేదు. రూ.3 వేల కోట్లు ఖర్చు అవుతుంది దాదాపు. 5 వేల మందికి ఎంప్లాయిమెంటు వస్తుంది. చాలా ముఖ్యమైన ప్రాజెక్టు. దీన్ని తేవడానికి ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంది. ఫారెస్టు క్లియరెన్సు కోసం విశ్వప్రయత్నం చేస్తున్నాం. వచ్చేనెల ఫారెస్టు మినిస్టరుతో మీటింగు పెడుతున్నాం. గిరిజనుల సమస్య ఉంది. వేరే ఉద్దేశ్యం లేదు. కంపెనీలను పిలిచాము. కమిటీకూడా ఏర్పాటు చేశాము. మా ప్రయత్నం మేము చేస్తున్నాం. ఇది సెంట్రల్ యాక్టు. రాష్ట్రానికి సంబంధించింది కాదు. ఫ్యాక్టరీ పెట్టడానికి గ్లోబల్ టెండర్సు పిలిచాము. దుబాయి వాళ్ళు కట్టలేమని చెప్పారు. మిగతావారు ముందుకొచ్చారు.

శ్రీ జి. దేముడు (చింతపల్లి):— అధ్యక్షా, 1978–79లో కేంద్రంలో జనతా ప్రభుత్వం ఉన్నపుడు విశాఖపట్నం జిల్లా కృష్ణదేవిపేటలో అల్యూమినియం ఫ్యాక్టరీ నిర్మించ డానికి ప్రతిపాదన వచ్చిన మాట వాస్తవమా? (2) నా నియోజకవర్గం చింతపల్లి ప్రాంతంలో జె.కె. కొండ, జెర్రెల, సప్పర్లగూడెం పరిసర ప్రాంతాలలో నాణ్యమైన బాక్సైటు ఉన్నట్లు, ఇండోరష్యా నిపుణులు సర్వేచేసి అత్యున్నతమైన నిక్షేపాలు ఉన్నట్లు తెలిపిన మాట వాస్తవమా? (3) బాక్సైటు ఖనిజం క్రిందకు తెప్పించడానికి అది పాడవకుండా ఉండడానికి కన్వేయర్ బెల్టుద్వారా కృష్ణదేవిపేటకు తరలించడానికి అక్కడ అల్యూమినియం ఫ్యాక్టరీ నిర్మించడానికి ప్రతిపాదనలు చేసిన మాట వాస్తవమా? 1985–86 సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్.టి.రామారావుగారు, అప్పటి ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్‌గాంధీలు ఉన్నపుడు కృష్ణదేవి పేటలో ఫ్యాక్టరీ నిర్మించడానికి భూమి, విద్యుత్, నీరు విషయాలలో తగాదా వచ్చి, ఆగిపోయిన మాట వాస్తవమా? ఈ ఫ్యాక్టరీ నిర్మించడానికి రూ.2 వేల కోట్లు ఖర్చు కాగలదని అంచనా వేసినమాట వాస్తవమా? నిర్మించిన తర్వాత 4 వేల మందికి ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ ఉపాధి కల్పిస్తారన్న మాట వాస్తవమా? (4) ఈ ఫ్యాక్టరీ ఎప్పటిలోగా ప్రారంభిస్తారు.

9.20 ఉ. శ్రీ టి.వి. మోహన్‌రెడ్డి:- అక్కడ 5 వేల బిలియన్ టన్నులు ఉందని అంటున్నారు. దానికి ఫ్యాక్టరీని నిర్మించడానికి రు.3000 కోట్లు ఖర్చవుతుంది. 5 వేల మంది యువకులకు ఉద్యోగావకాశాలు దొరికే అవకాశం ఉంది. ఇది ఇన్‌డైరెక్టుగా కానీ, డైరెక్టుగా కానీ చాలా ముఖ్యమయిన ప్రాజెక్టు. దీనికి తప్పకుండా చర్యలు తీసుకొంటాము.

మిస్టర్ స్పీకర్:- చింతపల్లిలో అల్యూమినియం ఫ్యాక్టరీ పెట్టే పరిస్థితి ఉందా?

శ్రీ టి.వి. మోహన్‌రెడ్డి:- ఉండబట్టే తీసుకొంటున్నాము. ఆ ఫ్యాక్టరీ పెట్టాలనే ఉద్దేశ్యంతోనే గ్లోబల్ టెండర్స్ పిలిచాము. దీనికి కేంద్రప్రభుత్వం నుండి ఫారెస్టు క్లియరెన్స్ రావలసి ఉంది. వస్తే రేపే మొదలుపెడతాము.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి(కార్వాన్):- గౌరవ మంత్రిగారు చెప్పడం ఎట్లా ఉంటుందంటే జాతకాలు చెప్పినట్లుగా ఉంటుంది. దేశం మొత్తంకంటే మన రాష్ట్రంలో ఇండస్ట్రీస్ పెట్టి డెవలప్ చేయాలని ఆశిస్తున్నానని మన గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రతిరోజూ చెబుతున్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఇండస్ట్రీస్ మన రాష్ట్రంలోనే తెచ్చిపెట్టాలని వారు భావిస్తున్నారు. విశాఖపట్టణం పారిశ్రామికంగా దినదినాభివృద్ధి చెందుతోంది. గతంలో కేంద్రప్రభుత్వం అల్యూమినియం ఫ్యాక్టరీ పెడతామని అన్నప్పుడు దాని విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొన్న చర్యలు ఏమిటి? ప్రైవేటు విషయం మర్చిపోండి. కేంద్రప్రభుత్వం స్వయంగా మేము పెడతామనే విషయం మీ దృష్టికి తెచ్చి దశాబ్దం అవుతున్నా ఇంతవరకు చేపట్టలేదు. మనకు వచ్చిన అల్యూమినియం ఫ్యాక్టరీ ఒరిస్సా రాష్ట్రానికి వెళ్ళే ప్రమాదం ఉంది. వెళ్ళిపోయింది. మనం ఆపలేకపోయాము. దానికి ప్రభుత్వం తీసుకొన్న చర్య ఏమిటి? పర్యావరణ శాఖ విషయంలో అంతర్ రాష్ట్రంగా క్లియరెన్స్ రాలేదని అన్నారు. ఢిల్లీలో క్యాబినెట్ ర్యాంకులో వున్న వ్యక్తిని తెలుగుదేశం ప్రభుత్వం అక్కడ ఉంచితే ఈ విషయాలన్నీ చూడకుండా ఆయన ఏమి చేస్తున్నారు? అల్యూమినియం ఫ్యాక్టరీ జాతీయ స్థాయిలో నిర్మాణం చేయడానికి తీసుకొన్న చర్యలు ఏమిటి? మీద్వారా కోరుతున్నాను. మోహన్‌రెడ్డిగారు జాతకాలు చెప్పడంలో ప్రసిద్ధులు. జాతకం ప్రకారం ఈ ఫ్యాక్టరీ మన రాష్ట్రానికి దక్కుతుందా, లేదా?

డా. డి.ఎల్. రవీంద్రారెడ్డి(మైదుకూరు):- మోహన్‌రెడ్డిగారు దయచేసి వివారి. వారు చెప్పేది మాకు అర్థం కాదు. వారు భవిష్యత్తు గురించి చెబుతారు. జరిగింది జరుగుతున్నది చెప్పమనండి. చెప్పలేరు. వారి జవాబులో APMDC exploration and exploitation of valuable minerals and starting of industries in joint venture. అని చెప్పి అన్నారు. ఎడ్వర్టయిజ్‌మెంట్ ఇష్యూ చేశామని అన్నారు. దానికి రెస్పాన్స్‌గా ఎన్ని అప్లికేషన్స్ వచ్చాయి? వచ్చిన 24 మైనింగ్ లీజు అప్లికేషన్లలో ten parties they have shown interest, out of which six parties have made representation before the committee constituted by the Government. The committee short-listed one party for mining of the bauxite. ఈ ఒక్కపార్టీ ఏది? ఈ 6 పార్టీలే కాక మొత్తం మా ముందుకు వచ్చిన 10 పార్టీలు ఎవరు? వారి పేర్లు తెలియజేస్తారా?

6 పార్టీల కమిటీ ముందుకు వచ్చాయని అన్నారు. ఆ ఆరు పార్టీల పేర్లు తెలియజేస్తారా? అందులో ఒక్క పార్టీనే సెలక్టు చేశారు. అది తెలుగుదేశం పార్టీకి సంబంధించిన పార్టీ అయినందున సెలక్టుచేశారా? వారి పేరు చెబుతారా? మైనింగ్ ఆఫ్ బాక్సయిట్ 4 పార్టీలు అన్నారు. వారి పేర్లు తెలియజేస్తారా?

శ్రీ బి.వి. మోహనరెడ్డి:- ఇది సెంట్రల్ యాక్టుకు సంబంధించి ఫారెస్టు క్లియరెన్సుతో ముడిపడి ఉంది. వేరే ఆటంకాలు లేవు. కేంద్రం అనుమతి విషయం ఇంతవరకు తెలలేదు. మావరకు అయితే రాలేదు. మా డిపార్టుమెంటుకు ఈ విషయం తెలియదు. దయచేసి కేంద్రప్రభుత్వం బాల్‌రెడ్డిగారిదే. మీరు చెంబనే పాస్ చేయించవచ్చు మీకు ఆ అవకాశం ఉంది. గిరిజనులకు కూడా ఇందులో కొంత ఇచ్చేవిధంగా ప్లాన్ చెశాము. ఫారెస్టు క్లియరెన్సు వస్తే ఇది త్వరగా పూర్తవుతుంది. కేంద్రప్రభుత్వం అనుమతి ఇచ్చిందా అని అడిగారు. ఇంతవరకు ఇవ్వలేదు.

శ్రీ వంకా సత్యనారాయణ(పెనుగొండ):- అడిగింది సరిగా చెప్పాలిగానీ ఈ కాంట్రవర్షియల్ స్పీచెస్ ఏమిటండీ? కేంద్రప్రభుత్వాన్ని మీరు బలపరుస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి ఇక్కడ వున్నారు. మీరిద్దరూ కలిస్తే ఆటోమాటిక్‌గా వస్తుంది. ఇందులో కాంట్రవర్సీ ఏముంది?

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- రాష్ట్రప్రభుత్వం అడిగితే తప్పకుండా ఇప్పించడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ బి.వి. మోహనరెడ్డి:- రవీంద్రారెడ్డిగారు అడిగిన దానికి 1998 మే నెలలో ఈ 10 కంపెనీలు అప్లికేషన్లు పెట్టుకొన్నాయి. ఇందులో 3 విదేశీ సంస్థలు 7 మన దేశానికి సంబంధించినవి. ఇందులో విదేశాల సంస్థలు ఒకటి దుబాయికి చెందినది. రెండవది హంగేరీ దేశానికి చెందినది. మూడవది ఆస్ట్రేలియా దేశానికి చెందిన ఇండియన్ మినరల్ కార్పొరేషన్. మన దేశ సంస్థలు ఎ.పి. రెయాన్స్ హైదరాబాద్, టింపెక్స్ లిమిటెడ్, చెన్నయి. ట్రైమాక్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, చెన్నయి. కందుల అల్యూమినియం కంపెనీ, హైదరాబాదు, ఎస్.కె. సర్వోగ కంపెనీ హైదరాబాదు, హిండాల్కో కంపెనీ రేణుకోట్, ఉత్తరప్రదేశ్, నిర్మాన్ ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్, చెన్నయి. 10 కంపెనీలు అప్లయి చేశారు గానీ వచ్చింది 6 కంపెనీలే. ఇందులో దుబాయికి చెందిన ఇ.ఎ.. సంస్థ అల్యూమినియం తమకు వీలుకాదని, మైనింగ్‌కు సంబంధించి పూర్తిచేస్తామని అంటే వారిని వదిలివేశాము. మిగతా 5 కంపెనీలను ప్రభుత్వం పరిశీలించింది. ఎ.పి. రేయాన్స్, కందుల కన్సల్టెంట్స్, మరొక కంపెనీలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి.

## కృష్ణానదీ క్రిందగల మురుగు కాలువల ఆధునికీకరణ

42-

*7646-శ్రీమతి వై. సీతాదేవి(ముదినేపల్లి), సర్వశ్రీ ఎం. ఆంజనేయులు(పెందుర్తి) ఆర్. చంద్రశేఖరరెడ్డి(వనపర్తి), శితంశెట్టి వెంకటేశ్వరరావు (ఎల్లవరం), చింతల రామచంద్రారెడ్డి(వాయల్పాడు), రెడ్డి సత్యనారాయణ(మాడుగుల), టి. విజయ రామారావు(గజ్వేల్):- పెద్దతరహా, మధ్యతరహా నీటిపారుదల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) కృష్ణానదీ పశ్చిమ ఆయకట్టు క్రింద 19 పెద్దతరహా, 11 మధ్యతరహా, 100 చిన్నతరహా మురుగు కాలువలు ఉన్న విషయం వాటిలో అత్యధిక కాలువలను బ్రిటీషువారి కాలంలో నిర్మించిన విషయం వాస్తవమేనా;

(ఆ) నాగార్జునసాగర్ కుడి కాలువ క్రింద 50 చిన్నతరహా మురుగుకాలువలు ఉన్న విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) మురుగు కాలువలను శుభ్రపరచుటకు 10 నుండి 15 లక్షల రూపాయలు ఖర్చు చేసినట్లుగా రికార్డులలో చూపి కేవలం 33 శాతం పనులను మాత్రమే పూర్తి చేసినందువల్ల వర్షాకాలంలో మురుగు కాలువలు పొంగిపొర్లుతున్న విషయం వాస్తవమేనా;

(ఈ) అయినచో, అన్ని మురుగు కాలువలను ఆధునీకీకరించుటకు రూ. 100 కోట్లను ఖర్చుచేయాలను ప్రతిపాదన ఏదైన ప్రభుత్వం వద్ద కలదా?

భారీ మధ్యతరహా, నీటిపారుదల శాఖమంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వరరావు):— (అ) కాదండి. ఈ జిల్లా ప్రాంతంలో 49 భారీతరహా డ్రెయిన్లు, 61 మధ్యతరహా డ్రెయిన్లు, 578 చిన్నతరహా డ్రెయిన్లు వున్నాయి.

(ఆ) లేదండి. సహజసిద్ధమైన వాగులు చాలా ఉన్నాయి. అవి డ్రెయిన్లుగా పని చేస్తున్నాయి.

(ఇ) లేదండి.

(ఈ) లేదండి. ప్రపంచ బ్యాంకు ఆర్థిక సహాయంతో ప్రమాద ఉపశమన ప్రాజెక్టును ప్రభుత్వం ప్రస్తుతం అమలుపరుస్తున్నది. దీనిక్రింద రూ. 14.02 కోట్ల మొత్తాన్ని ఖర్చు చేయడమవుతున్నది. గుంటూరు జిల్లాలో వరదగట్లు పనులు, ఎగువ భూముల డ్రెయిన్లు మొదలైన వాటిని రూ. 12.00 కోట్ల మొత్తంతో చేపట్టేందుకు ఉత్తర్వులు జారీ అవుతున్నాయి. డ్రెయినేజి పనులకోసం ప్రణాళిక క్రింద రూ. 3.00 కోట్ల మొత్తాన్ని మంజూరు చేయడం అయింది.

శ్రీ ఎన్. ఆంజనేయులు (ఎల్లారెడ్డి):— అధ్యక్షా, కృష్ణానది పశ్చిమ ఆయకట్టు పాయలలోపల ప్రాంతానికి ప్రతి సంవత్సరం అక్కడ ఉన్న డ్రెయిన్లద్వారా వచ్చిన వ్యర్థ పదార్థాలు, చెట్లపొదలద్వారా ఏ మేరకు నష్టం జరుగుతోంది? నీటి రిపేర్ల నిమిత్తం ప్రతి సంవత్సరం ప్రభుత్వం ఎంత ఖర్చుచేయాలని భావిస్తున్నది. ప్రధాన డ్రెయిన్ల మోడర్న్ నైజేషన్‌కు ఎంత ఖర్చవుతుందని అధికారులు చెప్పడం జరిగింది? ప్రభుత్వం హజర్డ్ ఇరిగేషన్ కార్యక్రమం ద్వారా వరల్డ్‌బ్యాంకు సహాయంతో పూర్తిస్థాయిలో ఆధునీకరించి సస్యశ్యామలం చేయడానికి ఎంతవరకు ప్రయత్నం చేస్తున్నదో చెప్పవలసిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:— అధ్యక్షా, ఈ పశ్చిమ డెల్టాలో 231 మైనర్ డ్రెయిన్లు, ప్రకాశం జిల్లాలో 201 మైనర్ డ్రెయిన్లను రూ. 4 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశాము. మిగతావి ఈ సంవత్సరం టేకప్ చేసి అన్ని డ్రెయిన్లను పూర్తి చేస్తాము.

శ్రీ ఆర్. చంద్రశేఖరరెడ్డి:- అధ్యక్షా, ఈ డ్రెయిన్లు బ్రిటీష్ కాలానికి పూర్వం ఉన్నవని చెప్పారు. షేటి రిపేర్లకు సంబంధించి రైతులను సమాయత్త పరచి ప్రభుత్వపరంగా గతంలో, ఎలాంటిచర్యలు తీసుకోలేదు. ఇప్పటికి ఖర్చు చేసినవి కాక రాబోయే రోజులలో 3 కోట్ల రూపాయలు ఖర్చుచేస్తామని చెప్పారు. నా రిక్వెస్టు ఏమిటంటే ఇవి చాలా పాత డ్రెయిన్లు. అప్పుడు వున్న పరిస్థితులలో ఆనాటి ఆయకట్టును దృష్టిలో పెట్టుకొని డిజైన్ చేయబడినవి కాబట్టి ప్రస్తుత పరిస్థితులకు సరిపోయే విధంగా వీటిని తయారుచేయడానికి ఒక నిర్దిష్టమయిన కార్యక్రమం తీసుకొంటున్నారా అనేది నా ప్రశ్న.

9-30 ఉ. శ్రీ తుమ్మల నాగేశ్వరరావు - అధ్యక్షా, గౌరవసభ్యులు అడిగిన మోడర్నైజేషన్‌కు సంబంధించి గత సంవత్సరం రాధా కృష్ణమూర్తిగారి ఆధ్వర్యంలో ఒక ఎక్స్‌పర్టు కమిటీని వేశాము. వారు 2, 3 నెలల్లో ప్రభుత్వానికి ఒక నివేదికను అంద జేయవలసిన అవసరం ఉంది. ఆ నివేదిక రాగానే అందులో వారు ఏ పర్క్స్ అయితే ప్రపోజ్ చేస్తారో, వాటిని డిక్షన్ చేసి, భవిష్యత్తులో మరింత ప్రమాదం లేకుండా చర్య తీసుకుంటాము.

శ్రీ ఎం. పెదరత్తయ్య(ప్రత్తిపాడు):- అధ్యక్షా, గుంటూరు జిల్లాలో గత సంవత్సరం చేయగా మిగిలిపోయిన మేజర్, మీడియం అండ్ మైనర్ డ్రెయిన్స్ పనులన్నిటినీ ఈ సంవత్సరం పూర్తిచేస్తారా? ఎక్స్‌పర్టు కమిటీ రికమండేషన్సను ఈ సంవత్సరం ఇంప్లిమెంట్ అయ్యేవిధంగా చూస్తారా?

శ్రీ డి. నరేంద్రకుమార్(పొన్నూరు):- అధ్యక్షా, గతంలో సి.ఇ.ఆర్.పి. క్రింద చేసి అసంపూర్తిగా వున్న పనులను, ప్రధానంగా మేజర్, మీడియం డ్రెయిన్ల పనులు క్రింది భాగంలో పనులు చేయకుండా ఆగిపోయిన పనులను - ముఖ్యంగా ఈస్ట్ తుంగభద్ర డ్రెయిన్, నల్లమడ వంటి ఇతర డ్రెయిన్లను ఈ సంవత్సరం తీసుకుని పూర్తి చేయడానికి ప్రతిపాదనలు ఉన్నాయా? నాగార్జునసాగర్ ఆయకట్టు క్రింద 50 చిన్నతరహా డ్రెయిన్లు వున్నాయా అంటే, సహజసిద్ధమైన వాగులని చెప్పారు. ఎన్.ఎస్.పి. బ్లాకులో 14 నుంచి మిగతా బ్లాకులు అన్నిటిలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రింద ఆ వాగులను ఇంప్రూవ్ చేయడం జరిగింది. వాటి అవసరాలకు అనుగుణంగా, కాని ఏదైతే 12వ బ్లాకు వరకు ఉన్నాయో, మొదటి ఫేజ్ క్రింద తీసుకున్న ప్రాజెక్టు పరిధిలో వున్న డ్రెయిన్లకు ఎటువంటి ప్రొవిజన్స్ ఆనాడు చూపించలేదు. కాబట్టి వాటి విషయంలో ఈ సంవత్సరం తగు చర్యలు తీసుకుంటారా? అలాగే నల్లమడ డ్రెయిన్ విషయంలో, అది వున్న పరిస్థితు లలో 7,000 క్యూసెక్కుల ఫ్లడ్ వాటర్సుమంటే, గత 3 సంవత్సరాలుగా వచ్చిన వరదలను చూసుకుంటే, దాదాపు 13,000 నుండి 15,000 క్యూసెక్కుల వరకు ఫ్లడ్ వాటర్స్ వచ్చాయి. రాష్ట్రంలోనే అత్యధికంగా 250 ఎం.ఎం. వర్షం 3 రోజులపాటు, గత సంవత్సరం కురిస్తే, 15,000 క్యూసెక్కుల నీరు రావడం జరిగింది. ఈనాటికి వున్న అవసరాలకు అనుగుణంగా ఈ మేజర్, మీడియం డ్రెయిన్లను ఇంప్రూవ్ చేయాలి. ఎ.పి.హెచ్.ఎం.ఆర్. క్రింద తీసుకుని మైనర్ డ్రెయిన్సను చేసారు. కాబట్టి వీటిని ప్లాన్ గ్రాంట్సు క్రింద తీసుకుని చేయకపోవడంవల్ల, వాటివల్ల ఉపయోగం లేని పరిస్థితులు వచ్చాయి కాబట్టి వాటిని ఈ సంవత్సరమే తీసుకుని, ఎక్స్‌పర్టు కమిటీ రిపోర్టులతో సంబంధం లేకుండా అసంపూర్తిగా వున్న పనులను యుద్ధప్రాతిపదిక మీద తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- (శ్రీమతి లక్ష్మీపార్వతి వార్తాపత్రిక చదువుతున్నట్లు గమనించి) లక్ష్మీపార్వతిగారూ, మీరు పేపర్ చదువుతున్నారు. హౌజ్‌లో పేపర్ చదవకూడదు.

శ్రీమతి ఇ. సీతారామమ్మ(కూచినపూడి):- అధ్యక్షా, గుంటూరు జిల్లాకు సంబంధించిన విషయాన్ని హౌజ్‌లో మాట్లాడడానికి అవకాశం కల్పించమని కోరుతున్నాను. ఈ మధ్య మాకు తుఫాన్లు రావడం అనేది మీ కందరికీ తెలిసిన విషయమే. ఫ్లడ్ బ్యాంక్ విషయంలో 2 నియోజక వర్గాలకు బాగా డేమేజ్ జరిగింది. రేపల్లె, కూచినపూడి నియోజక వర్గాలలోని గ్రామాలు ఫ్లడ్స్‌తో మునిగిపోయాయి. కాబట్టి ఫ్లడ్ బ్యాంక్‌కు ఎంత అంచనాలను వేసారు? ఎన్ని కోట్ల రూపాయలతో ఈ కార్యక్రమాన్ని చేపట్టబోతున్నారు? మీడియం డ్రెయిన్లను ఒదిలిపెట్టి మైనర్, మేజర్ డ్రెయిన్లను త్రవ్వుతున్నారు. మీడియం డ్రెయిన్లను ఈ సంవత్సరం త్రవ్వడానికి అవకాశాలు ఉన్నాయా? మీడియం డ్రెయిన్లను త్రవ్వకపోవడంవల్ల రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. మీడియం డ్రెయిన్లు లేక మేజర్ డ్రెయిన్ల నుంచి నీళ్ళు పోతున్నాయి. కాబట్టి ఈ సంవత్సరం మిగిలిపోయిన డ్రెయిన్లను త్రవ్వడానికి మంత్రిగారు ఆలోచిస్తారా? మాకు చాలా తక్కువగా గ్రాంట్లను ఇస్తున్నారు. అందుచేత ఎక్కువగా గ్రాంట్లను ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- అధ్యక్షా, గతంలో సి.ఇ.ఆర్.పి. క్రింద తీసుకొన్న మేజర్, మీడియం డ్రెయిన్ల పనులు కొన్ని అసంపూర్తిగా వున్నాయని అన్నారు. వాటిని ప్రస్తుతం టేకప్ చేయబోతున్నాము. మైనర్ డ్రెయిన్స్ ఈ సంవత్సరం పూర్తి కాబోతున్నాయి. సీతారామమ్మగారు చెప్పిన ఫ్లడ్‌బ్యాంక్‌కు సంబంధించి గుంటూరుకు రూ.12.00 కోట్లు ఈ సంవత్సరం శాంక్షన్ చేసాము. వర్క్సు టేకప్ చేస్తాము. ఇవి కాకుండా అప్‌లాండ్ డ్రెయిన్స్ విషయంలో - కొండవీటి వాగును రూ.3.50 కోట్లతో, గుంటూరు నెం.2 డ్రెయిన్‌ను రు.20.00 లక్షలతో, ప్రకాశం జిల్లాలో సాకి డ్రెయిన్‌ను రు.80.00 లక్షలతో, కప్పలవాగును రు.60.00 లక్షలతో, ఆలేరు డ్రెయిన్‌ను రు.90.00 లక్షలతో, అప్పేరు డ్రెయిన్ రు. 45.00 లక్షలతో టేకప్ చేస్తున్నాము. ఇవి కాకుండా అప్‌ల్యాండ్ డ్రెయిన్స్‌కు మొత్తం రూ.67.00 కోట్లు ఖర్చుపెట్టాలని ప్రభుత్వం నిధులను మంజూరుచేసింది. నరేంద్రగారు ఇ.టి.టి. డ్రెయిన్స్ గురించి అడిగారు. దానిని కూడా ఈ సంవత్సరం ఎ.పి.ఆర్.ఇ.పి. క్రింద టేకప్ చేస్తున్నాము. రత్తయ్యగారు అడిగారు. కమిటీ రిపోర్టు ఈ సంవత్సరమే వచ్చేటట్లు చూసి, ఈ సంవత్సరం టేకప్ చేస్తాము.

Mr. Speaker:- The question No. 43(8499) is postponed at the request of the Minister for Revenue.

The question No. 45(8039) is postponed at the request of the Member.

Mr. Speaker:- Now question No. 45.

శ్రీ కె. చంద్రశేఖరరావు:- అధ్యక్షా, సభ్యులు అడిగిన ప్రశ్నలకు సంబంధించిన వివరణను సభాసమక్షంలో వుంచడం జరిగింది. సభ్యులు ఏమైనా సప్లిమెంటరీలు అడిగితే నేను సమాధానం చెబుతాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- సర్, క్వశ్చన్‌లో ఇటీవలి సంవత్సరాలలో ఆర్.టి.సి. బస్సుల వల్ల రోడ్డు ప్రమాదాలు విపరీతంగా పెరిగిపోయిన విషయం వాస్తవమేనా, ఆర్.టి.సి. వాహనాల స్పీడ్ లిమిట్‌ను పట్టించుకోవడం లేదన్న విషయం కూడా వాస్తవ మేనా, ప్రమాదాలను అరికట్టడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి? లేనట్లయితే అందుకు గల కారణాలేమిటి అని క్వశ్చన్ వేయడం జరిగింది. ఇందుకు మంత్రిగారు సమాధానం చెబుతూ ఎ.బి.సి.డి.లకు సమాధానం సభా సమక్షంలో ఉంచడం జరిగిందని చెప్పారు.

సమాధానం ఒకటే పేజీ ఉంది. మంత్రిగారిని చదివి వినిపించమనండి. ఆయన చదివి వినిపిస్తే అప్పుడు మేము క్వశ్చన్స్ అడుగుతాము.

మిస్టర్ స్పీకర్:- ప్లీజ్ రీడ్ అవుట్.

ఆర్.టి.సి. బస్సుల రోడ్డు ప్రమాదాలు

45—

*4723-(ఇ)—శ్రీ అసదుద్దీన్ ఓవైసీ(చార్మినార్):-రవాణా శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఇటీవలి సంవత్సరాలలో ఆర్.టి.సి. బస్సుల రోడ్డు ప్రమాదాలు విపరీతంగా పెరిగిపోయిన విషయం వాస్తవమేనా;

(ఆ) ఆర్.టి.సి. వారి వాహనాల వేగపరిమితిని లాక్ చేయుటంలేదను విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) ప్రమాదాలను అరికట్టుటక్కై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలెవ్వి;

(ఈ) లేనిచో, అందుకు గల కారణాలెవ్వి?

రవాణాశాఖ మంత్రి(శ్రీ కె. చంద్రశేఖర్‌రావు) (అ, ఆ, ఇ. ఈ) వివరణ సభా సమక్షంలో ఉంచడమైనది.

45(4723—ఇ)కి సమాధానంగా సభా సమక్షంలో ఉంచే వివరణ.

రాష్ట్రంలో ప్రతి సంవత్సరం రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని, రోడ్డు ప్రమాదాలను గుర్తించి, విశ్లేషించి, సత్వర చర్యలను సూచించడానికి వీలుగా ప్రభుత్వం ఒక ఉన్నతస్థాయి సంఘాన్ని ఏర్పాటుచేసింది. సంఘం తన నివేదికను 1998, ఫిబ్రవరిలో ప్రభుత్వానికి సమర్పించింది. ప్రభుత్వ సంఘం సిఫార్సులను అంగీకరిస్తూ, 30—12—98 తేదీగల రవాణా రోడ్డు భవనాల శాఖ ఎం.ఎస్.నెం. 211 జి.ఓ.లో సత్వర చర్యలు తీసుకోవలసిందిగా ఆంధ్రప్రదేశ్ రోడ్డురవాణా సంస్థతో సహా సంబంధిత అన్ని సంస్థలు/శాఖలకు ఆదేశాలను జారీచేసింది. పై జి.ఓ. ననుసరించి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రమాదాలను అరికట్టడానికి ఈ క్రింది చర్యలను తీసుకొన్నది.

(1) డ్రైవర్ల రిక్రూట్‌మెంట్ విధానాన్ని పటిష్ఠపరచి, అనుభవంగల, నిపుణులైన డ్రైవర్లను ఎంపికచేసి, సర్వీసులోనికి తీసుకొనడానికి ముందు శిక్షణ నివ్వడం.

(2) నియమితకాలంలో డ్రైవర్లను పునశ్చరణ శిక్షణా కార్యక్రమాలను నిర్వహించడం ప్రతి సంవత్సరం డిపో, రీజన్, జోన్, కార్పొరేషన్ స్థాయిలలో మంచి భద్రతను పాటించి రికార్డులుగల డ్రైవర్లకు అవార్డులను ఇవ్వడం.

(3) వేగ నియంత్రణకోసమై వాహనాలకు పటిష్ఠవంతమైన ముందు జాగ్రత్త నిర్వహణ చర్యలను చేపట్టడం.

(4) వాహనాలను నిర్లక్ష్యంగా నడిపే డ్రైవర్లపై కఠిన చర్యలను తీసుకోవడం.

(5) సురక్షితంగా వాహనాలను నడిపే నైపుణ్యాన్ని డ్రైవర్లకు బోధించడానికి వీలుగా వారిలో డ్రైవింగ్ అలవాట్లను పర్యవేక్షించేందుకు ప్రతి డిపోలో సేఫ్టీ ఇన్‌స్ట్రక్టర్లను ఏర్పాటుచేయడమైనది.

9.40 ఉ. శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, ఉన్నతస్థాయి సంఘం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఎ.పి.ఎస్.ఆర్.టి.సి.లో పెద్ద ఎత్తున ప్రమాదాలు జరిగినందున ఉన్నతస్థాయి సంఘం ఏర్పాటు చేశారా? అసలు ఇంతవరకూ ఎన్ని ప్రమాదాలు జరిగాయి. ఎంతమంది చనిపోయారు. షేప్‌పల్లిలో, బస్సు ప్రమాదానికి సంబంధించి ఎంక్వయిరీ ఏమయింది? ఎవరు బాధ్యులు. ఆ రిపోర్ట్‌పై తీసుకున్న చర్యలు ఏమిటి. అసలు ఈ యాక్సిడెంట్స్‌వల్ల ఎంతమంది చనిపోయారు. చనిపోయినవారి కుటుంబాలకు కాంపెన్‌సేషన్ ఏ విధంగా ఇస్తున్నారు? ఇప్పటివరకూ ఎంతమందికి ఇచ్చారు. యాక్సిడెంట్స్ చేసిన డ్రైవర్లపై 1995 నుండి 1998 వరకు తీసుకున్న చర్యలు ఏమిటి? మొత్తం ఎన్ని యాక్సిడెంట్స్ అయినాయి. ఎంతమందికి కాంపెన్‌సేషన్ ఇచ్చారు. ఇకముందట యాక్సిడెంట్స్ జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు ఏమయినా తీసుకోబోతున్నారా? ఉన్నతస్థాయి సంఘం అని అంటున్నారు. అందులో సభ్యులు ఎవరు? ఆ రిపోర్ట్ ఏమిటి? అది టేబుల్‌మీద పెడతారా?

శ్రీ కె. చంద్రశేఖరరావు:- రాజమండ్రి రైల్వే బ్రిడ్జి యాక్సిడెంట్, షేప్‌పల్లివద్ద జరిగిన యాక్సిడెంట్ చాలా భయంకరమయినవి. వాటి తరువాత ఈ ఉన్నతస్థాయి సంఘాన్ని నియమించాము. ఆ సంఘం ఇచ్చిన రిపోర్ట్ మొదలగు వివరాలు నా వద్ద ఉన్నాయి. జనార్ధనరెడ్డిగారికి పంపిస్తాను.

(అంతరాయం)

అందరికి పంపిస్తాము. మెంబర్స్ అందరికీ సర్క్యులేట్ చేస్తాము. ఏపి.ఎస్.ఆర్.టి.సి.కి ఇంచుమించు ప్రతిసంవత్సరం ఆల్ ఇండియా లెవెల్‌లో నేషనల్ సేఫ్టీ అవార్డు లభిస్తోంది. మన రాష్ట్రానికి సంబంధించి చూసినట్లయితే రోడ్డు ప్రమాదాల సంఖ్య తక్కువ. ఏషియా లెవెల్‌లో అవార్డు వచ్చింది. డ్రైవర్స్ అనుభవం ఉన్నవారినే తీసుకుంటాము. అలా తీసుకున్న వారికి 3 నెలలు విగరస్ ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుంది. ప్రతి డిపోకి సేఫ్టీ

ఇన్స్పెక్టర్స్‌ని అపాయింట్ చేసాము. 45 సంవత్సరాలు వయస్సుదాటిన డ్రైవర్స్‌కి ప్రతి 3 సంవత్సరాలకు ఒకసారి మెడికల్ ఫిట్నెస్ టెస్ట్ పెడుతున్నాము. 45 సంవత్సరములు దాటిన వారికి ఒక సంవత్సరం ట్రైనింగ్ కూడా ఇస్తాము. ఏ డ్రైవర్ అయితే బస్సును బాగా నడుపుతున్నారో, వారికి డిష్ రేటియన్ స్పెషల్ అవార్డ్ ఇచ్చి ప్రోత్సహిస్తున్నాము.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– ఎంతమంది యాక్సిడెంట్స్‌లో చనిపోయారు, ఎంత కాంపెన్సేషన్ ఇచ్చారని సభ్యులు అడుగుతున్నారు.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:– మన రాష్ట్రంలో ఆర్.టి.సి.కి సంబంధించి బయటివారితో పోల్చిస్తే యాక్సిడెంట్స్ తక్కువ అని అన్నారు. చెడుతో పోల్చుకుంటే బాగా ఉంది. అలా చెప్పడం కాదు. గత సంవత్సరంకన్నా ఈ సంవత్సరం యాక్సిడెంట్స్ ఎక్కువ అవుతున్నాయి. వాటి గురించి చెప్పమనండి. అంతేగాని చెడుతో పోల్చరాదు.

శ్రీ కె. చంద్రశేఖరరావు:– ఏ.పి.ఎస్.ఆర్.టి.సి. యాక్సిడెంట్ రేట్స్ ఈ విధంగా ఉన్నాయి. 1996–97లో 0.15, 1997–98లో 0.14...

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– 0.15, 0.14 అంటే ఏమిటి? మాకు అర్థం కాలేదు. వివరించండి.

శ్రీ కె. చంద్రశేఖరరావు:– ఈ ప్రమాదాలను అసెస్ వేయడంలో ఎన్ని కి.మీ. ఆపరేట్ చేశారు. ఎన్ని వాహనాలు, ఎంతమంది డ్రైవర్స్ అనేది చూడడం జరుగుతుంది. దానిమీద పర్సంటేజ్, ఈ సిస్టంని ఆల్ ఇండియాలో ఫాలో చేస్తున్నారు. 1996–97లో 0.15 యాక్సిడెంట్ రేట్. 1 లక్ష కిలోమీటర్‌కి అయిన పర్సంటేజ్ అని అర్థము. 1998–99 డిసెంబర్ వరకూ 0.13 యాక్సిడెంట్ రేట్.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– ఎంతమంది చనిపోయారు. కాంపెన్సేషన్ ఎంత చెల్లించారు ఆ వివరాలు చెప్పండి.

శ్రీ కె. చంద్రశేఖరరావు:– నా వద్ద 1993–94 నుండి వివరాలు ఉన్నాయి. మొత్తం జరిగిన యాక్సిడెంట్స్ 2,990 అందులో మేజర్ 1,080, మైనర్ 1,174. 1993–94లో చనిపోయిన ప్రయాణీకులు 275 మంది. అదర్స్ 633. 1994–95లో చనిపోయిన ప్యాసెంజర్స్ 251, అదర్స్ 614. 1995–96లో చనిపోయిన ప్యాసెంజర్స్ 206, అదర్స్ 740. 1996–97లో చనిపోయిన ప్యాసెంజర్స్ 336, అదర్స్ 724. 1997–98లో చనిపోయిన ప్యాసెంజర్స్ 310. అదర్స్ 704. 1998–99లో చనిపోయిన ప్యాసెంజర్స్ 183, అదర్స్ 522. కాంపెన్సేషన్‌కి సంబంధించి వివరాలు చెబుతాను. ఆర్.టి.సి. బస్సులో ప్రయాణం చేస్తూ చనిపోతే వారి కుటుంబానికి రు.70,000/–

ఇవ్వడం జరుగుతుంది. ఇతర రోడ్డు ప్రమాదంలో ఆర్.టి.సి. బస్సుకి సంబంధించి అయితే రు.60,000/- నష్టపరిహారంగా చెల్లించడం జరుగుతోంది. టోటల్‌గా యాక్సిడెంట్‌లో డిజేబుల్డ్‌కి రు.30,000/- చొప్పున చెల్లించడం జరుగుతోంది. ఇంతవరకూ ఆర్.టి.సి.కి సంబంధించి జరిగిన రోడ్డు ప్రమాదాలలో చెల్లింపబడిన నష్టపరిహారాలు:-

1993-94లో రు.766.48 లక్షలు.
1994-95లో రు.771.09 లక్షలు.
1995-96లో రు.1,246.05 లక్షలు.
1996-97లో రు.1,777.83 లక్షలు.
1997-98లో రు.1,667.06 లక్షలు.
1998-99లో రు.1,119.11 లక్షలు.

9.50 శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు గత దశాబ్దకాలం నుండి 'నేషనల్ సేఫ్టీ అవార్డు' లభిస్తోంది. ఇది సంస్థకు, రాష్ట్రానికి గర్వకారణం. ఏ రాష్ట్రంలో కూడా ఇంతమంది బస్సులు నడవడం లేదు. అయినప్పటికీ, ఈ సంస్థలో క్రింది స్థాయిలో అవినీతి ఉంది. ఈ అవినీతిని అరికట్టడానికి తీసుకొంటున్న చర్యలేమిటి? కొన్ని కొన్నిచోట్ల కండిషన్‌లో లేని బస్సులను నడుపుతున్నారు. వాటిని నిషేధిస్తారా? స్పీడ్ లిమిట్‌ని పాటించకపోవడంవల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. ఛేవపల్లి, తదితర సంఘటనలను ఉదాహరణలుగా తీసుకోవచ్చు. రాష్ట్రంలో జరిగిన బస్సు ప్రమాదాల్లో ఎంతమంది చనిపోయారు? అందరికి ఎక్స్‌గ్రేషియా చెల్లించారా? కొంతమందికి ఎక్స్‌గ్రేషియా చెల్లించలేదని తెలియగా మేము ఎం.డి.కి. రీజినల్ మేనేజర్స్‌కి లెటర్స్ వ్రాశాము. మీరు ఎక్స్‌గ్రేషియా అందరికీ చెల్లించాలని కోరుతున్నాను. బస్సుని డిపోలోనుండి బయటకు తీసే సమయంలో కొన్ని కొన్ని సందర్భాలలో క్లీనర్స్ చనిపోవడం జరుగుతోంది. వారి విషయంలో తీసుకొన్న చర్యలేమిటి? డ్రైవర్స్ ట్రాఫిక్ పోలీసులతో సహకరించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.

డా. డి. శివరామ్(కందుకూరు):- ఆర్.టి.సి. సేఫ్టీ రికార్డ్ ఎక్సలెంట్‌గా ఉన్నదని అందరూ ఒప్పుకొంటున్నారు. ఒకటి, రెండు యాక్సిడెంట్స్ అవుతున్నాయన్న సాకు దృష్టిలో పెట్టుకొని బస్‌ల స్పీడ్ లిమిట్ బాగా తగ్గించారు. దూర ప్రాంతాలకు వెళ్ళే బస్సుల స్పీడ్ లిమిట్ 40, 50 కి.మీలు ఉండడంవల్ల, ఆయా ప్రాంతాలు చేరేటప్పటికి చాలా కష్టమౌతోంది. ప్రయాణీకులు చాలా ఇబ్బందులకు గురౌతున్నారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని, స్పీడ్ లిమిట్‌ను 70, 80 కి.మీలకు పెంచితే బాగుంటుందని సూచిస్తున్నారు.

Sri Bashiruddin Babukhan(Bodhan):- Sir, the Hon'ble Minister has analysed the reasons for accidents that are taking place. They are vehicles failure, drivers negligence, non-covering of side-walls to the culverts etc., Then what is

the number of drivers who were dismissed for causing accidents during the last year?

శ్రీ వంకా సత్యనారాయణ:- అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెబుతూ డ్రైవర్ల నిర్లక్ష్యం వల్ల ప్రమాదాలు జరుగుతున్నట్లు తెలిపారు. ఇది కొంతవరకు నిజమే. కానీ మేజర్‌గా బస్సు యొక్క కండిషన్ సక్రమంగా లేకపోవడంవల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. దీని విషయమై ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారు చెప్పిన సమాధానాన్నిబట్టి 700 నుండి వెయ్యి మంది వరకు బస్సు ప్రమాదాల్లో చనిపోతున్నట్లు లెక్కల్లో తేల్తోంది. దీనికి గాను 7 కోట్ల నుండి 11 కోట్ల రూపాయల వరకు ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తున్నారు. ఆర్.టి.సి. హైర్ తీసుకున్న బస్సులు ప్రమాదానికి గురైతే దీనికి కూడా నష్టపరిహారం సంస్థ చెల్లిస్తోందా? లేకపోయినట్లయితే ఎవరు చెల్లిస్తున్నారు.

Sri Mohd. Amanullah Khan:- (Chandrayanagutta):- Sir, the sub-question(a) is: "Whether it is a fact that the road accidents of RTC buses have increased a lot in recent years?"

అధ్యక్షా, 1995-96లో ఎన్ని ప్రమాదాలు జరిగాయి? 1996-97లో ఎన్ని ప్రమాదాలు జరిగాయి. ఎంతమంది చనిపోయారు. డ్రైవర్ల అపాయింట్‌మెంట్‌లో బోగస్ డ్రైవింగ్ లైసెన్సులు ఉంటున్నాయని చెప్పారు. బోగస్ లైసెన్సులు కల డ్రైవర్లపై ఏమేమి చర్యలు తీసుకొన్నారో తెలియజేయాలని కోరుతున్నాను.

Sri Asaduddin Owaisi:- Sir, the sub-question(b) is: "Whether it is also a fact that APSRTC are not locking the speed limit of the vehicles" I want to know from the Hon'ble Minister whether the RTC had prescribed any speed limit for them and whether they had taken any steps to make sure that the accidents do not occur and if so, how strictly they are being implemented?

శ్రీ కె. చంద్రశేఖర్‌రావు:- అధ్యక్షా, సభ్యులు శ్రీ రాఘవరెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఆర్.టి.సి. హైర్ చేసిన బస్సులకు ప్రమాదము జరిగినప్పుడు నష్టపరిహారం ప్రయివేటు ఇన్‌స్యూరెన్స్‌ద్వారా ఇప్పిస్తున్నారు. బాల్‌రెడ్డిగారు మాట్లాడుతూ నష్టపరిహారం చెల్లించడంలేదని అన్నారు. అది నిజం కాదు. యాక్సిడెంట్స్ జరిగిన తరువాత కొంత మంది ఎక్కువగా ఆర్.టి.సి. పెట్టిన లిమిట్స్ లోపు సొమ్ము తీసుకొంటారు. కొంతమంది అధిక మొత్తం రాబట్టడానికి గాను అడ్వకేట్స్‌ని పెట్టుకొని కోర్టుకి వెళుతున్నారు. ఇటువంటి వారి విషయంలో కొంత నష్టపరిహారం చెల్లించడంలో జాప్యం జరుగుతోంది. ఆర్.టి.సి. బస్సులు ప్రమాదాలకు ఎందువల్ల గురౌతున్నాయో అధ్యయనం చేయడానికిగాను ఎక్స్‌పర్ట్స్

కమిటీ ఉంది. వారు నిరంతరం అధ్యయనం జరుపుతుంటారు. 59 శాతం ప్రమాదాలు డ్రైవర్స్ యొక్క నిర్లక్ష్యం వల్ల, ఫాల్ట్స్‌వల్లనే జరుగుతున్నాయని తెలిసింది. యాక్సిడెంట్స్ చేసిన రెండు వందల మంది డ్రైవర్స్‌ని రిమూవల్ చేయడం జరిగింది. వెహికల్ మెయిన్‌టెనెన్స్ క్రింద బస్సు 10 లక్షల 50 వేల కి.మీ. తిరిగితే ఆ బస్సును నడపడానికి వీలులేదనే నిబంధన ఉంది. బస్సుల బ్రేకులు, టైర్లు, తదితర యంత్ర పరికరములు సక్రమంగా ఉన్నప్పుడే బస్సుడిపో నుండి బయటకు తీసి ప్రయాణీకుల సేవలో పంపించడం జరుగుతోందని తెలియజేస్తున్నాను.

## ఎరువుల పరీక్ష కిట్లు

46 –

*7575–శ్రీ డి. విజయరామారావు, శ్రీమతి పి. సీతాదేవి, సర్వశ్రీ చింతల రామచంద్రారెడ్డి, టి. వీరశివారెడ్డి(కమలాపురం), పి. కేశవ్(ఉరవకొండ), శీతంశెట్టి వెంకటేశ్వరరావు, ఎస్.పి.సి.హెచ్. అప్పలనాయుడు(బొబ్బిలి), ఎన్. ఆంజనేయులు, కె. అచ్చన్నాయుడు (హరిశ్చంద్రాపురం):– వ్యవసాయశాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) బ్రీఫ్‌కేసు సైజులో కేవలం 2 కేజీల బరువుండి దాదాపు రూ.600ల ధరగల ఎరువుల పరీక్ష కిట్లు'ను ఫరీదాబాద్(ఢిల్లీ), కేంద్ర ఎరువుల నాణ్యతా నియంత్రణ సంస్థ ప్రవేశపెట్టినదా;

(ఆ) 40 లక్షల టన్నుల ఎరువుల వాడకం వున్న మన రాష్ట్రంలో కేవలం 10,500 శాంపిల్స్‌ను పరీక్ష చేయగల సామర్థ్యమున్న 5 ప్రయోగశాలలు మాత్రమే వున్నవా;

(ఇ) ప్రభుత్వం ఈ కిట్లను ఉపయోగించు పద్ధతిని గూర్చి అభ్యుదయ కర్షకులకు, వ్యవసాయ అధికారులకు శిక్షణనిచ్చి ప్రతి గ్రామ పంచాయతీలోను కనీసం ఒక కిట్టు లభ్యమగునట్లు చేయగలదా?

వ్యవసాయ శాఖమంత్రి (శ్రీ కె. విద్యాధరరావు):– (అ) లేదండీ.

(ఆ) అవునండీ. సంవత్సరానికి 13,660 నమూనాలను పరీక్షించే సామర్థ్యం ప్రయోగశాలలకు ఉంది.

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

డా. డి. విజయరామారావు:– అధ్యక్షా, కేంద్ర రసాయన ఎరువుల నాణ్యతా నియంత్రణ సంస్థ, ఫరీదాబాద్‌లో ఫెర్టిలైజర్స్ టెస్ట్ కిట్ రూపొందించింది. ఇది ఉత్తర భారతదేశంలోని హర్యానా, ఉత్తరప్రదేశ్ చుట్టుప్రక్కల రాష్ట్రాల రైతాంగం వాడుతున్నారు. దీనివల్ల వారికి లభించే ఎరువులు, పెస్టిసైడ్స్ నాణ్యతను వారు కొంతవరకు నిర్ధారించుకొని సంబంధిత రసాయనశాలలకు పంపించే అలవాటు ఉంది. మన వ్యవసాయ శాఖకు దీని వివరాలు ఇదివరకే తెలిసి ఉండాలి. కానీ, తెలియరాలేదు. మన రాష్ట్రంలోని రైతాంగం దాదాపు 40 లక్షల టన్నుల ఎరువులు, పెస్టిసైడ్స్ వాడుతున్నారు . వాటినాణ్యత

నిర్ధారించేందుకు 13,600 టెస్టులు మాత్రమే చేయగల్గుతున్నారు. చాలా కంపెనీలు మందులు, పెస్టిసైడ్స్ తయారు చేస్తున్నాయి. ఎన్నో బ్యాచెస్‌లో ఇవి రిలీజ్ ఔతున్నాయి. Every batch which is being manufactured by different firms is not being subjected to tests. దీనివల్ల రైతులకు నాణ్యత కలిగిన ఎరువులు, పెస్టిసైడ్స్ అందడం లేదు. ఇవి సమర్థవంతముగా టెస్టులకు పంపించడానికిగాను వ్యవసాయ శాఖవారు పనిచేసే రసాయనశాలలకు సరైన సౌకర్యాలు ఉన్నాయా? లేవా? అన్ని బ్యాచ్‌లు టెస్టుకి గురి చేసేందుకు ఎంతకాలం పడుతుంది. మంత్రిగారు వివరంగా తెలియ జేయాలని కోరుతున్నాను.

10.00 ఉ.

శ్రీ కె. విద్యాధరరావు:– అధ్యక్షా, గౌరవసభ్యులు డాక్టరుగారు ప్రశ్న వేసినది ఫెర్టిలైజర్స్ గురించి. ఇప్పుడు వారడుగుతున్నది పెస్టిసైడ్స్ గురించి. అందులో డిఫరెన్సు ఉంది. కనుక దీనికి వేరే ప్రశ్న వేస్తే బాగుంటుంది. ఎరువులకు, క్రిమి సంహారక మందులకు చాలా తేడా ఉంది. ఆ రెండూ ఒకటి కాదు. కానీ సభ్యులు అడిగినది క్రిమిసంహారక మందుల గూర్చి. ఇక్కడ ప్రశ్న యిచ్చినది ఫెర్టిలైజర్స్ గురించి. కనుక ఎరువులకు సంబంధించి మన రాష్ట్రంలో 5 కేంద్రాలలో ఉన్నాయి. అక్కడ 13,660 శాంపిల్స్‌ను రాష్ట్రప్రభుత్వం తమ లాబొరేటరీలలో చెక్‌చేయడం జరుగుతోంది. ఆ అయిదు లాబొరేటరీలు రాజమండ్రి, బాపట్ల, తాడేపల్లిగూడెం, అనంతపురం, వరంగల్‌లో ఉన్నాయి. ఇందులో కూడా రైతులు తాము తీసుకున్న ఎరువులను 25 శాతం పరీక్షింప చేసుకొన డానికి అవకాశం ఉంది. అయితే సింగిల్ శాంపిల్ అయితే 10 రూపాయలు, డబుల్ అయితే 20 రూపాయలు, కాంప్లెక్స్ ఫెర్టిలైజర్స్‌కు అయితే 25 రూపాయలు ఛార్జిచేస్తున్నారు. ఆ విధంగా ఎరువులు సమర్థవంతమైనవిగా వుండే విధంగా పరీక్షలు చేసే వసతులు మనకు వున్నాయి. అంతేకాకుండా ఇంకా సమర్థవంతంగా వుండేందుకు అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతోంది. అందుకోసం నకిలీ ఎరువులు అమ్ముతున్నట్టుగా తమ పరీక్షలలో తేలినట్లయితే, వాటిని అమ్మిన వారిపైన తగు చర్యలు తీసుకోవడం జరుగు తున్నది.

## విగ్రహాల ప్రతిష్ఠాపనకై శాసనం

47–

*7305–(ఎల్)–సర్వశ్రీ జి. గోవర్ధన్(కామారెడ్డి), పి. బాగన్న(జహీరాబాద్), ఎస్.వి.సి.హెచ్. అప్పలనాయుడు, ఎం. రంగారెడ్డి(మలక్‌పేట):– మునిసిపల్ పరిపాలన పట్టణాభివృద్ధి శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రోడ్ల మధ్యలో విగ్రహ ప్రతిష్ఠాపన చేయకుండా ఏదైనా శాసనాన్ని తెచ్చుటకు ప్రభుత్వ సమక్షంలో ఏదైనా ప్రతిపాదన ఉన్నదా;

(ఆ) రాష్ట్రంలో ప్రత్యేకంగా విగ్రహాల ప్రతిష్ఠాపనకై కొంత ప్రదేశాన్ని ప్రత్యేకించుటకు ప్రభుత్వం యోచిస్తున్నదా;

(ఇ) అయినచో, అందుకు సంబంధించిన వివరాలెవ్వి?

మునిసిపల్ పరిపాలనా, పట్టణాభివృద్ధిశాఖా మంత్రి (శ్రీ బి. సత్యనారాయణ మూర్తి):- (అ) లేదండీ.

(ఆ) లేదండీ.

(ఇ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ జి. గోవర్ధన్:- అధ్యక్షా, మంత్రిగారు రోడ్ల మధ్యలో విగ్రహాలను స్థాపించ డాన్ని నిలుపుదల చేయడానికి చట్టాలు తెస్తారా అంటే లేదు అన్నారు. అలాగే విగ్రహాలను ప్రతిష్ఠించేందుకు ప్రత్యేకంగా స్థలాన్ని కేటాయిస్తారాని అడిగితే లేదు అంటున్నారు. ఈ రోజు మనం అంతా చూస్తున్నాము. పెరుగుతున్న రద్దీమూలంగా ఎక్కడ చూసినా గంటల తరబడి ఆగిపోవలసి వస్తున్నది. ట్రాఫిక్‌కు తిరిగేందుకు అంతరాయం కలుగుతోంది. స్టేట్ హైవేలల్లోనూ, నేషనల్ హైవేలలోనూ, మునిసిపాలిటీ రోడ్లమీదా కూడా చాలా ట్రాఫిక్ పెరిగింది. గంటలతరబడి ట్రాఫిక్ ఇబ్బందులు పడవలసి వస్తున్నది. అందుకు కారణం ఆయా రోడ్ల మధ్య విగ్రహాలను ప్రతిష్ఠించడమే. హద్దూ, ఆపు లేకుండా అన్ని రాజకీయ పార్టీలకు చెందిన అలాగే మతాలకు సంబంధించిన గుళ్ళు గోపురాలూ కూడా ఈ రోడ్ల మీద చోటు చేసుకుంటున్నాయి. అలాగే వివిధ రాజకీయ నాయకుల విగ్రహాలు ప్రతిష్ఠించ బడుతున్నాయి. అందువల్ల రోజురోజుకూ ట్రాఫిక్ ఇబ్బందులను ఎదుర్కొనవలసి వస్తున్నది. కనుక ఈ విషయమ్మై ఒక చట్టం తేవాల్సిందిగా నేను కోరుతున్నాను. ఇది ఒక్కరోజుతో పోయే సమస్య కాదు. ముఖ్యంగా దిల్‌సుఖ్‌నగర్ నేషనల్ హైవే నడిబొడ్డున అలాగే సూర్యాపేట నేషనల్ హైవేమీద, వినుకొండ, మార్కాపురం రోడ్లమీద నడిరోడ్లమీద రాజీవ్‌గాంధీ విగ్రహాలు ప్రతిష్ఠించబడి ఉన్నాయి. వాటి మూలంగా ట్రాఫిక్ ఇబ్బందులను ఎదుర్కొనవలసి వస్తున్నది. దాదాపు రెండుగంటల పాటు ట్రాఫిక్ నిలచి పోవలసి వస్తున్నది. దీనిని కంట్రోలు చేయవలసిందిగాను, అందుకుగాను చట్టాన్ని తేవలసిందిగానూ కోరుతున్నాను.

శ్రీ బి. సత్యనారాయణమూర్తి:- అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పింది వాస్తవం. అయితే ఇందుకుగాను చట్టం తీసుకురావలసిన అవసరంలేదు. గౌరవసభ్యులంతా సహకరిస్తే ఈ విషయమ్మై రాష్ట్రంలో కొన్ని రూల్స్ తీసుకువచ్చినట్లయితే సరిపోతుంది. అయితే జి.ఓ.ఎం.ఎస్. 1850-జి/98 ప్రకారం కొన్ని ఇబ్బందులు మనకు వున్నాయి. స్వార్థం కోసం కొందరు విగ్రహాలను రోడ్లమీద ప్రతిష్ఠించడం జరుగుతోంది. అందువల్ల కొన్ని ఇబ్బందులు ఎదురుకాక తప్పడం లేదు. ఒక పద్ధతి లేకుండా రోడ్లమీద విగ్రహాలను స్థాపించకూడదని గౌరవ ముఖ్యమంత్రిగారు 17.8.98లో ఒక డైరెక్షను ఇవ్వడం జరిగింది. ఉదాహరణకు మసాబ్‌ట్యాంక్ మీద ఫ్లై ఓవర్ బ్రిడ్జి కడుతున్నారు. అక్కడ ఒక ఆలయం ఉంది. దాని విలువ 40వేల రూపాయలు వుంటుంది. అయితే దానిని అక్కడ నుంచి తీసివేయడానికి 43వేల రూపాయలు ఖర్చుపెట్టవలసి వచ్చింది. కనుక ఇలాంటి విషయాలలో నిర్దుష్టంగా వుండాలంటే గౌరవ సభ్యులంతా తోడ్పడవలసి వుంటుందని తెలియజేస్తున్నాను. సభ్యులు చెప్పిన విషయమ్మై ఈ ప్రభుత్వం తీవ్రంగా స్పందించిందనీ, త్వరలో తగువిధంగా రూల్స్ తెస్తుందనీ తెలియజేసుకుంటున్నాను.

శ్రీ జి. గోవర్ధన్:– అధ్యక్షా, అధ్యక్షా, మేము ట్రాఫిక్ సమస్యలకు సంబంధించి, సరైన విధంగా స్పందించలేదు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– గౌరవసభ్యుల కోరికప్పై ఈ ప్రశ్నను పోస్టుపోను చేస్తున్నాను.

కడప, బ్రహ్మంగారి మఠం పి.ఏ.సి.ఎస్.లో దుర్వినియోగం

48–

*7838–సర్వశ్రీ వి. జనార్ధన్‌రెడ్డి, డి.ఎల్. రవీంద్రారెడ్డి, కె.ఆర్. సురేష్‌రెడ్డి (బాలకొండ):– సహకార శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) కడప జిల్లాలోని బ్రహ్మంగారి మఠం, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో రూ.20 లక్షల దుర్వినియోగం జరిగిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో ఏదైనా విచారణకు ఆదేశించారా?

సహకార శాఖామంత్రి(డా. మెట్ల సత్యనారాయణ):– (అ) కడప జిల్లాలో బ్రహ్మంగారి మఠం అనే పేరుతో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఏదీలేదు. అయితే, కడపజిల్లా, బ్రహ్మంగారి మఠం మండలంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంగం. పెదరాజపల్లి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నోమిరెడ్డిపల్లి అనే పేరుతొ రెండు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఉన్నాయి. నోమిరెడ్డిపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో మాత్రమే దుర్వినియోగం జరిగినట్లు తెలియవచ్చింది.

(ఆ) అవునండీ. విచారణకు ఆదేశించడమయింది.

డా. డి.ఎల్. రవీంద్రారెడ్డి:– అధ్యక్షా, నోమిరెడ్డిపల్లి ప్రాథమిక వ్యవసాయ కేంద్రంలో నిధులు దుర్వినియోగం మొదట జరిగింది. ఆ నిధులు ఎంతమేరకు దుర్వినియోగం జరిగాయి? విచారణ ఎప్పుడు మొదలు పెట్టారు? ఎప్పుడు పూర్తిచేస్తారు? నాకు వున్న ఇన్ఫర్మేషను ప్రకారం విచారణ పూర్తిఅయి క్రిమినల్ కోసం ఆదేశించారు ... యాక్టుప్రకారం అతని ప్రాపర్టీలను ఎటాచ్‌చేశారు. అయితే ప్రభుత్వం అతనిని రక్షించాలన్న ఉద్దేశ్యంతో ట్రిబ్యునల్‌లో ఒక అప్పీలును ఫైల్‌చేసి ఎగ్జామినేషన్‌చేయాలని చూస్తున్నమాట వాస్తవమా, కాదా?

డా. మెట్ల సత్యనారాయణ:– అధ్యక్షా, నోమిరెడ్డిపల్లి ప్రాథమిక వ్యవసాయ సంఘంలో నిధుల దుర్వినియోగం గురించి కడప జిల్లా కలెక్టరుగారు సెక్షను 57 ప్రకారం డి.సి.ఓ. గారిని 7-12-88లో ఆదేశించడం జరిగింది. డి.సి.ఓ. గారు 1-9-90న విచారణ నివేదిక యివ్వడం జరిగింది. ఇందులో రూ.9 లక్షల 81 వేల 029ల నిధి దుర్వినియోగం అయినట్లు తేలింది. డి.సి.ఓ. నివేదిక 5-8-91లో 12 శాతం వడ్డీతో సహా, అంటే 9,85,029 రూపాయలు ప్లస్ వడ్డీ కలుపుకుని రమారమి 19,16,755 రూ.

మొత్తం వచ్చింది. 14 మందికి సర్‌ఛార్జ్ ఆర్డరు 4-2-91న యిచ్చారు. ఈ దుర్వినియోగంపై బాధ్యులుగా గుర్తించబడిన వారిలో 9 మందిపై క్రిమినలు కేసులు, 23 మందిపై సివిల్‌కేసులు ఫైల్ చేశారు. అలాగే సర్‌ఛార్జ్ ఆర్డర్సుపై 1991-92లో 4 మంది మీద ఇ.పి.లు ఫైలు చేశారు. దీనిమీద ప్రాసిక్యూషన్ ఆర్డరును జిల్లా కలెక్టరుగారు 29-10-98న యివ్వమని ఆదేశాలు జారీచేశారు. 6-12-98న క్రిమినల్ చర్యలకు పాల్పడిన వారి రికార్డులను పోలీసులకు అప్పగించడం జరిగిందని కూడా తమద్వారా తెలియజేస్తున్నాను. కేసు దర్యాప్తు జరుగుతూ ఉండగా 1992లో మూడు రిట్ పిటిషన్లు హైకోర్టులో దాఖలు చేయబడినాయని కూడా తెలియజేస్తున్నాను. హైకోర్టు సర్‌ఛార్జి ఆర్డరుపై మంజూరు చేయడం జరిగింది. ఈ కేసులు నవంబరు, 1997 వరకు పెండింగ్‌లో ఉన్నాయి. హైకోర్టు రెండు రిట్ పిటిషన్లలో 20-10-97, 4-11-97న ఫైనల్ ఉత్తర్వులు జారీచేసి రెండు నెలల వ్యవధిలో సహకార ట్రిబ్యునల్‌కు అప్పీల్ చేసుకొనుటకు అవకాశం ఇచ్చింది. మూడవ రిట్ పిటిషన్ విషయంలో దుర్వినియోగం చేసినటువంటి ఎమౌంటులో 50 శాతం డిపాజిట్ చేయాలని హైకోర్టు ఆదేశించడం అయినది. కాని ఇంత వరకు అప్పీలు చేయడం జరగలేదు. అందువల్ల 12-10-98 హైకోర్టు ఉత్తర్వులపై ప్రభుత్వ ప్లీడరును న్యాయసలహా కోరడం జరిగింది. న్యాయసలహా అనుసరించి తదుపరి చర్యలు తీసుకోడానికి సిద్ధంగా ఉన్నామని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

## విశాఖపట్నం కె.జి. ఆసుపత్రిలో స్పెషలిస్టులు

49—

*7520—శ్రీ బి. లక్ష్మణరావు(నర్సన్నపేట):— వైద్య, ఆరోగ్య శాఖమంత్రి దయ చేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) విశాఖపట్నం కె.జి. ఆసుపత్రిలో స్పెషలిస్టు వైద్యులను వారు స్పెషలైజ్ చేసిన విభాగాలలో కాకుండా వేరే విభాగాలలో నియమిస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, అందుకు గల కారణాలేవి?

వైద్య ఆరోగ్య శాఖామాత్యులు(డా. ఎన్. జనార్ధనరెడ్డి):— (అ) అవునండి.

(ఆ) సాధ్యమైనంతమేరకు స్పెషలిస్టు డాక్టర్లను వారివారి స్పెషాలిటీ శాఖలలోనే నియమించడమవుతున్నది.

(2) సంబంధిత స్పెషాలిటీలలో అసిస్టెంటు ప్రొఫెసర్లకు అదనంగా రోగుల అవసరాలను తీర్చడానికి ఇతర స్పెషాలిటీలకు చెందిన అసిస్టెంటు ప్రొఫెసర్లను సి.ఎ.ఎస్.లుగా కూడా నియమించడమవుతున్నది.

(3) డాక్టరు తన తదుపరి ప్రమోషను కోసం ఆయన/ఆమె స్పెషాలిటీకోర్సులో అవసరమయిన బోధనా అర్హతను పూర్తిచేసిన పిదప, అదే స్పెషాలిటీలో పి.జి. డిగ్రీ కలిగి

మున్నవారు బోధనా అనుభవం పొందడానికి వీలు కల్పించేందుకు ఇతర స్పెషాలిటీలకు చేరిన ట్యూటరు/సి.ఎ.ఓ.లుగా పనిచేయడానికి మార్పుడమవుతున్నది.

శ్రీ టి. లక్ష్మణరావు:- అధ్యక్షా, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలో కె.జి. ఆసుపత్రి ఒక్కటి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి. అందులో సూపర్ స్పెషాలిటీస్‌ను సాధ్యమైనంతవరకు భర్తీచేయడం జరిగిందని మంత్రిగారు చెప్పారు. సూపర్ స్పెషాలిటీస్‌లో ఖాళీలు భర్తీచెయడం ప్రభుత్వానికి అసాధ్యమా అని తమరిద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. హృద్రోగులకు సంబంధించి హార్టుస్పెషలిస్టుకు అసిస్టెంటుగా గైనకాలజిస్టులు, చిల్డ్రన్ స్పెషలిస్టులను నియమించడం జరిగింది. హార్టు పేషెంటుకు ఎమర్జన్సీ చికిత్స ఎట్లా అవసరమో మంత్రిగారికి డాక్టరుగా తెలుసు. రాత్రి డ్యూటీలో పనిచేయడానికి సంబంధిత స్పెషాలిటీ డాక్టర్సు లేరు. ఇతరచోట్ల సర్‌ప్లస్ సిబ్బంది ఉన్నప్పటికీ ఆ పోస్టులు భర్తీ చేయడానికి ఎటువంటి చర్యలు చేపట్టలేదు. పేద ప్రజానీకానికి సేవ చేయడానికి సంబంధిత శాఖలో సూపర్ స్పెషాలిటీస్‌ను నియమించడానికి సత్వర చర్యలు తీసుకొంటారా అని మీద్వారా మంత్రిగారిని ప్రశ్నిస్తున్నాను.

డా. ఎన్. జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, కార్డియాలజీ డిపార్టుమెంటులో శాంక్షన్ పోస్టులు మొత్తం 24 ఉన్నాయి. దాంట్లో కేవలం 5 మంది మాత్రమే డి.ఎం. కార్డియాలజీకి సంబంధించిన వారు అసిస్టెంటు ప్రొఫెసర్సుగా పనిచేస్తున్నారు. రాష్ట్రం లోపల సూపర్‌స్పెషాలిటీ డాక్టర్ల కొరత ఉంది. ఎప్పుడు ఎక్కడ సూపర్ స్పెషాలిటీ డిగ్రీ వాళ్ళు ఎవైలబుల్ వుంటే ఖచ్చితంగా వాళ్లతో భర్తీ చేయడం జరుగుతుంది.

## విశాఖపట్నం ఏజన్సీ ప్రాంతాలలోని పాఠశాలలు

50--.

*7420-సర్వశ్రీ జి. దేముడు, కె. చిట్టినాయుడు(పాడేరు), ఎల్.బి. దుక్కు (శృంగవరపుకోట), వి. అబ్బయ్య(ఎల్లందు) శీతంసెట్టి. వెంకటేశ్వరరావు:- పాఠశాల విద్యా శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) విశాఖపట్నం ఏజన్సీ ప్రాంతంలోని ప్రభుత్వ మరియు జడ్.పి. ఉన్నత పాఠశాలలలో ఉపాధ్యాయులు లేరను విషయం వాస్తవమేనా;

(ఆ) సదరు పాఠశాలలలో విద్యా ప్రమాణాలు తగ్గిపోతున్న విషయం కూడ వాస్తవమేనా;

(ఇ) ఆ పాఠశాలలను ఐ.టి.డి.ఎ. పరిధిలోకి తీసుకువచ్చే ప్రతిపాదన ఏదైనా వున్నదా?

పాఠశాల విద్యాశాఖామాత్యులు(శ్రీ డి. వెంకటరమణ):- (అ) విశాఖపట్నం ఏజెన్సీ ప్రాంతంలో అన్ని జిల్లా పరిషత్తు ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్సు పనిచేస్తున్నారు.

(ఆ) సదరు పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు తగ్గలేదు.

(ఇ) ఐ.టి.డి.ఎ. పరిధిలోకి తీసుకురావాలని అభిప్రాయం ఏదీ లేదు.

శ్రీ జి. దేముడు:- అధ్యక్షా, మంత్రిగారి సమాధానంలో నిజం లేదు. టీచర్ల కొరత అనే పదం మార్చి లేరనే పదం వాడడంతో క్వశ్చన్‌లో తేడా వచ్చింది. విశాఖపట్నం ఏజెన్సీ ప్రాంతంలో ఐ.టి.డి.ఎ. పరిధిలో ముగ్గురు ఎం.ఎల్.ఎ.లు ఉన్నారు. ఇక్కడ ఎన్ని జడ్.పి. ప్రాంతాలు ఉన్నాయి. అలాగే ఎన్ని ఆశ్రమ ఉన్నత పాఠశాలలు ఉన్నాయి? గవర్నమెంటు పాఠశాలల్లో ఒకరు ఇద్దరు టీచర్లు మాత్రమే ఉన్నారు. విశాఖపట్నం ఏజన్సీ ఏరియాలో ఎన్ని జడ్.పి. హైస్కూల్సు ఉన్నాయి? ఎన్ని గవర్నమెంటు హైస్కూల్సు ఉన్నాయి. 1995-96 నుంచి నేటివరకు ఎంత రిజల్ట్ ఉన్నది? అలాగే ప్రక్కన ఉన్న ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఎంత రిజల్ట్ ఉన్నది? అప్పటి నుంచి ఇప్పటివరకు గవర్నమెంటు హైస్కూల్సు రిపేర్సుకు నోచుకోని మాట వాస్తవమా? గవర్నింగ్ బాడీ మీటింగ్‌లో టీచర్స్ విషయం పి.ఒ.ను అడిగితే డి.ఇ.ఒ.ది. అంటున్నారు. డి.డి.ఆర్.సి. మీటింగ్‌లో అడిగితే ఐ.టి.డి.ఎ.ది. అంటున్నారు. వాళ్ళ వీళ్ళ మధ్య ఎటువంటి అభివృద్ధికి నోచుకోకుండా పిల్లలు నష్టపోతున్నారు. ప్రభుత్వ జడ్.పి. స్కూల్సు అన్నీ ఐ.టి.డి.ఎ. పరిధిలోకి తీసుకొని వస్తే ఈ సమస్య పరిష్కారం అవుతుందని మీద్వారా మంత్రిగారికి తెలియ జేస్తున్నాను.

శ్రీ డి. వెంకటరమణ:- అధ్యక్షా, ప్రభుత్వ స్కూల్సు 11 ఉన్నాయి. జిల్లా పరిషత్తు స్కూల్సు 5 ఉన్నాయి. మొత్తం 16 స్కూల్సు ఉన్నాయి. ఈ 16 స్కూల్సులోను 122 మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. మొత్తం శాంక్షన్ పోస్టులు 137 పోస్టులు ఉంటే ఇప్పటివరకు 86 పోస్టులు భర్తీచేయడం జరిగింది. బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయవలసి ఉంది. బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయడానికి సార్ట్సు కూడ ఇవ్వడం జరిగింది. వారిని రిక్రూట్ చేయడం జరుగుతోంది. ఎడ్యుకేషన్ వాలంటీర్స్ కూడా 53 మందిని రిక్రూట్ చేశారు. విద్యా ప్రమాణాలు దిగజారకుండా బాక్ టు స్కూలు ప్రోగ్రాము చేపట్టడం జరిగింది. గత 1996-97 సంవత్సరంలో కంటే రిజల్ట్సు 10 శాతం మెరుగుపడిన మాట వాస్తవం.

## స్వల్పవ్యవధి ప్రశ్న

9037-T.-Q.-Sarvasri Mohd. Amanullah Khan, Asaduddin Owaisi, Mumtaz Ahmed Khan and M.A. Gafoor:- Will the Minister for Minorities Welfare and Wakfs be pleased to state:-

(a) whether it is a fact that Andhra Pradesh State Wakf Board unanimously resolved to request the Government for the sanction of Grant-in-aid to enable the Board to extend pensionary and other benefits to its employees on par with the State Government Employees.;

(b) whether it is also a fact that various public representatives requested the Government to grant pensionary benefits to the Employees of Andhra Pradesh State Wakf Board

by way of sanctioning Grant-in-aid for establishment to the Board; and

(c) if so, the action taken by the Government in the matter?

Minister for Minorities Welfare and Wakfs (a) Yes, Sir.

(b) Yes, Sir.

(c) The Government sanctioning Grant-in-aid to Andhra Pradesh State Wakf Board as follows:-

| | | |
|---|---|---|
| i) | Grant-in-aid to Wakf Board | రూ. 50.00 lakhs |
| ii) | Grant-in-aid as revolving fund to Wakf Board for development for Wakf Institutions. | రూ. 100.00 lakhs |

The matter of extension of pensionary benefits is under examination of the Govt. in consultation with the Finance and otehr Departments.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- అధ్యక్షా, వక్ఫ్‌బోర్డు ఎంప్లాయీస్ అపాయింటుమెంటు గవర్నమెంటు పరిధిలో ఉందా లేదా? ఎంప్లాయీసేకు ఎందుకు పెన్షన్ ఇవ్వడం లేదు? వక్ఫ్‌బోర్డు స్టేట్ గవర్నమెంట్‌లో భాగం· ఎంప్లాయీస్ వెల్ఫేర్ గురించి ప్రభుత్వం గ్రాంటు ఇన్ ఎయిడ్ ఇస్తుందా? లేదా? గ్రాంటు ఇన్ ఎయిడ్ క్రింద ఎంప్లాయీస్ వెల్ఫేర్ గురించి ఏమి చేస్తున్నారు? నేను గత 21 సంవత్సరాల నుంచి బోర్డుకు స్టాట్యుటరీ పవర్సు ఇవ్వాలని చెబుతున్నాను· కోట్లాది రూపాయలు సర్వనాశనం అయిపోతున్నాయి· ముస్లిం వెల్ఫేర్ గురించి కమీషనరేట్ తెస్తామన్నారు· ఎంప్లాయీస అస్తిత్వాన్ని కాపాడాలి·

10.20 A.M. Sri Asaduddin Owaisi:- Speaker Sir, the Hon'ble Minister has deviated from the written answer. What he has said is that he has agreed to A.B and C. He says that the matter of extension of pensionary benefits comes under the Wakf Board. I would like to ask the Hon'ble Minister whether it is not a fact that the States of Karnataka, Tamil Nadu and Kerala are sanctioning sufficient grant-in-aid to their Wakf Board for administrative purpose? It is also a fact that lot of complaints are coming from the employees of the Wakf Board in the Districts. They are not getting salaries. On 10th Februarry, 1999 the Chief Minister had gone to Warangal District. There the employees had complained that they are not getting salaries for the last three months. The problem can be solved if రూ.50 lakhs given to the Wakf Board is converted into an administrative grant. I had raised

the same question when Sri Basheeruddin Babukhan was the Minister. He went on record stating that the Board has to pass a resolution and secondly, employees have to agree to retire at the age of 58. Both have been done. The Board has passed a resolution that the employees shall retire at the age of 58 and the employees Union also agreed for the same. Therefore, it is a must and the Wakf properties can also be looked after properly. If the employees are given the guarantee that they would be given pension, they can work properly. I request the Hon'ble Minister that an amount of Rs.50 lakhs which is coming to the Boad as a grant-in-aid can be modified as an administrative grant. This can be done immediately.

Sri S.A. Khaleel Pasha:- The Board owns properties worth Rs.6,000 crores and they are collecting 6% towards Wakf fund from the institutions. Most of these institutions are under the control of the Board. If they do well, they can collect more money. The Government has no objection. Regarding Commissionerate, the matter is under the consideration of the Government.

శ్రీ ఎమ్.ఎ. గఫూర్:- సర్, ఇప్పుడు ఒక రొటీన్ ఆన్సర్ ఇక్కడ ఇవ్వబడింది. దానికి భిన్నమైన వైఖరి మంత్రిగారు తీసుకుని మాట్లాడుతున్నారు. ఆ వైఖరేదో ముందు చెప్పకుండా ఇప్పుడు భిన్నంగా మాట్లాడుతున్నారు. సుమారు ఆరువేల కోట్ల రూపాయల విలువచేసే ఆస్తులు వక్ఫ్‌బోర్డుకు ఉన్నాయని వారు అంటున్నారు. గతంలో హౌస్‌లో కూడా అనేకసార్లు చర్చించాము. తమరు హౌస్ కమిటీ ఫామ్ చేశారు. అత్యధికమైన ప్రాపర్టీస్ గవర్నమెంట్ కబ్జాలోగాని, ప్రైవేటు వ్యక్తుల కబ్జాలోగాని ఉన్నట్లు రిపోర్ట్ కూడా వచ్చింది. వక్ఫ్‌బోర్డ్ చేతిలో చాలా ఉన్నప్పటికీ ఉద్యోగులు మాత్రం 230 మందే ఉన్నారు. 230 మందికి గవర్నమెంట్‌యొక్క సర్వీస్ నిబంధనలకు అనుగుణంగా వారికి ఉద్యోగాలు ఇచ్చారు. వక్ఫ్‌బోర్డులో తీర్మానం కూడా చేశారు.

మిస్టర్ స్పీకర్:- సప్లిమెంటరీ అడగండి.

శ్రీ ఎమ్.ఎ. గఫూర్: సమస్య ఏమంటే అధ్యక్షా, రొటీన్ ఆన్సర్ ఇచ్చి అందుకు భిన్నంగా గవర్నమెంట్ వైఖరి మార్చుకుంటుంది. వక్ఫ్‌బోర్డులో పనిచేసే 230 మంది ఉద్యోగులకు పెన్షనరీ బెనిఫిట్స్ లేవు. వక్ఫ్‌బోర్డ్ గవర్నమెంట్‌కు అతీతమైనది కాదు. వీరందరూ గవర్నమెంట్ సర్వీస్‌కు కట్టుబడి ఉంటున్నారు. వక్ఫ్‌బోర్డ్ గవర్నమెంట్ చెప్పుచేతల్లోనే ఉంటుంది. గవర్నమెంట్ నామినేట్ చేసిన బాడీ అది. దాని ప్రాపర్టీస్ మీద గవర్నమెంట్‌కు అధికారం ఉంటుంది. అటువంటప్పుడు ఆ ఉద్యోగులకు పెన్షనరీ బెనిఫిట్

ఇవ్వటానికి ప్రభుత్వానికి ఉన్న అభ్యంతరం ఏమిటి? గ్రాంట్-ఇన్-ఎయిడ్ కర్నాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాలలో ఇస్తున్నారు. ఆంధ్రలో ఇవ్వటానికి మీకున్న అభ్యంతరం ఏమిటి? పొద్దున లేచిన దగ్గరనుండి మైనారిటీల సంక్షేమం గురించి మాట్లాడతారు, అటువంటప్పుడు వారికి గ్రాంటు-ఇన్-ఎయిడ్ ఎందుకు ఇవ్వరు?

శ్రీ ఎస్.ఎ. బషీర్ భాషా:- పోయిన సంవత్సరం ముందు వరకు వక్ఫ్‌బోర్డ్‌కు గ్రాంట్-ఇన్-ఎయిడ్ ఎప్పుడూ ఇవ్వలేదు. మొట్టమొదటి పోయిన సంవత్సరం రూ.25 లక్షలు ఇవ్వబడింది. దానితో ఫర్నిచర్‌ను బోర్డ్‌వారు కొనుగోలుచేశారు. ఈ సంవత్సరం రూ.50 లక్షలు ఇవ్వటం జరిగింది. మేము డబ్బులు ఇస్తున్నాము. సరిగా ఖర్చు చేసుకోమంటున్నాము. కేరళ, తమిళనాడు, కర్నాటకాల గురించి చెబుతున్నారు. మన ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న వక్ఫ్‌బోర్డ్‌కు ఉన్నన్ని ఆస్తులు ఏ బోర్డ్‌కు, ఏ రాష్ట్రంలోనూ లేవు. ఇక్కడ కొంచెం గట్టి ప్రయత్నం చేస్తే బోర్డ్‌కు ఎక్కువ ఆదాయం వచ్చే అవకాశం ఉన్నది. మేమిచ్చిన దాంట్లో నుండి వారు వాడుకుంటే గవర్నమెంట్‌కు ఎటువంటి అభ్యంతరం లేదు.

**Sri Basheeruddin Babukhan:- Mr. Speaker Sir, whether the Wakf Board employees are governed by any service rules as framed by the Government? If the rules are not framed so far, because the Wakf Boad is a Statutory Body, will the Wakf Board introduce the service rules? The question of pension will only arise then. For the first time, the Government of Andhra Pradesh is making grants to the Wakf Boad. Never before during the other regimes, it happened. Sir, the question of Commissionerate has been brought before the people of Andhra Pradesh. The Bill is still to be brought before the House. Will the Minister assure that the Bill for converting the Wakf Board into Commissionerate would be brought in this Session for consideration?**

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి:- స్పీకర్ సర్, ఈ రాష్ట్రంలో ఇప్పుడు కొనసాగుతున్న ఈ అడ్మినిస్ట్రేటివ్ రిఫామ్స్ ఏ విధంగా అయితే ఈ ప్రభుత్వం నడిపిస్తుందో అదేవిధంగా ఈ వక్ఫ్‌బోర్డ్‌ను కూడా షేరు ప్రైవేటైజ్ చేసే ఆలోచన ఉందా? ఈ ప్రభుత్వంలో ఉన్న ఒక మంత్రిగారు వక్ఫ్‌బోర్డ్ ఉద్యోగస్తులు ప్రభుత్వ ఉద్యోగస్తుల్లాగా రిటైర్‌మెంట్ ఏజ్‌కు అంగీకరిస్తే, తప్పనిసరిగా గ్రాంట్-ఇన్-ఎయిడ్ ఇస్తామని హౌస్‌లో చెప్పారు. ఆ ఎస్యూరెన్స్ మరచిపోయారా? జీరో అవర్‌లో గతంలో ఫైనాన్స్ మినిష్టర్‌గారు కూడా అంగీకరిస్తామని అన్నారు. కాబట్టి వక్ఫ్‌బోర్డ్ మినిస్టర్‌గారు, ఫైనాన్స్ మినిస్టర్‌గారు కలిసి వక్ఫ్‌బోర్డ్ ఉద్యోగస్థులతో ఒక సమావేశం ఏర్పాటుచేసి ఈ సమస్య పరిష్కారానికి ఏమైనా ఆలోచన చేస్తారా? గౌరవ ముఖ్యమంత్రిగారు వరంగల్ వెళ్ళినప్పుడు ఈ సమస్యపై త్వరలో సమావేశం ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఆ సమావేశం డేట్ ఏమైనా నిర్ణయం అయిందా?

శ్రీ కె. సుబ్బరాజు (విజయవాడ-పడమర):-వక్ఫ్‌బోర్డ్ ఉద్యోగస్తులు కూడా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగస్తులతో సమానమని గతంలో మీరు హామీ ఇచ్చారు. గ్రాంట్-ఇన్-ఎయిడ్ మంజూరు చేశారు. ఇది కేవలం ఒక సంవత్సరానికి మాత్రమే పరిమితమా, పర్మనెంట్‌గా ఇస్తారా? వక్ఫ్‌బోర్డ్‌ను రాష్ట్రప్రభుత్వమే నియమించినది. కాబట్టి దాంట్లో పనిచేసే ఉద్యోగస్తులకు పెన్షనరీ బెనిఫిట్స్ ఆలోచించవలసిన అవసరం ఉన్నది. కోట్లాది రూపాయల వక్ఫ్‌బోర్డ్ ఆస్తులను ఉద్యోగులు పరిరక్షిస్తున్నారు. కాబట్టి వారికి పెన్షనరీ బెనిఫిట్స్ ఇస్తారా? అదేవిధంగా ఉర్దూ అకాడమీని చూస్తే అది అత్యంత దయనీయమైన పరిస్థితిలో ఉంది. అక్కడ ఉద్యోగులకు జీతాలు లేవు. చాలా ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి ఉర్దూ అకాడమీకి కూడా గ్రాంట్-ఇన్-ఎయిడ్ ఏమైనా మంజూరు చేసే ఆలోచన ఉందా?

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- సర్, వక్ఫ్ కమీషనరేట్ ఇప్పుడు ప్రభుత్వ పరిశీలనలో లేదని హౌస్‌లో చెప్పారు. ఆగస్టు సెషన్‌లో దీనిపై అసెంబ్లీలో చర్చ జరిగింది. ఒప్పుకున్నారు. చేస్తామని అన్నారు. జనాలు కూడా చేస్తారని చూస్తున్నారు. కానీ ఇప్పుడు లేదంటూ అందరినీ మిస్‌గైడ్ చేస్తున్నారు. సి.ఎమ్.గారు కూడా అప్పుడు చెప్పారు. కమీషనరేట్ చేస్తామన్నారు. ఎందుకు మీరు ఇప్పుడు ఇట్లా చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కేరళ, కర్నాటక, తమిళనాడు రాష్ట్రాలన్నిటికన్నా ఎక్కువ ఆస్తులు ఉన్నాయమని చెప్పారు. గుత్తల బేగంపేటలో 90 ఎకరాల భూమి కబ్జాలో ఉంటే హౌస్ పొసెషన్‌లోకి తీసుకోమని సి.ఎమ్.గారు చెప్పారు. మీరు అప్పుడు హౌస్ కమిటీ ఛైర్మన్‌గా ఉన్నారు. పోయి చూడండి. 260 ఎకరాలు నాశనం అవుతుంది, దాని గురించి పట్టించుకోవటంలేదు. వక్ఫ్ ఎంప్లాయీస్ 250 మంది డిస్ట్రిక్ట్‌లలో ఉన్నారు. పనిచేయటం లేదు. వారికి సర్వీస్ లేదు. గ్రాంట్-ఇన్-ఎయిడ్ ఇప్పించండి. కమీషనరేట్ ఏమి చేస్తారో చెప్పండి. ఈ వక్ఫ్‌బోర్డు ఆస్తులు ఎట్లా కాపాడతారో మీరు చెప్పండి.

10.30 ఉ. **Sri Asaduddin Owaisi:**- I will ask only one question. I want a special reply from the Minister. My only submission to him is that if the order is modified stating that this is an administrate grant, then the whole problem will be solved. Otherwise, when once you say it is grant-in-aid, the same cannot be given as pensionary benefits due to audit problems. Kindly modify the order. Then the whole problem can be solved. Why can't he answer to such a simple question?

శ్రీ ఎం.ఎ. గఫూర్:- సార్ వక్ఫ్‌బోర్డు ఎంప్లాయీస్‌కు గవర్నమెంటు మంచి పెన్షన్స్ ఇవ్వమని అడగడం జరిగింది. ఎందుకంటే వక్ఫ్‌బోర్డు ప్రస్తుతం జీతాలు కూడా ఇచ్చే పరిస్థితిలో లేదు. గౌరవ ముఖ్యమంత్రిగారు వరంగల్‌లో వక్ఫ్‌బోర్డు ఉద్యోగులకు 13 నెలలుగా జీతాలివ్వడం లేదని తెలుసుకుని ఇప్పిస్తామని చెప్పడం జరిగింది. ప్రతి సంవత్సరం నిర్ణీత మొత్తం అడ్మినిస్ట్రేటివ్ గ్రాంట్‌గా ఇస్తామని చెప్పండి. 50 లక్షల రూపాయలో, కోటి రూపాయలో ప్రతి సంవత్సరం ఇస్తారా, ఇవ్వరా చెప్పండి.

శ్రీ డి. నాగేందర్(ఆసిఫ్‌నగర్):– అధ్యక్షా, వక్ఫ్‌బోర్డు ఎంప్లాయీస్‌కు గ్రాంట్–ఇన్–ఎయిడ్ గురించి మా సహచర సభ్యులు అడిగినదానికి మంత్రివర్యులు సమాధానం చెప్పారు. వక్ఫ్‌బోర్డులో ప్రాపర్టీస్ ఉన్నప్పటికీ వాటిని రక్షించే పరిస్థితి లేదు. ఈ ప్రభుత్వం ముస్లిం మైనారిటీల పట్ల మొసలికన్నీరు కార్చి కేవలం వారిని ఎట్రాక్ట్ చేసుకొనడానికి ఎన్నికల సందర్భంలో కూడా చెప్పడం జరిగింది. కానీ చెప్పేది ఒకటి, చేసేది ఒకటి ఈ తెలుగుదేశం ప్రభుత్వ పనితీరుగా కనపడుతున్నది. ఈ క్వశ్చన్‌లో అడిగింది ప్రత్యేకంగా ఎంత డబ్బు కేటాయించారని. ఎందుకంటే వక్ఫ్‌బోర్డ్ కనీసం వారి ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితిలో ఉంది.

Mr. Speaker:- Your point is noted down.

శ్రీ డి. నాగేందర్:– అధ్యక్షా, నేను స్పెసిఫిక్‌గా మంత్రిగారిని అడుగుతున్నాను. వక్ఫ్‌బోర్డుకు ఇచ్చే డబ్బును కేటాయించండి. అశోక్‌గజపతిరాజుగారు బడ్జెట్ స్పీచ్‌లో లెంగ్తీ స్పీచ్ ఇచ్చారు. అందరూ మార్చిపోయారు. దానిలో మెన్షన్ కూడా చేయలేదు. కేవలం మొసలికన్నీరు కార్చి మైనారిటీస్‌ను ఎట్రాక్ట్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు.

Mr. Speaker:- I gave you time. Please take your seat.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– అధ్యక్షా, "అమ్మ పెట్టదు. అడుక్కు తిననివ్వదు" అన్నట్టు వక్ఫ్ ఆస్తులను కాపాడితే వారే ఇచ్చుకోగలరు. ఆస్తులను కాపాడుకోలేరు. ఉద్యోగులకు జీతాలు ఇచ్చుకోలేరు. కాబట్టి వక్ఫ్‌బోర్డ్ ఉద్యోగులకు ప్రభుత్వం జీతాలు చెల్లించి, వక్ఫ్ ఆస్తులను సంరక్షించడానికి చర్యలు తీసుకుంటారా?

డాక్టర్ ఎస్.ఎ. ఖలీల్ భాష:– అధ్యక్షా, సభ్యులు వక్ఫ్‌బోర్డును కూడ ప్రయివేటైజ్ చేస్తారా అని అడిగారు. వీరికి ఒక ఫోబియా పట్టుకుంది. అలాంటి ఉద్దేశం ప్రభుత్వానికి లేదు.

(ప్రతిపక్ష సభ్యులు చాలమంది అభ్యంతరం వ్యక్తం చేశారు.)

ఆ అవసరం ఎందుకు వచ్చింది. మీరు అడిగారు. దానికి జవాబు చెప్పాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ఫోబియా అంటున్నారు సార్.

(అంతరాయం)

శ్రీ ఎస్. నరసింహారెడ్డి:– వక్ఫ్ ఆస్తులను కాపాడుకోలేని స్థితిలో ఈ ప్రభుత్వం ఉంది.

డా. ఎస్.ఎ.ఖలీల్ బాష:– ప్రయివేటైజేషన్ అని మైనారిటీస్‌ను చిన్నచూపు చూడడం మంచిది కాదు.

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి:– మేము చెప్పేది కూడా అదే సార్. చిన్నచూపు చూడవద్దని చెబుతున్నాం.

డా. ఎస్.ఎ.ఖలీల్ బాష: వక్ఫ్‌బోర్డ్ ఉద్యోగులు జీతాలు కానీ, పెన్షన్స్ కానీ గవర్నమెంట్ ద్వారా ఇవ్వడానికి...

(అంతరాయం)

Mr. Speaker:- Let the reply be over. Please take our seat.

డా. ఎస్.ఎ. ఖలీల్ బాషా:- పెన్షన్ గవర్నమెంటు ద్వారా ఇవ్వడానికి వక్ఫ్‌బోర్డు రిక్రూట్‌మెంట్ రూల్స్, సర్వీస్ రూల్స్ పాటించడం లేదు. చాలామంది ఎంప్లాయిలు రిటైర్ అయినవారిని తీసుకుంటున్నారు. అంతేకాకుండా రిటైర్ అయిన తరువాత వారికి ఎక్స్‌టెన్షన్ ఇస్తున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో వారి జీతాలు కానీ, పెన్షన్స్ కానీ గవర్నమెంట్ భరించడానికి అవకాశం లేదు. మేం చెప్పేది ఏమిటంటే వారి ఆదాయం పెంచుకొని ఆ ఆదాయం నుండి పెన్షన్స్ ఇచ్చుకుంటే గవర్నమెంటుకు అభ్యంతరం లేదు. వక్ఫ్‌బోర్డు పని తీరును ఇంప్రూవ్‌చేయడానికి, వక్ఫ్ ప్రాపర్టీస్‌ను కాపాడడానికి కమీషనరేట్ ఏర్పాటు చేసే ప్రతిపాదన ప్రభుత్వంలో ఉంది. బడ్జెట్ గురించి అడిగారు. రు.28.37 కోట్ల బడ్జెట్‌లో దాదాపు రు.24 కోట్లు రిలీజ్ చేసి చాల పథకాలు చేపట్టడం జరిగింది. ఉర్దూ అకాడమీకి ఇంతవరకు రు.30 లక్షలు ఖర్చు చేయడం జరిగింది. అవసరమయితే రు.2 కోట్లు కన్నా ఎక్కువ ఉర్దూ అకాడమీకి కేటాయించడం జరుగుతుంది.

Sri Asaduddin Owaisi:- I am not getting specific answer.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- మంత్రిగారిని స్పష్టంగా చెప్పమనండి సార్.

డా.ఎస్.ఎ.ఖలీల్ బాషా:- బోర్డు సర్వీస్ రూల్స్ పాటించి వారి ఆదాయం పెంచుకుంటే గానీ ప్రభుత్వం గ్రాంట్-ఇన్-ఎయిడ్ గురించి ఆలోచనలో లేదు.

(అంతరాయం)

Mr. Speaker:- It is already 10.30 a.m. Now, it is Zero Hour.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- మేము ప్రొటెస్ట్ చెస్తాముసార్.

Mr. Speaker:- What is your protest? This is not correct.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ఒకవైపు వక్ఫ్‌బోర్డు ఉద్యోగులు జీతాలు లేకుండా అవస్థ పడుతుంటే మరోవైపు ప్రభుత్వం వారికి గ్రాంట్-ఇన్-ఎయిడ్ ఇవ్వకుండా పెన్షన్లు ఇవ్వకుండా వారి ఆస్తులను రక్షించి అభివృద్ధిపరచకుండా ఉన్నందుకు నిరసనగా మేము వాకౌట్ చేస్తున్నాము.

(సి.పి.ఐ.)(ఎం) సభ్యులు వాకౌట్ చేశారు.

Sri Asaduddin Owaisi:- SpeakerSir, I want to protest. I had asked a specific question. I had only requested him to change the name of the grant. You cannot even do that. This shows that the Government is not interested in the Welfare of the employees. They are not interested in protecting the properties of the Wakf Board. Therefore, I stage a walk out.

(ఎం.ఐ.ఎం. సభ్యులు శ్రీ అసదుద్దీన్ ఓవైసీ సభనుండి వాకౌట్ చేశారు.)

శ్రీ మహమద్ అమానుల్లాఖాన్:- వక్ఫ్ ఆస్తులను కాపాడడంలో ఈ గవర్నమెంటుకు చిత్తశుద్ధి లేదు. వక్ఫ్‌బోర్డు ఎంప్లాయీస్‌కు 15 నెలల నుండి జీతాలు లేవు. వక్ఫ్‌బోర్డుకు కోట్లాది రూపాయల ఆస్తులున్నాయి. గుట్టల బేగంపేటలో వంద కోట్ల రూపాయల

10.40 ఉ.

ఆస్తులున్నాయి; ఈ ప్రభుత్వానికి ముస్లింకమ్యూనిటీ వెల్ఫేర్‌పట్ల యింట్రెస్ట్ లేదు; చిత్తశుద్ధిలేదు; ఈ మినిస్టర్‌గారికి మైనారిటీల వెల్ఫేర్ విషయంలో చిత్తశుద్ధి లేదు; అందుకు నిరసనగా వాకౌట్ చేస్తున్నాను.

(శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ సభనుంచి వాకౌట్ చేశారు.)

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- మేము కూడా ప్రొటెస్ట్ చేస్తున్నాం. అదే విషయం గురించి మాట్లాడుతాం. రాష్ట్రముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ, ముస్లింలకు మసీదులు కట్టిస్తున్నాం. మసీదులకు మరమ్మత్తులు చేయిస్తున్నామని చెబుతున్నారు. ముస్లింలకు చెందిన వక్ఫ్‌బోర్డు ఉంది. అందులో కొంతమంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. ముస్లింల సంక్షేమం చూసే బోర్డు అది. ప్రభుత్వ ఉద్యోగులకు ఏ విధంగా జీతాలు యిస్తున్నారో, అదేవిధంగా తమకు గ్రాంట్-ఇన్-ఎయిడ్ యివ్వమని ఆ బోర్డు ఉద్యోగులు అడుగుతున్నారు. దానికి సంబంధించి వారు ఒక రిసల్యూషన్ కూడా పాస్‌చేసి పంపించడం జరిగింది. విషయాన్ని యింత స్పష్టంగా చర్చించిన తర్వాత కూడా ఈ ప్రభుత్వానికి 'దున్నపోతుమీద వాన పడినట్లు' చలనం లేదు. మైనారిటీ వెల్ఫేర్‌పై ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధిలేదు. మైనారిటీస్‌కు వ్యతిరేకంగా ప్రవర్తిస్తూ వారికి గ్రాంట్-ఇన్-ఎయిడ్ యివ్వడం లేదు. దానికి నిరసనగా మేము వాకౌట్ చేస్తున్నాం.

(కాంగ్రెస్‌పార్టీ సభ్యులు సభనుంచి వాకౌట్ చేశారు.)

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- స్పీకర్ సార్, మేము కూడా ప్రొటెస్ట్ చేస్తున్నాం.

Mr. Speaker:- What is your protest? I do not want to prolong. If you want you can protest.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- మాకు మాట్లాడడానికి అధికారం లేదా సార్. గవర్నర్ ప్రసంగంపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు రిప్లై యిస్తూ, మైనారిటీల సంక్షేమంకోసం శ్రద్ధ తీసుకొంటున్నామని షాదీఖానాలు కట్టిస్తున్నామని, మసీదులకు మరమ్మత్తులు చేయిస్తున్నామని, అన్నిరకాలుగా వారికి సహాయం చేస్తున్నామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. వక్ఫ్‌బోర్డుకు కొన్ని కోట్ల రూపాయలు విలువచేసే ఆస్తులున్నాయి. బోర్డులో పనిచేస్తున్నటువంటి కొంతమంది అవినీతిపరులపై ఎటువంటి చర్యలు తీసుకోలేదు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు యిస్తున్న జీతాల మాదిరిగానే తమకు కూడా గ్రాంట్-ఇన్-ఎయిడ్ యివ్వమని అందులో పనిచేస్తున్నటువంటి ఉద్యోగులు కోరారు. వాళ్ళకు కొత్తగా తెచ్చి పెట్టేదేమీ లేదు. వారికి ఉన్నటువంటి ఆస్తుల్లో కాంప్లెక్స్‌లను నిర్మించి, వాటిద్వారా డబ్బును వక్ఫ్‌బోర్డు ఉద్యోగులకు యివ్వాలి. ప్రభుత్వం గ్రాంట్-ఇన్-ఎయిడ్ యివ్వడం లేదు. ప్రభుత్వం ఎందుకు ఈ విధంగా చేస్తుందో అర్థం కావడం లేదు. ప్రభుత్వం యిప్పటికైనా ఒప్పుకుంటుందని అనుకున్నాము. ఒప్పుకోకపోవడం వల్ల నిరసన తెలుపుతూ కూర్చుంటున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు(ఖమ్మం):- అధ్యక్షా, యిది పాలసీ డెసిషన్‌కు సంబంధించి నది. మైనారిటీస్‌కు సంబంధించి Day in and day out we are with them. వారి సంక్షేమంకోసమే ప్రభుత్వం పనిచేస్తోందని చెబుతున్నారు. పెన్షనరీ బెనిఫిట్స్ వారికి యివ్వడానికి ప్రభుత్వానికి ఏమిటి అభ్యంతరం? ఈ ప్రభుత్వం మొండి వైఖరి అవలంభిస్తోంది. దానికి నిరసనగా తెలియజేస్తున్నాం.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:-- దాదాపు పది నిమిషాలపాటు మైనారిటీల గురించి, వక్ఫ్‌బోర్డు గురించి ప్రతిపక్షనాయకులు చర్చించడం జరిగింది. మంత్రిగారు బాధ్యతా రహితంగా సమాధానం చెప్పారు. మైనారిటీల సంక్షేమమే మా ధ్యేయమని ఈ ప్రభుత్వం చెబుతోంది కానీ కోట్ల రూపాయల విలువచేసే వక్ఫ్‌బోర్డు ఆస్తులను సంరక్షించడం లేదు. క్వీన్ నికేసులో, రంగారెడ్డి జిల్లాలో వాళ్ళ ఆస్తులను ఆక్రమించి పార్టీకి సపోర్టుగా ఉండే వ్యక్తులను ప్రభుత్వం సంరక్షిస్తోంది. మంత్రిగారు యిచ్చిన సమాధానం సరిగా లేదు. మైనారిటీలకు సరైన న్యాయం చేసే దిశలో ప్రభుత్వం వ్యవహరించడం లేదు గనుక దానికి నేను నిరసన తెలియజేస్తున్నాను.

జీరో అవర్

డా. టి.వి. రంగారావు(హన్మకొండ):- అధ్యక్షా, ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌ను కొన్ని విచిత్ర పరిణామాలవల్ల, కుంటిసాకుల ఆధారంగా Section14 of the APMC Act, 1994 ప్రకారం ఎందుకు రద్దు చేయకూడదో అడుగుతూ 21.1.99 నాడు నోటీసు పంపించారు. ఈ సంఘటనలను పరిశీలిస్తే, ప్రభుత్వం యిచ్చిన మందువల్ల రోగం పెరిగిపోయి రోగి మరణించే ప్రమాదం ఏర్పడింది. వేలికి గాయం అయితే వేయి కోసమేన్నట్టుంది ప్రభుత్వం యిచ్చిన పరిష్కారం. కాలికి దెబ్బ తగిలితే కంఠం తీసేమన్నట్టుంది. ఆర్టికల్ 356 ఉపయోగించడం తప్పు. మేము దానికి వ్యతిరేకమని ముఖ్యమంత్రిగారు అనేకసార్లు ప్రభుత్వ విధానంలో ప్రకటించారు. అదేవిధంగా ఈ రోజు మేము కూడా చెప్పాం. దాన్ని మీరు పాటిస్తే బాగుంటుంది. ఈ కార్పొరేషన్ భారత రాజ్యాంగంలోని 73 మరియు 74 అధికరణల ప్రకారం ఏర్పడిందే తప్ప కేవలం యిద్దరి సభ్యులకోసం ఏర్పాటు చేయబడింది కాదు. కాంగ్రెస్‌పార్టీకి చెందిన మహిళ కార్పొరేషన్ మేయర్‌గా ఉందనే ఉద్దేశ్యంతో ఈ విధంగా చేస్తున్నారేమోననిపిస్తోంది. నేను ఈ పరిస్థితిలో దురుద్దేశ్యం ఆపాదించకుండా ఉండలేక పోతున్నాను. మీరు ఆ పరిస్థితి నాకు కల్పించినందుకు బాధగా ఉంది. గొడవపడిన యిద్దరు సభ్యుల్లో ఒకరు మైనారిటీ సభ్యులు. మరొకరు దళిత జాతికి చెందిన సభ్యులు. ఈ యిద్దరు సభ్యులు కార్పొరేషన్ మీటింగులో కొద్దిగా గొడవ చేశారన్న ఉద్దేశ్యంతో, మీటింగ్ అయిన తర్వాత..

(అధికారపార్టీ సభ్యులనుండి అంతరాయం)

రన్నింగ్ కామెంటరీ చేద్దని చెబుతూ, అది తమకు వర్తించదని చెప్పడం సమంజసం కాదు. ఈ కార్పొరేషన్‌లో యిద్దరు సభ్యుల కోసం మొత్తం కార్పొరేషన్‌నే రద్దు చేస్తామని నోటీసు యివ్వడం అప్రజాస్వామికం. ఇద్దరు ఎం.ఎల్.ఏ.లు లేకపోతే యిద్దరు పార్లమెంట్ సభ్యులో, లేక యిద్దరు కార్పొరేటర్లు గొడవ చేశారని చెప్పి చర్యలు తీసుకొంటే, ఈ పాటికి ఈ అసెంబ్లీ అయిదుసార్లు డిసాల్వ్ అయ్యేది. పార్లమెంట్ ఆరుసార్లు

డిసాల్వ్ అయ్యేది. ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ వారానికి ఒకసారి డిసాల్వ్ కావలసివుంటుంది. వాళ్ళు యిచ్చిన నోటీసుకు సంబంధించి ఏ విధమైన ప్రాతిపదిక కనిపించడం లేదు. స్థానిక సంస్థలను ఎవరికి యిష్టం వచ్చినట్లు వారు రద్దుచేయడాని ప్రయత్నం చేస్తే అది ప్రజాస్వామ్యానికి వెన్నుపోటు కాదు. ముందుపోటు అవుతుంది. దాన్ని ప్రజలు క్షమించరని భావిస్తున్నాను. మీరు యిచ్చిన నోటీసును విత్‌డ్రా చేసుకోండి There is a process of law న్యాయానికి కొన్ని పరిధులున్నాయి. కొన్ని మార్గాలున్నాయి. దానికి కొన్ని ప్రాతిపదికలున్నాయి. దాన్ని మనం ఆధారంచేసుకుంటూ, ముందు చేయవలసిందేమంటే (1) ఆ ఇద్దరు కార్పొరేటర్లకు నోటీసుల పంపించండి. (2) ఆ ఇద్దరి కార్పొరేటర్ల మీద చట్టపరంగా, న్యాయపరంగా చర్య తీసుకోవడం. (3) ఎవరినైనా ఎంక్వైరీ ఆఫీసరును అపాయింట్‌చేసి, అక్కడకి పంపించి, అక్కడ ఏమి జరిగిందో ప్రత్యేకగా రిపోర్టును తెప్పించుకొని, ఆ తర్వాత రిపోర్టును కార్పొరేషన్‌కు పంపించి, ఆ ఇద్దరి మీద చర్యలు తీసుకోమని కార్పొరేషన్‌ను కోరడం.

(గౌ. ఉపసభాపతి అధ్యక్షస్థానం వహించారు.)

10.50 ఉ. ఇక నాలుగవది మీరు ఒక అధికారిని పంపించి ఇమీడియట్‌గా నివేదిక తెప్పించుకోండి. దానిలోవున్న సత్యాసత్యాలను బట్టి చర్య తీసుకోండి. ఇది చాలా ప్రాధాన్యత గల అంశం. ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటివరకు ప్రజలచేత ఎన్నుకోబడిన ఏ కార్పొరేషన్‌ను కూడా రద్దు చేయలేదు. ఇది ప్రజాస్వామ్యానికి దురదృష్టకరం. It is a black day for Democracy. It is a black day for local self-Government.

(కాంగ్రెస్‌పక్ష సభ్యులనుంచి చప్పట్లు)

మీరు నోటీసు ఇవ్వకుండా కనీస మర్యాదను కాపాడకుండా...

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:– కంప్లీట్ చేయండి...

(అంతరాయం)

డాక్టర్ పి.వి. రంగారావు:– అధ్యక్షా, మీరు రన్నింగ్ కామెంటరీని ఆపుచేయండి. 1వ పేరానుంచి 6వ పేరావరకు మహమూద్‌మీద ;, పుల్లా భాస్కర్‌మీద ఆరోపణలు జరిగాయి. 1 నుంచి 6వ పేజీల వరకు చూస్తే 1991 లో అక్కడ జరిగిన వాటిగురించి చెప్పారు. అట్లాగే 1998లో అక్కడ అల్లర్లు జరిగితే 8 నెలల తరువాత ఈనాడు – అంటే దొంగలు పడ్డ ఆరు నెలల తరువాత కుక్కలు మొరిగినట్లు కార్పొరేషన్‌ను రద్దు చేసేందుకు నోటీసు ఇచ్చారు. 1991లో అసలు మహమూద్ అనే అతను కార్పొరేటర్‌గా లేడు. అప్పటికి అసలు మునిసిపల్ కార్పొరేషన్ ఏర్పడలేదు. అప్పుడు జరిగిన దానికి, కార్పొరేషన్‌కూ సంబంధం లేదు. అప్పుడు వరంగల్ మునిసిపాలిటీ మాత్రమే ఉంది. అందువల్ల అప్పుడు జరిగినదానికి ఇప్పటి కార్పొరేషన్ సమాధానం చెప్పడం అనేది తాతలు తప్పు చేసారు కనుక

మనుషులకు మరణశిక్ష విధిస్తామని అన్నంత అన్యాయంగా ఉంటుందని నేను భావిస్తున్నాను. అందువల్ల, మునిసిపల్ శాఖా మంత్రిగారు ముఖ్యమంత్రిగారితో చర్చించి నోటీసును రద్దు చేయాలి. ఇది మంత్రిగారి పరిధి దాటిపోయిందోలేదో నాకు తెలియదు. కాని ఆయన వెంటనే తన ఛాంబర్‌లో అధికారులతో చర్చించి ఈ నోటీసును వెంటనే రద్దు చేయాలి. ఈ విషయం గురించి ఇప్పుడే చెప్పాలని చెపుతున్నాను. జీరో అవర్‌లో మేము నోట్ చేసుకొన్నామని సమాధానం చెప్పకుండా, కట్టుకథలు కాకుండా మునిసిపల్ మంత్రిగారు ఈ రోజే సమావేశాన్ని ఏర్పాటుచేసి కార్పొరేటర్లను, మేయర్‌ను, స్థానిక కమిషనర్‌ను, కలెక్టర్‌ను పిలిపించి మాట్లాడి వెంటనే నోటీసును రద్దువేయాలని కోరుతున్నాను.

శ్రీ టి. సత్యనారాయణమూర్తి:- అధ్యక్షా, ఈ ప్రభుత్వానికి ప్రజాస్వామ్యం మీద పూర్తిగా విశ్వాసం ఉంది...

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మంత్రిగారిని చెప్పనివ్వండి...

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- నోటీసును రద్దు చేయమని చెప్పండి. జుడీషియల్ ఎంక్వయిరీ వేయమనండి.

శ్రీ డి. ఎస్. రెడ్యానాయక్(డోర్నకల్):- జి.ఓ.ను. విత్‌డ్రా చేయమనంటే ఈ ప్రభుత్వం కుట్రపన్ని ఈ విధంగా చేసింది...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- వారికి అవకాశం ఇస్తున్నారు కదా?...

శ్రీ టి.సత్యనారాయణమూర్తి:- అధ్యక్షా, ఈ ప్రభుత్వానికి ప్రజాస్వామ్యం మీద నమ్మకం ఉంది....

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- లేదు...

శ్రీ టి. సత్యనారాయణమూర్తి:- ప్రజాస్వామ్యాన్ని కాపాడడంలో తెలుగుదేశం ప్రభుత్వం ముందుంది.

(అంతరాయం)

స్థానిక సంస్థలను కాపాడడంలో గాని, వాటిని బలోపేతం చేయడంలోగాని ఈ ప్రభుత్వం ముందుంది. అయితే కాంగ్రెస్‌వారు ఈనాడు అధికారులు వారి విధి నిర్వహణను చేయకుండా అడ్డుకొంటాం. వారిపై గుండాయిజం చేస్తామంటే ఈ ప్రభుత్వం ఒప్పుకోదు. వారు ఏ పార్టీవారైనా సరే వారిపై చర్య తీసుకొంటాం. కాంగ్రెస్ పార్టీవారు అధికారులను హింసిస్తుంటే ఊరుకొనడానికి మేము సిద్ధంగా లేము. రంగారావుగారు చెప్పారు. మేము నిర్లక్ష్యంగా కార్పొరేషన్‌ను రద్దు చేస్తున్నారని వారు అన్నారు. ఏ నోటీసు ఇవ్వకుండానే మీరు రద్దు చేసారు. కాని మేము ఈనాడు షోకాజ్ నోటీసు ఇచ్చి వివరణ అడిగాము. రంగారావుగారు కూడా ఏదైనా వివరణ ఇవ్వదలచుకొంటే మాకు పంపించమనండి. రెండూ పరిశీలిస్తాం. తరువాత చర్య తీసుకొంటాం.

శ్రీ వి. జనార్ధనరెడ్డి:– నోటీసును రద్దుచేయాలి...

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:– షోకాజ్ నోటీసు ఇచ్చారు. రిప్లయి రానివ్వండి..

(ఈ సందర్భంలో కాంగ్రెస్‌పార్టీకి చెందిన గౌరవ సభ్యులందరూ తమ స్థానాలను వదలి ముందుకు వచ్చారు.)

శ్రీ టి. జీవన్‌రెడ్డి (జగిత్యాల):– ప్రజాస్వామ్య సంస్థలను నిర్వీర్యం చేస్తున్నారు. కుట్ర ఇది...

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:– ఎంక్వయిరీ చేసి ఎవరైనా తప్పు చేసి వుంటే లీగల్‌గా చర్య తీసుకోండి కాని ఇట్లా చేయకూడదు...

శ్రీ టి. జీవన్‌రెడ్డి:– ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు...

శ్రీ వి. జనార్ధనరెడ్డి:– దమ్ముంటే అసెంబ్లీని రద్దుచేసి ఎలక్షన్ను పెట్టమనండి.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:– ఇక్కడ ఎవరైనా తప్పుచేస్తే అసెంబ్లీనే రద్దుచేస్తారా? ఇదెక్కడి పద్ధతి? తప్పు చేసినవారి మీద చర్య తీసుకోవాలి...

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:– ప్లీజ్ టేక్ యువర్ సీట్స్. షోకాజ్ నోటీసు ఇచ్చారు. రిప్లయి వచ్చిన తరువాత రంగారావుగారితో మాట్లాడతామన్నారు మంత్రిగారు..

శ్రీ టి. సత్యనారాయణమూర్తి:– రంగారావుగారు కూడా స్థానిక శాసనసభ్యులు కనుక వారిని కూడా ఏమైనా వుంటే ఇవ్వమన్నాం...

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:– షోకాజ్ నోటీసును విత్‌డ్రా చేసుకొని లీగల్‌గా ప్రొసీడ్ కండి....

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి:– కర్నూలులో ఐదుగురిని కోఆప్ట్ చేసుకొన్నారు...

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:– ప్రొసీజర్ ప్రకారం షోకాజ్ నోటీసు ఇచ్చారు. వారికి అవకాశం ఇవ్వాలి కదా?

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– అధ్యక్షా, కార్పొరేషన్‌లో ఇద్దరు మెంబర్స్ పొరపాటు చేస్తే వారిపై చర్య తీసుకోవాలి తప్ప మొత్తం కార్పొరేషన్‌ను రద్దుచేయడం ఏ విధంగా ప్రజాస్వామ్యమౌతుందో తమరే చెప్పాలి....

(ప్రతిపక్షాలనుంచి షేమ్, షేమ్ అని నినాదాలు)

అదేవిధంగా కర్నూలులో ఐదుగురిని కోఆప్ట్ చేసుకొన్నారు...

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి:– కర్నూలులో ఐదుగురిని ఏ రకంగా కోఆప్ట్ చేసుకొన్నారు?..

శ్రీ టి. సత్యనారాయణమూర్తి:– రాఘవరెడ్డిగారూ, షోకాజ్ నోటీసు ఇచ్చాం. దానికి రిప్లయి ఇవ్వమనండి...

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి:- కర్నూలులో ఎట్లా వేసారు?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- కర్నూలు సంగతి ఇప్పుడెందుకు? జీరో అవర్‌లో అన్ని సమాధానాలు రావు. వేరే నోటీసు ఇవ్వండి.

శ్రీ ఎన్. వరదరాజులురెడ్డి(ప్రొద్దుటూరు):- మా లీడర్‌ను మాట్లాడనివ్వండి.

11-00 ఉ. శ్రీ కె. సుబ్బరాజు:- అధ్యక్షా, వరంగల్ కార్పొరేషన్ ప్రజాస్వామ్య యుతంగా ఎన్నికైన కార్పొరేషన్ సహజంగా అనేక ప్రాంతాలలో, కౌన్సిల్ సమావేశాలలో ఇతరత్రా గొడవలు జరగడం సహజమైన విషయం. అసెంబ్లీలో కూడా అనేక రకాల పద్ధతులలో జరుగుతున్నాయి. కౌన్సిల్‌లో ఏదో జరిగిందనే పేరుతో ఒక డెమొక్రటిక్ కార్పొరేషన్ మీద షోకాజునోటీసు యివ్వడం ఏమాత్రం సంప్రదాయం కాదు. ఇది ఏమాత్రం కూడా సరైనది కాదు. ఖచ్చితంగా ఈ రోజున, యీ రకమైన ఆలోచనవుంటే, కేంద్రప్రభుత్వం రాష్ట్రప్రభుత్వానికి కూడా షోకాజు నోటీసు ఇవ్వవలసి వుంటుంది. ఇది అనేక రకాలుగా వుంటాయి. అందువల్ల దయచేసి, షోకాజు నోటీసును వెంటనే ఉపసంహరించుకొని, తరువాత, ఏదైనా వుంటే, తగిన చర్య తీసుకోండి. షోకాజు నోటీసును ఉపసంహరించుకోవలసిందిగా కోరుచున్నాను. అలాగే, ప్రజాస్వామ్యం అని చెప్పేవారు షోకాజు నోటీసును ఉపసంహరించుకోవాలని కోరుచున్నాను.

శ్రీ టి. సత్యనారాయణమూర్తి:- ఇది కౌన్సిల్ తగాదా కాదు. బాధ్యతాయుతమైన అధికారికి సంబంధించింది. దానిమీద తీసుకున్న చర్య.

(ఇంటరప్షన్స్)

(కాంగ్రెస్‌పార్టీ శాసనసభ్యుల నుండి అభ్యంతరం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్లీజ్ టేక్ యువర్ సీట్స్....

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- సమయం అంతా వృధా అవుతోంది. నాకు చెప్పడానికి అవకాశం యివ్వండి సార్?....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్లీజ్ కూర్చోండి బాల్‌రెడ్డిగారు....

(కాంగ్రెస్‌పార్టీ సభ్యులు అందరూ లేచి మాట్లాడడానికి ప్రయత్నించారు)

(ఇంటరప్షన్స్)

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- ఇది ఏమి న్యాయం సార్. విత్‌డ్రా చేసుకోవాలి.

శ్రీ ఎన్. వరదరాజులురెడ్డి:- మీరే న్యాయం చెప్పండి సార్...

(కాంగ్రెస్‌పార్టీ సభ్యులు అందరూ పోడియం దగ్గరికి వచ్చి షోకాజు నోటీసును ఉపసంహరించుకోవాలి అని నినాదాలు చేయసాగారు.)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— కూర్చోండి ప్లీజ్...

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:— ఇద్దరు శాసనసభ్యులు తగాదా పడితే అసెంబ్లీని రద్దుచేస్తారా సార్?

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి:— ఎం.ఎల్.ఏ.లు అధికారులను కొడితే ఏమిచేస్తున్నారు అధ్యక్షా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— కూర్చోండి మీరు...

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:— దయచేసి, సభ్యులందరూ కూర్చోవాలని కోరుచున్నాను...

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:— మంత్రిగారు ఎస్.పి.ని కూడా కొట్టారు.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:— ఘంటాపధంగా చెపుతున్నాను. ప్రజాస్వామ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిపిన ఘనత తెలుగుదేశానికి దక్కుతుంది. కాదనడం లేదు. వరంగల్‌లో జరిగిన సంఘటన. ఇద్దరు సభ్యులతో గొడవ జరిగినంతమాత్రాన షోకాజు నోటీసు ఇవ్వ వలసిఇన కారణం ఏమిటి? అక్కడ ఎవరు అయితే కమీషనరుగా ఉన్నారో కార్పొరేషన్‌ను రద్దుచేసి ఆయనను స్పెషల్ ఆఫీసరును నియమించుకోవడానికి రాష్ట్రప్రభుత్వం ఆలోచన చేస్తూ వుందో అది మంచి పద్ధతికాదు. ఇప్పటికే, రాష్ట్రప్రభుత్వం, గౌరవ మునిసిపల్ పరిపాలనాశాఖామంత్రిగారు ఇచ్చిన షోకాజు నోటీసును విరమించుకోవాలని చెప్పుమనండి? ఈ గొడవ పోతుంది...

శ్రీ బి. సత్యనారాయణమూర్తి:— బాల్‌రెడ్డిగారు వరంగల్లు విషయానికి పరిమితం అయితే ఎట్లా? రాష్ట్ర సమస్యలున్నాయి.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:— అనేక సమస్యలున్నాయి. రాష్ట్రంలో దుర్భిక్షం వుంది. ఆత్మహత్యలు జరుగుతున్నాయి. వాటిమీద చర్చ జరగాలి. వెంటనే నోటీసును రద్దు చేసు కోవాలి.

శ్రీ బండారు సత్యనారాయణమూర్తి:— ఐ.ఎ.ఎస్. ఆఫీసర్, శ్రీ అరవింద్‌కుమార్‌పై జరిగిన దౌర్జన్యంపై...

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:— దౌర్జన్యం జరిగితే వారిమీద చర్య తీసుకోమనండి? దానికి కారణం ఏమిటో చెప్పండి?

(ఇంటరప్షన్స్)

మిస్టర డెప్యూటీ స్పీకర్:— ప్లీజ్ కూర్చోండి?..

శ్రీ టి. జీవన్‌రెడ్డి:— అధ్యక్షా,...

(ఇంటరప్షన్స్)

డా. కోడెల శివప్రసాదరావు:— బాధ్యత కలిగిన కమీషనరుగారు, ఇతర ప్రజా ప్రతినిధులు, కార్పొరేషన్ మేయరు అందరు వుండగా ఇద్దరు, ముగ్గురు, నలుగురు,

కొంతమంది కార్పొరేటర్స్ వుండగా, దౌర్జన్యం చేసి, ధ్వంసం చేశారు· వారిని మీరు సమర్థిస్తున్నారా అని అడుగుతున్నాను· దానిని కౌన్సిల్ ఖండించింది· దానికి సంబంధించి ఏక్షన్ తీసుకోకపోగా సమర్థిస్తున్నారా? దానికోసం షోకాజు నోటీసు ఇచ్చి ఏక్షన్ తీసుకున్నాము· ఆరోపణలకు సమాధానం చెప్పవలసిన అవసరం వుంది·

11·10 ఉ· (కాంగ్రెసుపార్టీకి చెందిన గౌరవసభ్యులు 'నోటీసు రద్దు చెయ్యాలి' అంటూ నినాదాలు ఇవ్వసాగారు.)

శ్రీ టి· జీవన్‌రెడ్డి:– స్థానిక సంస్థల హక్కులను ఉల్లంఘిస్తూ ప్రభుత్వం ఇచ్చిన నోటీసును వెంటనే రద్దుచెయ్యాలి·

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:– దయచేసి మీ స్థానాలకు వెళ్ళి కూర్చోండి·

శ్రీ డి·ఎస్· రెడ్యానాయక్:– అసెంబ్లీని కూడా రద్దు చేసేయండి· మండల ప్రెసిడెంట్, కార్యకర్తలు, ఎ·ఇ·లను·, డి·ఇ·లను రూమ్‌లో వేసి కొడుతుంటే ఏం చేస్తున్నారు? మీకూ తెలుసు· సిగ్గుపడాలి· వారి పార్టీవారు చేసే పనులకు సిగ్గు పడాలి· నోటీసును వెంటనే ఉపసంహరించుకోవాలి·

(ఈ దశలో కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌ· సభ్యుడు శ్రీ టి· జీవన్‌రెడ్డి, సాంఘిక సంక్షేమశాఖమంత్రి శ్రీ కడియం శ్రీహరిలవే తీవ్ర అంతరాయం)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:– దయచేసి మీ స్థానాలకు వెళ్ళి కూర్చోండి·

శ్రీ కె· ఆర్· సురేష్‌రెడ్డి:– మాకు అవకాశం ఇవ్వండి·

శ్రీ టి· జీవన్‌రెడ్డి:– మీరంటే మాకు గౌరవం ఉంది· మీరు చెపితే వింటాము· ఇది న్యాయమేనా చెప్పండి·

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:– కూర్చోండి· మీరు కూర్చుంటే కదా ఇచ్చేది?

(కాంగ్రెస్ పార్టీకిచెందిన గౌరవసభ్యులు తమ స్థానాలకు వెళ్ళారు·)

శ్రీ కడియం శ్రీహరి:– అధ్యక్షా, నాకు అవకాశం ఇవ్వండి·

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:– వద్దండి· కూర్చోండి·

శ్రీ కడియం శ్రీహరి:– నేను ఎవరినీ విమర్శించను· ఒక వాస్తవం చెబుతాను·

శ్రీ ఇ· ప్రతాపరెడ్డి:– అదే ప్రొవొకేటివ్· డోంట్ ప్రొవొకేట్·

శ్రీ కడియం శ్రీహరి:– అధ్యక్షా, వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ సర్వసభ్య సమావేశంలో దురదృష్టకరమైన సంఘటన జరిగింది· ఆ దురదృష్టకరమైన సంఘటన పట్ల వరంగల్ జిల్లాలో గల అన్ని రాజకీయ పక్షాలవారు తమ నిరసన తెలిపారు· కాంగ్రెస్‌పార్టీకి చెందిన గౌరవసభ్యులకు ఒక విజ్ఞప్తి·

(ఇంటరప్షన్స్)

అనాడు కౌన్సిల్లో జరిగిన సంఘటనల వల్ల వరంగల్ జిల్లా కాంగ్రెస్‌పార్టీ వారు కూడా ఖండించడం జరిగింది. విచారం తెలియచేశారు. ఆ విషయాన్ని రెడ్యానాయక్‌గారు, రంగారావుగారు గుర్తు చేసుకోవాలని కోరుతున్నాను. ఆనాడు పట్టణ కాంగ్రెస్‌పార్టీవారు.

(కాంగ్రెస్‌పార్టీనుండి అంతరాయం)

వరంగల్ పట్టణ కాంగ్రెస్‌పార్టీ ఖండించింది. కారకులయిన కాంగ్రెస్ కార్పొరేటర్స్‌మీద క్రమశిక్షణచర్య తీసుకుంటామని పత్రికా ప్రకటన ఇచ్చారు. కార్పొరేషన్ ఉద్యోగులు కార్పొరేటర్స్ చేసిన దౌర్జన్యానికి వ్యతిరేకంగా ఏడు రోజులు సమ్మెచేశారు. ఒక ఐ.ఎ.ఎస్. అధికారిమీద అతి దారుణంగా, సర్వసభ్య సమావేశంలో దాడికి దిగినప్పుడు, ఒక మేయర్–అబల ఏం చెయ్యలేని పరిస్థితిలో అర్ధాంతరంగా సభను వాయిదా వేసి, వెళ్ళి పోయారు. రంగారావుగారు కూడా తమ విచారం వ్యక్తం చేశారు. ఆ రకంగా జరిగిన దానికి ఈ రోజున రాజకీయం చెయ్యడానికి మాట్లాడుతున్నారు. ప్రజాస్వామ్యం పట్ల నమ్మకం ఉందని చెప్పుకునే కాంగ్రెస్‌పార్టీ, ప్రజాస్వామ్య వ్యవస్థపట్ల నమ్మకం ఉందనే కాంగ్రెస్‌పార్టీ, తమ పార్టీ సభ్యుల రౌడీయిజాన్ని, గూండాయిజాన్ని సమర్థిస్తే, ఒక ఐ.ఎ.ఎస్. అధికారిమీద దాడి చేయడానికి సమర్థిస్తూ మాట్లాడితే ఏం అనాలి? ఇది రెండు పార్టీల మధ్య జరిగిన వ్యవహారం కాదు. కాంగ్రెస్‌పార్టీకి, తెలుగుదేశం పార్టీకి మధ్య జరిగింది కాదు. కాంగ్రెస్‌పార్టీ కార్పొరేటర్స్, ఐ.ఎ.ఎస్. అధికారిమీద చేసినదాడి అది. దీనిని ప్రతి ఒక్కరు ఖండించారు. ఖండించవలసిన విషయం. అందుకు భిన్నంగా అవాస్తవాలను సభలో ప్రవేశపెట్టి ఈ రకంగా చేస్తున్నారు. మొత్తం విషయాలు తెలిసినవే. రంగారావుగారిని హృదయం మీద చెయ్యి వేసుకుని చెప్పమనండి. వారు తమ విచారం వ్యక్తం చెయ్యలేదని అంటే దేనికయినా మేము సిద్ధంగా ఉన్నాము. రంగారావుగారిని చెప్పమనండి.

(కాంగ్రెస్‌పార్టీ నుండి అంతరాయం)

రంగారావుగారూ మీ హృదయం మీద చెయ్యి వేసుకుని చెప్పండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, హౌస్‌ను మీరు నడుపుతున్నారా? ఆయన నడుపుతున్నారా? ఏమిటి ఈ తమాషా? శ్రీహరిగారు మాట్లాడడం జరిగింది. మా సి.ఎల్.పి. మీటింగ్ 12 ఫిబ్రవరిన జరిగింది. మేయర్ వచ్చారు. ఇప్పుడు రంగారావుగారు రెయిజ్‌చేశారు. మునిసిపల్ కమీషనర్ కోట్లాది రూపాయలు కార్పొరేషన్‌లో రిజల్యూషన్ పాస్ చెయ్యకుండా, అక్కడ నిర్ణయం చెయ్యకుండా వన్ స్పైడెడ్‌గా వేసిన దాని మీద చర్య తీవ్ర వివాదానికి దారితీసింది. మేయర్ అడ్వర్స్ చేసిన తరువాత తగవు అయింది. తగాదా ఎవరు చేశారో, వారిమీద చట్టప్రకారం చర్యలు తీసుకోండి. అంతే కాని కార్పొరేషన్‌నే రద్దు చేస్తారా? ప్రజలచేత ఎన్నుకోబడిన లోకల్ బాడీని రద్దు చేస్తామంటే ఎట్లా? మేయర్ మహిళ, అక్కడ నుండి ఎలెక్ట్ అయింది. ఇతర పార్టీల కౌన్సిలర్స్ ఎలెక్ట్ అయినారు. మొత్తం కార్పొరేషన్‌ను రద్దుచేస్తామంటే ఎట్లా? కోడెల శివప్రసాదరావుగారు మాట్లాడారు. వారి కార్పొరేషన్‌లో కూడా గొడవలు జరిగాయి. అడిషనల్ ఎస్.పి.ని చెయ్యి చేసుకున్నారు.

మంత్రిపదవిలో ఉండే అర్హత వారికి లేదు. ఎం.ఎల్.ఎ. వీరశివారెడ్డి ఆర్.డి.వో. మీద చెయ్యి చేసుకున్నారు. ఎం.ఎల్.ఏ.లు దొంగసారాను అమ్ముతున్నారని వారి పేర్లను ముఖ్యమంత్రిగారు సభలో పెట్టారు. వారిమీద ఏం చర్య తీసుకున్నారు? నంద్యాల ఎం.పి. దొంగసారా అమ్మారని లిస్టులో పెట్టారు. అసెంబ్లీని రద్దుచేస్తారా? మంత్రులు పోలీసు వారిని కొడుతుంటే, అసెంబ్లీని రద్దుచేస్తారా? ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నుకోబడిన వాటిని రద్దుచెయ్యడం ఎవరితరం కాదు? వెంటనే ఆ నోటీసును రద్దు చేయండి. లేకపోతే హౌస్‌ను నడవనివ్వము. లోకల్ బాడీలో గల వారి పట్ల ఈ విధంగా చెయ్యడం అన్యాయం. ఇది ప్రజా ప్రతినిధుల హక్కులను కాలరాయడమే అవుతుంది. ఇది తెలుగుదేశం ప్రభుత్వానికి సరైనది కాదు. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు హిట్లర్‌గా ప్రవర్తిస్తున్నారు. ఇది మరీ అన్యాయం. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు.

శ్రీ కె. సుబ్బరాజు:- ఇది వరంగల్ జిల్లా మునిసిపల్ కార్పొరేషన్‌కు సంబంధించినది. కౌన్సిల్‌లో ఒక ఘర్షణ జరిగింది. దానికి సంబంధించి యాక్షన్ తీసుకున్నామని అన్నారు. ఇది చాలా దురదృష్టకర సంఘటన. కౌన్సిల్‌లోని ఇద్దరు సభ్యులు ఒక ఉన్నతాధికారి మీద చెయ్యి చేసుకోవడం, ఘర్షణ పడడంవల్ల మొత్తం కౌన్సిల్‌నే రద్దు చేసే పద్ధతిలో నోటీసు ఇవ్వడం అప్రజాస్వామికం. ఒక ఐ.ఎ.ఎస్. అధికారి మీద దౌర్జన్యం చెయ్యడం దుర్మార్గం. అందులో ఏ రకంగా ఆలోచించే అవసరం లేదు. అటువంటి వ్యక్తుల మీద చర్య తీసుకోండి. అట్లా కాకుండా 10 లక్షల మంది ఎన్నుకున్న కౌన్సిల్‌ను రాజకీయపరంగా ఆలోచించి, రద్దుచేసే విధానం సరైంది కాదు. దీనివల్ల స్థానిక సంస్థలు నిర్వీర్యం అవుతాయి. ఈ రకంగా వాటిమీద పెత్తనం చెలాయించే పద్ధతిలో ప్రభుత్వం చేసే చర్యలు సరైనవి కావు. వరంగల్‌కు సంబంధించి ఇచ్చిన నోటీసును వెంటనే రద్దు చెయ్యండి. అప్పుడే ప్రజాస్వామ్యాన్ని కాపాడినట్లు అవుతుంది. ఆ రకంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ నిహెచ్. రాజిరెడ్డి:- అధ్యక్షా, ఇది చాలా బాధాకరమైన విషయం. వరంగల్ జిల్లా..

(అధికారపార్టీనుండి అంతరాయం)

ఈ కార్పొరేషన్‌లో జరిగిన గొడవ, జరిగిన సంఘటనల మీద అన్ని రాజకీయ పార్టీలు చాలా తీవ్రంగా స్పందించడం, ఖండించడం జరిగింది.

11.20 ఉ. | ఆ రోజు కూడ జడ్.పి.లో కాని ప్రధానంగా డి.డి.ఆర్.సి.లో కాని అందరమూ చర్చించాము. ఐ.పి.ఎస్. అధికారి కూడ అక్కడున్నారు.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్లీజ్ టేక్ యువర్ సీట్స్. మీరు చెప్పండి.

శ్రీ నిహెచ్. రాజిరెడ్డి:- అరవింద్ కుమార్‌గారు ఆ సమావేశంలో పాల్గొన్నారు. అధికారులప్పైన జరిగిన దాడి విషయంలో ఇప్పుడు గౌరవ మంత్రిగారు చెప్పినట్లు

కాంగ్రెస్‌పార్టీతోసహా అందరమూ ఖండించాము. ఖండిస్తూ డి.డి.ఆర్.సి.లో తీర్మానం చేశాము. ఎవరైతే అధికారులమీద దాడిచేసిన వ్యక్తులున్నారో వారిమీద చట్టపరంగా క్రిమినల్ కేసులు పెట్టి ఆ ఇద్దరి కార్పొరేటర్స్ మీద తగిన విధంగా చర్యలు తీసుకోవాలని గవర్నమెంట్‌ని కోరుతూ తీర్మానం చేశాము. అయితే ఆ విధమైన తీర్మానం చేసి అందరమూ ఖండించి ఇటువంటిది జరగకూడదని అన్నిపార్టీలు కలసి నిర్ణయం చేసాయి. ఆ ఇద్దరినీ జైలుకు పంపే విషయం కాని, క్రిమినల్ కేసు పెట్టే విషయం కాని అందరమూ ఖండించాము. ప్రతిరోజు మనం గ్రామపంచాయతీ నుంచి రాష్ట్ర శాసనసభ వరకు ప్రజా స్వామ్యం కాపాడాలి, అధికారులను పునరుద్ధరించాలి అని ఆందోళన చేస్తున్నాము. అక్కడ మంత్రిగారు చెప్పారు. ఇక్కడ మీరు చెప్పారు. కాని రీసెంట్‌గా టోటల్‌గా వారు ఇద్దరు చేసిన చర్యలను ఖండించిన పార్టీలున్నాయి. సి.పి.ఐ. సి.పి.ఎమ్. టి.డి.పి. వారున్నారు. కార్పొరేటర్స్ అందరూ ఖండించారు. ఖండించిన కాంగ్రెస్ కార్పొరేటర్స్ కూడ ఉన్నారు. వారిద్దరి మీద చర్య తీసుకోమని తీర్మానం చేసిన దానికి భిన్నంగా ఇవ్వాళ కౌన్సిల్‌ని ఎందుకు రద్దు చేయకూడదని, చెప్పండని షోకాజ్ నోటీసుని పంపించిన విధానాన్ని వ్యతిరేకిస్తూ, అత్యవసరంగా మునిసిపల్ కార్పొరేషన్ సమావేశం జరిపి ఎవరు బాధ్యులో వారిపైన చర్య తీసుకోండి. కాని ప్రజాస్వామ్యంగా ఎన్నికైన, దాడిని ఖండించిన, మమ్ములను అందరినీ రద్దు చేయడం ప్రజాస్వామ్యం కాదు. కనుక జి.ఓ. ఇచ్చిన దానిని రద్దు చేసుకోవాలని కోరుతూ ఏకగ్రీవంగా తీర్మానంచేసింది. డి.డి.ఆర్.సి.లో ఖండించాము. కార్పొరేషన్ ఖండించింది. జడ్.పి. ఖండించింది. ప్రభుత్వం పంపిన షోకాజ్ నోటీసును రద్దు చేయాలని కోరుతున్నాము.

శ్రీ పి. అశోక్‌గజపతిరాజు:- అధ్యక్షా, తమరు మా అందరి హక్కులను కాపాడే పెద్దలు. జీరో అవర్ మెన్షన్. స్పీకర్‌గారి రూలింగ్స్, హౌస్‌లో ఏమి జరుగుతోంది చూస్తుంటే నాకు ఆశ్చర్యం కలుగుతోంది. అధ్యక్షా, ఏదయినా సమాధానం ఎవరికైనా ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధం.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- వేరే పార్టీ సభ్యుల అభిప్రాయాలు కూడ వినండి.

(శ్రీ పి. ఇంద్రారెడ్డి నుండి అంతరాయం)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- ఇంద్రారెడ్డి రన్నింగ్ కామెంటరీ అవసరం లేదు.

శ్రీ పి. అశోక్‌గజపతిరాజు:- ఆ సభ్యుడు రన్నింగ్ కామెంటరీ చేస్తున్నారు. ఎంత వరకు వెళ్ళిపోతుందంటే ఒక పార్టీ ఇక్కడ ఫ్లోర్ పైన వస్తే ఈ హౌస్‌కూడా వరంగల్ మునిసిపాలిటీ అవుతుందేమోనని నాలాంటి వారి భయం. అధ్యక్షా, తమరి సెక్రటరీని తమరి కళ్ళముందు ఎవరైనా బాదితే అది ప్రజాస్వామ్యం అవుతుందా? ప్రజాస్వామ్యానికి దౌర్జన్యానికి డెమోక్రసీకి మాబోక్రసీకి చాలా తేడా ఉంది. నాగరిక ప్రపంచంలో మనం అందరమూ సమాజంలో ముందుకు వెళ్ళడానికి ప్రయత్నం చేస్తుంటే ఇలాంటి ప్రవర్తన ఏమిటి? అసలు తమరి రూలింగ్స్‌ను పాటించకుండా ఒక సభ్యుడు చెప్పింది రెండవ సభ్యుడు చెప్పి మరి కొన్ని నిందలు వేసి, మూడవ సభ్యుడు అదే చెప్పి కొన్ని నిందలు వేసి ఎక్కడకు

దారి తీస్తున్నది. తమరు జీరో అవర్ నడపాలనుకుంటే తమరి రూలింగ్ ప్రకారం నడపండి. లేకపోతే స్పాపిత్ అధ్యక్షా. అంతకంటే మనం చేసేది ఏమీ లేదు.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— జీరో అవర్‌లో ఏమిటండీ? నో ఫర్దర్ డిస్కషన్. 304 క్రింద నోటీసు ఇవ్వండి.

శ్రీ ఎమ్. ఆంజనేయులు:— అధ్యక్షా, మంత్రిగారు చెప్పారు. మీరు కంటిన్యూ చేస్తున్నారా, లేదా?

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— మిస్టర్ దేముడు జీరో అవర్ మాట్లాడండి.

(అంతరాయం)

మీరంతా కూర్చోకపోతే జీరో అవర్ సస్పెండ్ చేస్తాను. ఐ విల్ గో ఫర్ బడ్జెట్. ఇప్పటికే చాలా సేపయింది. బడ్జెట్‌మీద మాట్లాడండి. జీరో అవర్‌లో సేమ్ ఇష్యూమీద ఎలా మాట్లాడతారు?

శ్రీ కి. దేముడు:— హౌస్ ఆర్డర్‌లో లేదు సర్. ఎలా మాట్లాడాలి.

శ్రీ ఎన్. వరదరాజులురెడ్డి:— నోటీసు విత్‌డ్రా చేసుకునేంత వరకు హౌస్ జరిగేది లేదు.

(కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు తమ తమ సీట్లను వదిలి ముందుకు వచ్చి నోటీస్ విత్‌డ్రా చేసుకోవాలని డిమాండ్ చేయసాగారు.)

శ్రీ బి. జీవన్‌రెడ్డి:— ఎవరో ఒక సభ్యుడు అల్లరిచేస్తే అసెంబ్లీని కూడా రద్దు చేస్తారా? మా సమస్యకు పరిష్కారం కావాలి. సంబంధించిన కార్పొరేటర్లమీన చర్య తీసుకోండి. అంతేకాని మొత్తం రద్దుచేస్తారా?

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— బడ్జెటుమీద రఘేంద్రారెడ్డిగారు మాట్లాడతారు. అందరూ కూర్చోండి.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:— నోటీసు విత్‌డ్రా చేసుకోమని గవర్నమెంట్‌కి చెప్పండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— ఐ వోంట్ అడ్వయిజ్ ది గవర్నమెంట్. టేక్ యువర్ సీట్స్. అరగంట అయిపోయింది. కూర్చోండి.

శ్రీ బి. సత్యనారాయణమూర్తి:– అధ్యక్షా, కౌన్సిల్‌లో గలాటా జరిగింది. గలాటా చేసిన విషయంలో కాంగ్రెస్ పార్టీవారు ఒప్పుకున్నారు.

(అంతరాయం)

కౌన్సిల్‌లో ఒక అధికారిన్నైన ఇద్దరు కౌన్సిలర్స్ దౌర్జన్యం చేసిన విషయం కాంగ్రెస్‌వారు అంగీకరించారు. అది. ప్రెస్‌లో ఉంది. తమకు పంపుతాను. కౌన్సిల్‌ను సక్రమంగా నిర్వహించవలసింది మేయర్. ఆ మేయర్ అక్కడ ఉండగానే కౌన్సిలర్స్ దౌర్జన్యం చేశారు. ఏదయితే జరిగిందో దాన్నైన స్పష్టంగా తప్పు ఉంది. కౌన్సిల్‌ను సక్రమంగా నడపవలసిన బాధ్యత మేయర్‌ది. గలాటా జరిగింది. అధికారిన్నైన దౌర్జన్యం చేశారు. కనుక షోకాజ్ నోటీసు ఇచ్చాము. ఆ షోకాజ్ నోటీసుకు రిప్లయ్ వచ్చిన తరువాత ఆ కౌన్సిల్ ఏదయితే రిపోర్టు ఇస్తుందో. దాని ప్రకారం యాక్షన్ చేస్తాము.

11.30 ఉ. మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ప్లీజ్ కూర్చోండి..

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:– వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌ను రద్దుచేస్తూ మంత్రిగారు జారీచేసిన షోకాజ్ నోటీసును రద్దు చేసుకోవాలి.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:– ఆడపడుచులకు అన్యాయం జరుగుతున్నది....

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:– షోకాజ్ నోటీసును ఉపసంహరించుకోవాలి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:– మున్సిపల్ శాఖమంత్రి రాజీనామా చేయాలి.

(కాంగ్రెస్‌పార్టీకి చెందిన గౌ. శాసనసభ్యులంతా మున్సిపల్ శాఖమంత్రి రాజీనామా చేయాలని నినాదాలు చేసారు.)

శ్రీ ఇ. దయాకర్‌రావు(వర్ధన్నపేట):– కాంగ్రెస్ కార్పొరేటర్ల గూండాయిజం నశించాలి.

శ్రీ డి. రమేష్‌కుమార్:– గూండాయిజం నశించాలి...

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి:– 110 మంది ఎం.ఎల్.ఏ.లు సారా అమ్ముకొంటున్నారు..

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అది మీకు ఎందుకంటే. మీరు కూర్చోండి.

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి:– మీరు డైరెక్షన్ ఇవ్వండి సార్.

శ్రీ కడియం శ్రీహరి:– సార్, మున్సిపల్ కార్పొరేషన్‌లో జరిగిన సంఘటనను అందరూ ఖండించారు. కాంగ్రెస్ పార్టీవారు కూడ అక్కడ గొడవకు ఎవరు కారకులో వారిమీద చర్య తీసుకోవాలని కూడ ఒప్పుకొన్నారు...

(కాంగ్రెస్‌పార్టీ సభ్యులు ఇంకా "ప్రభుత్వం జారీచేసిన షోకాజ్ నోటీసు ఉపసంహరించుకోవాలంటూ నినాదాలిస్తూనే ఉన్నారు.)

కాంగ్రెస్‌పార్టీ వాళ్ళు కూడ ఒప్పుకొన్నారు. గొడవలకు కారకులైన వారిమీద చర్య తీసుకోవడానికి. కార్పొరేటర్స్‌పైన లీగల్ యాక్షన్ తీసుకోవడానికి ప్రాబ్లమ్ ఏదీ లేదు...

(అంతరాయం)

శ్రీ టి. జీవనరెడ్డి:- సార్, సభను తప్పుదోవ పట్టిస్తున్నారు...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నా పర్మిషన్ లేకుండా ఏదీ రికార్డులోనికి పోదండి.

(కాంగ్రెస్‌పార్టీకి చెందిన గౌ. సభ్యులు ఇంకా షోకాజ్ నోటీసును ఉపసంహరించుకోవాలని నినాదాలివ్వసాగారు.)

(గౌ. సభాపతి అధ్యక్ష స్థానం వహించారు).

శ్రీ డి.ఎస్ రెడ్యానాయక్:- వరంగల్ మున్సిపల్ కార్పొరేషనును రద్దువేస్తూ ఇచ్చిన షోకాజ్ నోటీసును ఉపసంహరించుకోవాలి ...

Mr. Speaker:- I will request all of you to take your seats.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- మీరైన న్యాయం చెప్పండి సార్. స్థానిక సంస్థలను ఈ విధంగా రద్దువేయడం ఎంతవరకు సమంజసం?...

Mr. Speaker:- Please take your seats. You have already taken lot of time. This is Zero Hour. You cannot discuss like that. You give notice and come in another form. I will allow you. You choose another democratic method, but do not stall the proceedings of the House. I am not allowing any discussion. Please resume your seat.

(కాంగ్రెస్‌పార్టీకి చెందిన గౌ. సభ్యులు తమ, తమ స్థానాలవద్దకు వెళ్ళి కూర్చొన్నారు.)

You have to co-operate with the Chair. What is this? I am not allowing anybody to stall the proceedings. It is not correct. I do not allow any discussion. If you want to discuss, you give notice and come in another form.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- సార్, నాకు మైక్ ఇవ్వండి.

Mr. Speaker:- Yes, provided you will not debate on the topic.

శ్రీ ఇ. దయాకరరావు:- సార్, వాళ్ళకు ఇందాక అవకాశం ఇచ్చారు. మాకు కూడ ఇవ్వండి.

Mr. Speaker:- There is no more discussion on this. What is this?

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- సార్, నాకు మైక్ ఇవ్వండి.

Mr. Speaker:- I am not allowing anything.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- సార్, ఒక నిమిషంలో అయిపోతుంది. ఉపసంహరించుకొంటే.

Mr. Speaker:- What is this ? I am not here to give directions. Government is not supposed to yield to your each and every demand. You have no business to stall the proceedings of the House. It is not correct. I will not allow anybody to stall the proceedings of the House. If you want to discuss, you please come in another form. I will certainly post it.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- సార్, మైక్ ఇవ్వండి.

Mr. Speaker:- I very humbly request you not to stall the proceedings of the House. You please come in another form. I will allow you.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- దానిగురించే మైక్ ఇవ్వండి సార్.

Mr. Speaker:- I do not allow any discussion.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- సార్, నాకు మైక్ ఇవ్వండి.

Mr. Speaker:- You ask mike for something and say some other thing. So, I do not allow. This is Zero Hour. We have to follow certain procedures. If you want to discuss, you come in another form. I will give you a date, On which you can discuss all these things. I will ask the Government reply.

Sri Kanna Lakshminarayana: - Sir, they will not reply.

Mr. Speaker:- It is my job. I have my own methods. I will see that they will answer your points.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- యాక్షన్‌కు భయపడేది లేదు. యాక్షన్ తీసుకోండి.

(తిరిగి కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌ. సభ్యులు వెల్‌లోకి వచ్చారు.)

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- అసెంబ్లీలో ఇద్దరు సభ్యులు గొడవపడితే, అసెంబ్లీనే రద్దు చేస్తారా చెప్పండి సార్...

Mr. Speaker:- I do not allow any discussion please. Kindly resume your seats.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- అసెంబ్లీనే రద్దుచేస్తారా చెప్పండి. షోకాజ్ నోటీసును ఉపసంహరించుకోమనండి. ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన మున్సిపల్ కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేయడం మంచిది కాదు

Mr. Speaker:- This is Zero Hour. We have certain procedures. Please resume your seats.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- కార్పొరేటర్స్ మీద చర్య తీసుకోకుండా, అంతేగాని, మొత్తం కార్పొరేషన్ కౌన్సిల్‌నే రద్దుచేయడం న్యాయం కాదు సార్. దయచేసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయకండి.

శ్రీ పి. అశోక్‌గజపతిరాజు:- స్పీకర్ సార్.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులనుండి అంతరాయం)

Mr. Speaker:- I do not allow at any cost. This is Zero Hour. If you resort to your own methods. I have also to resort to my own method. It is not correct. Please resume your seats. (Addressing the Legislative Affairs Minister) Are you ready to move the motion.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, this is not democracy. I am ready, if you would direct me.

(కాంగ్రెస్‌పార్టీ గౌ.సభ్యులు ఇంకా షోకాజ్ నోటీసును రద్దుచేయాలంటూ నినాదాలిస్తూనే ఉన్నారు.)

11.40 ఉ.

Mr. Speaker:- I know the pont. That is why there is a method to discuss the issue.

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్:- ఇది చాలా దారుణం. ప్రజాస్వామ్యం ఖూనీ. అధ్యక్షా అవకాశం ఇవ్వండి.

Mr. Speaker:- Not now. I cannot deviate from te proceedings.

శ్రీ [illegible] ఎస్. రెడ్యానాయక్:- తమరు ప్రజాస్వామ్యాన్ని రక్షించండి. స్థానిక [illegible] లను కాపాడండి. మీరంటే మాకు చాలా గౌరవం ఉంది. షోకాజ్ నోటీసును [illegible] వలసిందిగా చెప్పండి.

Mr. Speake:- Yes, you have demanded more than enough. I don't allow any debate.

(కాంగ్రెస్‌పార్టీ సభ్యులు షోకాజ్ నోటీసును వెంటనే విత్‌డ్రా చేసుకోవాలి" అని నినాదాలు యివ్వసాగారు.)

Mr. Speaker:- I am sorry, this is not good on your part. During zero hour I do not allow any discussion. You can give notice which I will admit for discussion.

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి:- అధ్యక్షా, మీరు మా హక్కులను కాపాడాలి. వరంగల్ కార్పొరేషన్‌ను రద్దుచేయాలనే ఆలోచనతోనే ఆ షోకాజ్ నోటీసు యిచ్చారు.

Mr. Speaker:- Please resume your seats. Please give notice , I will allow it.

(కాంగ్రెస్‌పార్టీ సభ్యులనుండి తీవ్ర అంతరాయం)

Mr. Speaker:- You cannot demand like that. You have demanded. That is O.K., but you do not get answer to it.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు 'షోకాజ్ నోటీసును విత్‌డ్రా చేయాలి' అని నినాదాలు చెయ్యసాగారు.)

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి:- ఇద్దరు కార్పొరేటర్స్ తప్పు చేసినంతమాత్రాన కార్పొరేషన్‌ను ఎలా రద్దు చేస్తారు?

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:- Minister for Legislative Affairs! please move the motion for suspension.

## ప్రభుత్వ ప్రతిపాదన
## కొంతమంది కాంగ్రెస్‌సభ్యుల సస్పెన్షన్ గురించి.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, I beg to move:

"That under Rule 300(1) of Rules of Procedure and Conduct of Business in the A.P. Legislative Assembly, the following Members be suspended from the services of House for one day:

1) Sri P. Janardhan Reddy
2) Sri J.C. Diwakar Reddy
3) Sri Gade Venkat Reddy
4) Sri Kanna Lakshminarayana

5) Sri K. Rambhupal Reddy
6) Sri D.S. Redya Naik
7) Smt. K. Jyothi Devi
8) Sri T. Jeevan Reddy
9) Sri M. Narayan Reddy
10) Sri E. Pratap Reddy
11) Dr. P.V. Ranga Rao
12. Sri S. Sambaiah
13) Sri M. Sikhamani
14) Srri R. Venkat Reddy
15) Sri Y.S. Vivekananda Reddy
16) Sri K. Yanadi Reddy
17) Sri N. Varadarajulu Reddy
18) Sri P. Indra Reddy
19) Sri D. Rajasekhar
20) Sri G. Muddukrishnama Naidu
21) Sri H. Appaiah Dora
22) Sri M. Narasimhulu
23) Sri K. Prakash Reddy

Mr. Speaker:- Motion moved. The question is:

"That under Rule 300(1) of Rules of Procedurre and Conduct of Business in the A.P. Legislative Assembly, the following Members be suspended from the services of House for one day:

1) Sri P. Janardhan Reddy
2) Sri J.C. Diwakar Reddy
3) Sri Gade Venkat Reddy
4) Sri Kanna Lakshminarayana
5) Sri K. Rambhupal Reddy
6) Sri D.S. Redya Naik
7) Smt. K. Jyothi Devi
8) Sri T. Jeevan Reddy
9) Sri M. Narayan Reddy
10) Sri E. Pratap Reddy
11) Dr. P.V. Ranga Rao
12) Sri S. Sambaiah

13) Sri M. Sikhamani
14) Sri R. Venkat Reddy
15) Sri Y.S. Vivekananda Reddy
16) Sri K. Yanadi Reddy
17) Sri N. Varada Rajulu Reddy
18) Sri P. Indra Reddy
19) Sri D. Rajasekhar
20) Sri G. Muddukrishnama Naidu
21) Sri H. Appaiah Dora
22) Sri M. Narasimhulu
23) Sri K. Prakash Reddy

(Pause)

The motion was adopted and the Members were suspended from the services of House for one day.

Mr. Speaker:- You are under suspension, please leave the House. I will not allow you to stall the proceedings.

(Congress members continued to remain in the well of the House).

Call the marshals. I request the suspended members to leave the House.

(As the suspended members persisted to stay in the House. Marshals entered and cleared the suspended Members from the House.)

Mr. Speaker:- I wanted to tell the Floor Leaders and Members of the House that there are certain methods which you have to follow during zero hour. The members will not get answer for the mentions made during zero hour. There are other democratic methods which you can resort to.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు:- నేను ప్రొటెస్ట్ చేస్తాను.

మిస్టర్ స్పీకర్:- మీ ప్రొటెస్ట్ ఏమిటి?

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు:- అధ్యక్షా, ఇది కాంగ్రెస్ పార్టీ వారి ప్రవర్తనను బలపరచడం కాదు. జీరో అవర్‌లో మేము రెయిజ్ చేయడం, వారు నోట్ చేసుకోవడం జరుగుతుంది. సమాధానం చెబితే చెబుతారు. లేకపోతే లేదు. యిట్ ఈజ్ లెఫ్ట్ టు దెం. ఇన్‌విస్ట్ చేసేది లేదు. వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్‌ను రద్దు చేయాలనే నోటీసు యిచ్చే పద్ధతి మాకు కూడా బాగా కనపడలేదు. అక్కడ కూడా ఖండించాము. సి.పి.ఐ. సి.పి.ఎం. కాంగ్రెస్ వారలం, కమిషనర్‌పై జరిగిన దాడి విషయంలో అందరం ఖండించాలి. అందులో ఎక్సెప్షన్ ఏమీ లేదు. కానీ ఈ సంఘటనను ఆధారంగా తీసుకొని ఎన్నికయిన బాడీని రద్దుచేసేందుకుగాను యిచ్చిన నోటీసును విత్‌డ్రా చేసుకోవడానికి గవర్నమెంట్‌కు అవకాశం ఉంది. ఇది అన్‌డెమోక్రాటిక్‌గా కనబడుతున్నందున విత్‌డ్రా చేసుకోవలసిందిగా కోరుతున్నాము. వారి ప్రవర్తన గురించి కాకుండా, నోటీసుకు సంబంధించినంతవరకు విత్‌డ్రా చేసుకోవలసిందిగా డిమాండ్ చేస్తూ, ప్రొటెస్ట్ చేస్తూ వాకౌట్ చేస్తున్నాము.

(సి.పి.ఐ. పార్టీ సభ్యులంతా సభనుండి వాకౌట్ చేశారు.)

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ఇదంతా ఎట్లా ఉందంటే 'ఎలకలు పడ్డాయని ఇల్లు తగల బెట్టినట్లుగా' ఉంది. ఇద్దరు కార్పొరేటర్లు అధికారిని కొట్టారని కార్పొరేషన్‌ను ఎలా రద్దు చేస్తారు ? ఇద్దరు శాసనసభ్యులు అధికారిని కొడితే శాసనసభ రద్దవుతుందా? నాకు తెలియక అడుగుతాను. ఆ విధంగా ప్రవర్తించిన వారిపైన కఠినంగా క్రిమినల్ చర్యలు తీసుకోండి.

మిస్టర్ స్పీకర్:- మీరు తెలిసే అడుగుతున్నారు.

11.50 ఉ. శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- కాదండీ. తమర్ని అడుగుతున్నాం. అసలు ప్రజాస్వామ్యం అనేదాంట్లో చట్టరీత్యా చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వానికి అన్ని హక్కులున్నాయి. ప్రభుత్వం వారిని కఠినంగా శిక్షించవచ్చు. వాళ్ళపైన కేసు పెడితే, వారు అరెస్టు అవుతారు. జైలుకు పోతారు. 15 రోజులు కౌన్సిల్ మీటింగ్స్‌కు హాజరు కాకపోతే, వారి సభ్యత్వమే ఊడిపోతుంది. దానిని వదిలిపెట్టి ఏకంగా మున్సిపల్ కౌన్సిల్‌నే రద్దు చేయడం అన్నది ఎక్కడకు దారి తీస్తుందో మీరే చెప్పండి. రేపొద్దున ఇక్కడ అసెంబ్లీలో ఇద్దరు దౌర్జన్యం చేస్తే, కేంద్రప్రభుత్వం అసెంబ్లీని రద్దు చేస్తే ఊరుకొంటారా సార్? కాబట్టి ఈ విధానం పట్ల మేము తీవ్ర నిరసన తెలియచేస్తున్నాం. ఈ ప్రభుత్వం అనుసరిస్తున్న అప్రజాస్వామిక పద్ధతిని ఇప్పటికైనా ఉపసంహరించుకొని, వాళ్ళపైన కఠినంగా చర్య తీసుకోవాలని కోరుతూ, షోకాజ్ నోటీసు జారీ చేసినందుకు నిరసన తెలుపుతూ కూర్చొంటున్నాను.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- సార్, వరంగల్ మున్సిపల్ కౌన్సిల్ ఛైర్మన్‌గా ఒక మహిళ ఉంది. కాబట్టి మహిళగా నేను స్పందించవలసిన అవసరం ఉంది. అక్కడ జరిగిన సంఘటన గురించి మేమందరం బాధపడుతున్నాం . గొడవకు కారకులైన వారిమీద

యాక్షన్ తీసుకోవడం సమంజసమైన చర్య. స్పీకర్ సార్, గతంలో కూడ అనేక జిల్లా అభివృద్ధి సమీక్షా సమావేశాలలో ఎం.ఎల్.ఏ.లు కొట్టుకోవడం, మినిస్టర్స్ మీద యటాక్ చేయడం జరిగింది. దానికి బాధ్యులైన ఇన్‌ఛార్జి మినిస్టర్స్‌ను ఎవరినైనా ఎప్పుడైన ఈ ప్రభుత్వం తీసివేసిందా? వరంగల్‌లో జరిగిన సంఘటన చిన్న విషయం కాదు. బాధ్యులపైన యాక్షన్ తీసుకోవలసిందే. అంతేగాని అసలు కార్పొరేషన్‌నే రద్దు చేస్తామని అనడం అన్యాయమైన విషయం. ఇది ప్రజాస్వామ్యానికి పూర్తి విరుద్ధం. ఆ విధంగా ఈ ప్రభుత్వం వ్యవహరించినందుకుగాను మా పార్టీ తరపున నిరసన తెలుపుతూ, వాకౌట్ చేస్తున్నాను.

(శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి సభనుండి వాకౌట్ చేశారు.)

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, ఒక అధికారిపైన చేయిచేసుకొని, దౌర్జన్యం, గూండాయిజం చేసిన వారిపైన తప్పకుండా తీవ్రమైన క్రిమినల్ కేసులు పెట్టి, విచారణ జరిపించి చర్య తీసుకోండి. అటువంటి ప్రయత్నం చేయాలే కాని, మీరు ఆ కార్పొరేషన్‌ను ఎందుకు రద్దు చేయకూడదంటూ షోకాజ్ నోటీసు జారీ చేయడం సమంజసం కాదని చెపుతూ, ప్రభుత్వం ఆ షోకాజ్ నోటీసును విరమించుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను.

**Sri P. Ashok Gajapathi Raju:-** Sir, I am not going into any issue.

సార్, తమరు పోయిన సెషన్‌లో ఒక రూలింగ్ ఇచ్చారు. గౌరవ సభ్యులతో సహా ఫ్లోర్ లీడర్స్‌తోసహా అందరూ పాటించాలని మీరు జీరో అవర్ గురించి ఒక రూలింగ్ ఇచ్చారు. ఇప్పుడు జరుగుతున్నదేమి ప్రక్కన పెట్టేస్ గౌరవ సభ్యులు చెప్పిన దానిని ఇంకొక సభ్యులు చెప్పి, క్లారిఫికేషన్ చేయడం it becomes very difficult to run the House. My submission to the Chair is to convene a meeting with all the Floor Leaders either to abide by the Ruling or you can dispense with the Zero Hour. Otherwise it is becoming zero day. In the name of democracy, the democracy has become a mockery which is an unfortunate thing. నాకు వచ్చిన ప్రాబ్లమ్ అది.

**Mr. Speaker:-** You are hundred per cent correct. If anybody comes in the way, then I will take necessary action under the system.

## జీరో అవర్
## (కొనసాగింపు)

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:- సార్, హైదరాబాద్‌లో 102 కల్లు కాంపౌండ్స్ ఉన్నాయి. గవర్నమెంట్ పాలసీ ప్రకారం 80 శాతం కల్లు గీసేవాళ్లు సొసైటీలో సభ్యులుగా ఉండాలి. 20 శాతం ఆ కల్లు తెచ్చేవారు కాని, అమ్మేవారు కాని ఉండాలి. కల్లు గీసేవారందరికీ అసోసియేటెడ్ సభ్యత్వం ఇస్తామని చెప్పి మీరు పాలసీలో పెట్టుకున్నారు. అసలు అది

ఎక్కడా ఇంప్లిమెంట్ కావడం లేదు. హైదరాబాద్‌లో అన్నీ బోగస్ సొసైటీలు నడుస్తున్నాయి. అసలు కల్తీ కల్లు అమ్మేవారిని పట్టుకోవడానికి ప్రభుత్వం ముందుకు రావడం లేదు. ఈ సర్కారు దానిని ఉదాసీనంగా చూస్తున్నది. ఈ 102 సొసైటీల్లో 1500 మంది కార్మికులు పనిచేస్తున్నారు. అందులో సగం ఎస్.సి., ఎస్.టి.లు గీసే వాళ్ళు, దాదాపు 3వేల మంది అయా గ్రామాల్లోని చెట్లుకాడనే ఉన్నారు. వాళ్ళకు చేదు. వాళ్ళకు లేదు సభ్యత్వం. సొసైటీ పేరుమీద మళ్ళీ సబ్-కాంట్రాక్టు తీసుకొని వాళ్ళ సొసైటీలను నడుపుతున్నారు.

మలక్‌పేటలోని సొసైటీ ఫలానా వాళ్ళకు సభ్యత్వం ఇవ్వాలని, తీర్మానం పాస్ చేస్తే, ఆ సబ్ కంట్రాక్టు తీసుకున్న వాళ్ళు వాళ్ళకు బయటకు వెళ్ళగొడుతున్నారు. ఇట్లా ఉంది మన రాజ్యం. అదే కాదు. ఒక కార్మికుడు కల్లు కాంపౌండ్ ప్రక్కన ఒక గుడిసె వేసుకొని ఉంటూంటే, ఆయన్ని దంపేసి దానిని స్వాధీనం చేసుకోవాలని గుడిసెను తగుల బెట్టారు. ఈ రోజు వరకు కేసు పెట్టలేదు. కావాలంటే ఈ ఫొటోలు చూడండి..

(ఫొటోలు గౌ. సభాపతికి అందచేసారు).

అట్లాగే, లంగర్‌హౌజ్‌లో ఒకతను కల్తీ కల్లు త్రాగి చచ్చాడు. మరి కేసు ఎందుకు పెట్టలేదని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఆ సొసైటీని ఎందుకు రద్దు చేయలేదని అడుగుతున్నాను. అదే గ్రామాల్లో అయితే చిన్న సొసైటీలను కూడ రద్దు చేస్తున్నారు. మూడవది, నేను లేబర్ మినిస్టర్‌గారిని స్వయంగా కలిసి చెప్పాను. తప్పకుండా కమీషనర్‌కి చెప్తానన్నారు. కాని ఇంతవరకు ఏ విధమైన చర్య తీసుకోలేదు. కలెక్టర్ ఆఫీసు ముందు ధర్నా చేశారు. మొత్తం రాస్తా రోకో చేసినా, కల్తీ కల్లు యధావిధిగానే అమ్ముతున్నారు. విచిత్రం ఏమిటంటే ఏ ఊరి నుండి అయితే కల్లు వస్తుందో అక్కడి నుండ రావడానికి ట్రాన్స్‌పోర్టు రశీదు ఉండదు, పర్మిట్ ఉండదు. గతంలో ఇవన్నీ ఉండటం వల్ల కల్తీ కల్లు వచ్చేది కాదు. ఇప్పుడు అసలు కల్లు ఉన్నా లేకపోయినా, నీళ్ళు అవి ఇవి కలిపి తీసుకొని వచ్చే పద్ధతులున్నాయి. ఆ విధంగా కృత్రిమ కల్లు తయారవుతున్నది. ఇప్పుడు ఇద్దరు వర్కర్స్ ఆత్మహత్య చేసుకొని చనిపోయారు. లేబర్ డిపార్టుమెంట్ పట్టించుకోవడం లేదు. అసలు ప్రభుత్వం ప్రకటించిన పాలసీని ఇంప్లిమెంట్ చేస్తుందా లేదా చెప్పమనండి. ఈ విధంగా కనుక మీరుపోతే ప్రజల ప్రాణాలను నాశనం చేయడానికే ఈ ప్రభుత్వం పనికి వస్తుంది తప్ప, ఇంకొక విధంగా కాదు. ఈ విషయంలో ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే లేబర్ మినిస్టర్ వారిని పిలిపించి చర్చలు జరిపి, వాళ్ళ సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నాను.

శ్రీ పి. అశోక్‌గజపతిరాజు:- గౌరవసభ్యులు చెప్పిన దానిని నోట్ చేసుకొన్నాను. I will bring it to the notice of the concerned Minister for taking necessary action.

శ్రీ ఎం.ఎ. గఫూర్:- కన్సర్న్డ్ మినిస్టర్ ఉన్నారు కదా సార్.

Mr. Speaker:- The matter pertains to the Minister for Excise.

శ్రీ ఎం.ఎ. గఫూర్:- ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ కాదు సార్. కల్లు కాంపౌండ్ వర్కర్స్‌కు సంబంధించినది ఇది. రెండువేల మంది కార్మికులకు సంబంధించినది.

శ్రీ ఇ. పెద్దిరెడ్డి:- సార్, గౌరవసభ్యులు చెప్పిన దానిమీద తక్షణమే చర్య తీసుకొంటాం.

12.00 మ. శ్రీ జి. దేముడు:- అధ్యక్షా, నేను ప్రస్తావించేది మెడికల్ అండ్ హెల్త్ మినిస్టరుగారికి సంబంధించినది. కొద్దిరోజుల క్రితం ఆదిలాబాద్ ఏజెన్సీ ప్రాంతంలో అతిసార వ్యాధి ప్రబలి దాదాపు 1200 మంది మరణించారు. ఇప్పుడు విశాఖపట్నం జిల్లా పాడేరు రెవెన్యూ డివిజను, నర్సీపట్నం చుట్టుప్రక్కల ప్రాంతాలు, చింతపల్లి చుట్టుప్రక్కల ప్రాంతాలు అతిసార వ్యాధికి గురై రెండురోజులల్లో 17 మంది మరణించారు. ఇంకా ఈ వ్యాధి కంట్రోల్ కాలేదు. అందువల్ల అన్ని ఆసుపత్రులలో రోగులు నిండిపోయారు. కాబట్టి తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం వైద్యబృందాలను పంపించి చర్యలు తీసుకోకపోతే మళ్ళీ ఆదిలాబాదు పరిస్థితిగా మారిపోయే ప్రమాదం ఉంది. నేను కోరేది వారికి తక్షణమే వైద్యసదుపాయం కల్పించడం, చనిపోయిన వారి కుటుంబాలకు లక్ష రూపాయలు ఎక్స్‌గ్రేషియా యివ్వాలి. ఏజెన్సీ ప్రాంతాలలో సరైన మంచినీటి సౌకర్యం లేకపోవటంవల్ల యిటువంటి జబ్బులు సోకుతున్నాయి. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు మంచినీటి సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని చెబుతున్నాయి. డబ్బు ఉందని అంటున్నారు. ఆశ్రమపాఠశాలల్లోను, బాలికోన్నత పాఠశాలల్లోనూ కూడా ఈ వ్యాధులు ఎక్కువ సోకుతున్నాయి. కాబట్టి తక్షణమే రాష్ట్రప్రభుత్వం ఈ విషయంలో చర్య తీసుకుని ఈ వ్యాధిని కంట్రోల్ చేస్తూ, సహాయం అందించాలని కోరుతున్నాను.

డా. కోడెల శివప్రసాదరావు:- గౌరవసభ్యులు చెప్పినది నోట్ చేసుకోవడం జరిగింది. వెంటనే తగు చర్య తీసుకుంటాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు:- తగు యాక్షను అంటే? మెడికల్ టీమ్స్‌ను పంపించండి.

డా. కోడెల శివప్రసాదరావు:- ఇష్యూ నోట్ చేసుకున్నాం. వెంటనే చర్య తీసుకుంటాం అని, అతిసార వ్యాధివిషయంలో టీమ్స్‌ని పంపించి కంట్రోల్ చేస్తామని చెబుతున్నాం.

శ్రీ జి. దేముడు:- అధ్యక్షా,.....

Mr. Speaker:- Government will ensure that the teams reached the place immediately.

Dr. Kodela SivaprasadaRao:- We will certainly take action.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- స్పీకర్‌సార్, గత సంవత్సరం మన రాష్ట్రంలో సెప్టెంబరు నెలలో పెద్ద ఎత్తున వరదలు రావడం, వర్షాలు కురవడం వల్ల రైతులు బాగా పంట నష్టపోయారు. పదేపదే రైతులు పంట నష్టపోయినందున ఋణాలు కట్టలేని స్థితి వుంది. అప్పులన్నీ వడ్డీ మాఫీ చేయమని రాష్ట్రప్రభుత్వాన్ని కోరడం జరిగింది. అప్పులు జబర్దస్తీగా వసూలు చేయకూడదని చెప్పినప్పటికీ జరిగిన ఒక దుస్సంఘటన గురించి తమ దృష్టికి తెస్తున్నాను. బూర్గంపాడు మండలం, ఖమ్మం జిల్లాలో సీతారామపురంలో తోట రమణయ్య, అనసూయ భార్యాభర్తలు, వారు కోఆపరేటివ్ బ్యాంకుకు అప్పుపడితే అక్కడి మేనేజరు చంద్రశేఖర్ అప్పుకట్టమని బలవంతం చేశారు. అవమానపడి అప్పుకట్టలేని స్థితిలో అధికారుల రాక్షసత్వానికి బలై విషం తాగి వారిద్దరూ మరణించారు. రైతులనుండి జబర్దస్తీగా అప్పులు వసూలు చేయరాదని ముఖ్యమంత్రిగారు చెబుతున్నప్పటికీ ఈ రకంగా ఖమ్మం జిల్లాలో బ్యాంకు మేనేజరు ఈ రకంగా వారిని అవమానపరచి దూషించినందువల్ల వారు విషంత్రాగి మరణించారు. వారి బిడ్డలు మరి ఏమి కావాలి? వారిని ఎవరు పోషిస్తారు? ఈ విధంగా జబర్దస్తీగా అప్పు వసూలు చేయడానికి వారికి ఎవరు అధికారం యిచ్చారు? సర్వ రాఘవరెడ్డిగారు ముఖ్యమంత్రిగారికి చెప్పారు. ఖరీఫ్ పంటలో ఋణాల చెల్లింపుకు క్షమ పొడిగించాలని అంటే మార్చివరకూ పొడిగిస్తామని అన్నారు. మరి అధికారులు యిప్పుడెలా వసూలు చేస్తారు? కాబట్టి ఆ మేనేజరకున్నైన చర్య తీసుకోవాలి. ఆ కుటుంబాన్ని కాపాడడానికి రు.2 లక్షలు ఎక్స్‌గ్రేషియా యివ్వాలి. ఇకముందు రాష్ట్రంలో ఈ విధంగా బలవంతంగా అప్పుడు వసూలు చేయరాదని అధికారులకు ఆదేశాలు యివ్వాలి.

శ్రీ మెట్ల సత్యనారాయణ:- అధ్యక్షా, వాస్తవాలు తెలుసుకుని అధికారులమీద తగు చర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ డి.నాగేందర్:- అధ్యక్షా, ఇది చాలా యింపార్టెంట్ విషయం సార్.

శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్:- స్పీకర్ సార్, ఇది హయ్యర్ ఎడ్యుకేషన్ మినిస్టరు గారికి సంబంధించిన విషయం. పోయిన అసెంబ్లీ సెషనులో యిదే సమస్యను లేవనెత్తితే అప్పటి హయ్యర్ ఎడ్యుకేషన్ మినిస్టరుగారు, ప్రస్తుతం లోకసభ స్పీకర్‌గారు ఎష్యూరెన్సు యిచ్చారు. జూనియర్ లెక్చరర్ల 45 వేకెన్సీస్ ఉన్నాయి. వాటిలో 28ని భర్తీ చేశారు. ఇంకా 17 ఖాళీలున్నాయి. ఇవి గత 4 సంవత్సరాల నుంచి వున్నాయి. ఇవి ఎస్.సి., ఎస్.టి. లను భర్తీచేయడం కొరకు వుంచారు. జి.ఓ. నెం. 64 ఉంది. కాలేజీ సర్వీసు కమీషను ఆర్డర్ నెం. 5/97లో వారు క్లియర్‌గా మెన్షన్ చేశారు. రోస్టర్ సిస్టం ఫాలో చేస్తున్నామని వుంది. కాని ఈ 17 పోస్టులకు యిప్పటివరకూ ఎస్.సి. ఎస్.టి.లలో ఉర్దూ మీడియం వాళ్లెవరూ రావడం లేదు. వీటిని భర్తీ చేస్తామని పోయిన సెషనులో ఎష్యూరెన్సు యిచ్చారు. అయినా ఇప్పటివరకూ కాలేదు. దీనిని నోట్ చేసుకుని వెంటనే భర్తీచేస్తారని కోరుతున్నాను.

Sri P. Ashok Gajapathi Raju:- It will be brought to the notice of our colleague.

శ్రీ డి. నాగేందర్:- అధ్యక్షా, నాకు అవకాశం యివ్వండి. ఇది చాలా యింపార్టెంటు విషయం.

Mr. Speaker:- I am sorry. YOur Party Zero Hour is over.

శ్రీ టి.డి. నాగరాజారెడ్డి(నల్లమంద):- అధ్యక్షా, ఇది మైనర్ ఇరిగేషన్ శాఖకు సంబంధించిన విషయం.

శ్రీ డి. నాగేందర్:- మీరు మా రెస్క్యుకి రావాలి సార్. వారందరికీ యిచ్చారు అవకాశం.

Mr. Speaker:- I will give after all the Members of other parties are over.

శ్రీ టి.డి. నాగరాజారెడ్డి:- అధ్యక్షా, చిత్తూరు జిల్లా బోర్డరులో కందుకూరు

12.10 మ.

అనే చెరువు ఉంది. దానినుండి సర్‌ప్లస్ వాటర్ వస్తే మా నియోజక వర్గంలో వున్న సి.జి. ప్రాజెక్టుకు రావాలి. అక్కడ నుండి సర్‌ప్లస్ వాటర్ తడవల్లి ప్రాజెక్టుకు రావాలి. అప్పుడు మైనర్ ఇరిగేషన్ శాఖ మంత్రిగా వున్న గోపాల కృష్ణారెడ్డిగారు ఆ చెరువు నుండి ఒక సర్‌ప్లస్ ఛానల్‌ను త్రివ్వి దాని నుండి నీళ్లను ఇతర ప్రాంతాలకు తీసుకొని పోవడం జరిగింది. దానికి అప్పటి మైనర్ ఇరిగేషన్ మంత్రిగారు పర్మిషన్ ఇచ్చారు. దానివలన మా జిల్లాకు సంబంధించిన వ్యక్తి మంత్రిగా ఉండి వాటర్ డైవర్ట్ చేస్తున్నారు అనే అపఖ్యాతి కూడా ఆయనకు వచ్చింది. ఈ సర్‌ప్లస్ వాటర్ రాకపోతే సి.జి. ప్రాజెక్టుకు వాటర్ రాదు. ఆ సర్‌ప్లస్ ఛానల్‌ను కూడా చెరువు లెవెల్‌కంటె రెండు అడుగుల లోతుకు త్రివ్వి నీరు తీసుకొనిపోవడం జరిగింది. దీనివలన సి.జి. ప్రాజెక్టు ఆయకట్టుదారులకు చాలా పెద్దదెబ్బ తగిలింది. ఇక ఆయకట్టులో వున్న రైతులకు ఎలాంటి పంట పండదు. ఇప్పుడు వున్న మైనర్ ఇరిగేషన్ మంత్రిగారు దానిని సరిగా అవగాహన చేసుకొని సర్‌ప్లస్ వాటర్ సి.జి. ప్రాజెక్టుకు రాకుండా కట్ చేస్తున్న ఆ కెనాల్‌ను రెస్ట్రిక్ట్‌చేసి మాకు వాటర్ వచ్చేవిధంగా తగుచర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. మీడియం అండ్ మేజర్ ఇరిగేషన్ శాఖ మంత్రిగారు ఇక్కడే వున్నారు. దయచేసి సమాధానం చెబితే బాగుంటుంది.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- అప్పటి మైనర్ ఇరిగేషన్ శాఖమంత్రి చేసిన దారుణం ఏదయినావుంటే ఇప్పటి మంత్రిగారికి చెప్పి తప్పకుండా చర్య తీసుకోవడం జరుగుతుంది. క్రింది చెరువులకు ఇబ్బంది లేకుండా చూస్తాము.

Mr. Speaker:- Puvvada Nageswara Raogaru, why are you on your legs?

శ్రీ డి. నాగేందర్:- మీరు మా రెస్క్యుకు రాకపోతే వారు వస్తున్నారు సార్.

Mr. Speaker:- Let me fist exhaust all the parties.

శ్రీ పి. వాగేశ్వరరావు:- ఈ హౌస్‌ను సక్రమంగా నడిపించడం కోసం సహకరించాలని ప్రయత్నం చేస్తున్నాను సార్.

Mr. Speaker:- If there is anything new, I can give him.

శ్రీ జి.వి. శ్రీనాథరెడ్డి(వేలేర్):- అధ్యక్షా, మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు ఉండే చోట వాటర్ యూజర్స్ అసోసియేషన్‌ను ఫాం చేసి, వాటికి డబ్బు ఇచ్చి స్ప్రింగ్స్‌న్ చేయడం జరిగింది. వెనుకబడిన ప్రాంతాలలో పంచాయతీ చెరువులు ఎక్కువగా ఉన్నాయి. అక్కడ దాదాపు 90 శాతం మంది రైతులు ఈ ట్యాంకులమీదనే ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారు. అక్కడ బోర్‌వెల్స్ వేసినందున నీరు రాక చాల విపరీతమయిన దారుణమయిన పరిస్థితులు కలుగుతున్నాయి. దీనిని టేకప్ చేయకుండా ఆలస్యం చేస్తున్నారు. ఇది మంచి సీజన్ కాబట్టి రాబోయే వేసవికాలంలో చిత్తూరు, మహబూబ్‌నగర్ వంటి మెట్ట, వెనుకబడిన ప్రాంతాలకు స్పెషల్ ప్లాన్ పెట్టి చేయాలని కోరుతున్నాను. ఈ పంచాయతీ చెరువులను మైనర్ ఇరిగేషన్ పట్టించుకోనందున చాలా ఇబ్బంది కలుగుతోంది. కాబట్టి పంచాయతీరాజ్ మంత్రిగారు వీటికి స్పెషల్ ప్లాను పెట్టి మైనర్ ఇరిగేషన్ ట్యాంకులను టేకప్ చేస్తే రైతులకు చాలా సహాయం చేసినట్లు అవుతుందని మీద్వారా ప్రభుత్వ దృష్టికి తెస్తూ, పంచాయతీరాజ మంత్రిగారు వెంటనే తగుచర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కోడెల శివప్రసాదరావు:- గౌరవసభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకొన్నాను. తప్పకుండా చర్య తీసుకొంటాను.

శ్రీ పి. బ్రహ్మయ్య(రాజంపేట):- అధ్యక్షా, ఇది ఇరిగేషన్ శాఖకు సంబంధించిన విషయం. తెలుగుగంగలో అంతర్భాగమయిన సోమశిల ప్రాజెక్టు క్రింద ముంపు గ్రామాలు కడపజిల్లాలో 46 ఉన్నాయి. ఈ మధ్యనే ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకొని కొన్ని గ్రామాలకు నష్టపరిహారం ఇప్పించారు. కానీ 1989 నుండి దిగువ కాంటూర్స్‌లో వున్న కొమ్మూరు, కొడమలూరు గ్రామాల ఫిషర్‌మెన్ కాలనీలకు, హరిజన, అరుంధతీ కాలనీలకు నష్టపరిహారం ఇవ్వలేదు. ఆ గ్రామాలకు సంబంధించిన రైతాంగానికి 1992-93 లోనే నష్టపరిహారం ఇవ్వడం జరిగింది. ఆ గ్రామాలలో మంచినీటి సౌకర్యం, రవాణా సౌకర్యం కూడా తీసివేసినందున చాలా ఇబ్బందులు కలుగుతున్నాయి. గ్రామాలను తరలించకుండా సౌకర్యాలు తీసివేశారు. 327 కాంటూర్ వరకు సౌకర్యాలు ఇచ్చినా 305, 306, 309లో లెవెల్స్ ఉండే గ్రామాలకు నీళ్ళు వచ్చే ప్రమాదం ఉంది. పోయిన వర్షాకాలంలో పాములు వంటి జంతువులు క్రిమికీటకాల వలన రకరకాల జబ్బులకు గురయ్యి, రవాణా సౌకర్యం లేక చాలా ఇబ్బందులపాలయి గౌరవ మంత్రిగారు కడపజిల్లా వచ్చినప్పుడు ఆ గ్రామాల స్థానికులు వారికి రిప్రజంటేషన్ ఇచ్చారు. వీరు వ్యవసాయం చేసుకొనే భూములలోకి బ్రాకిష్ వాటర్ వస్తున్నది. మే, జూన్ నెలల్లో వచ్చే నీటివసతి వలన వీరికి వ్యవసాయం చేసుకోవడం అనుకూలంగా ఉండదు. ఈ 6 గ్రామాల ప్రజల ఇబ్బందులను ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని సోమశిల ఆయకట్టును పెంచే విధంగా చర్యలు తీసుకొంటే 1, 2 లక్షల ఎకరాలకు నీరు పెరిగే అవకాశం ఉంది. కానీ ఈ విషయంలో రెవిన్యూ అధికారులు ఇంజనీర్ల మీదా, ఇంజనీర్లు రెవిన్యూ అధికారుల మీద

స్వీకమెంట్సు చేస్తూ, ఆ గ్రామాల గురించి పట్టించుకోవడం లేదు. ప్రతి జన్మభూమిలో కూడా అక్కడి ప్రజలు గొడవ చేస్తున్నారు. ఆందోళన చేస్తున్నారు. అందువలన వారి భూములకు తగిన నష్టపరిహారం ఇప్పించాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- ఆ 6 గ్రామాలకు సంబంధించిన సమాచారం ఇచ్చారు. ఈ సీజన్‌లోనే ఆ ప్రాంతానికి నిధులు కేటాయించి చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

شری ممتاز احمد خان:- نیشنل سلم ڈیولپمنٹ اسکیم کے تحت ۳۴ کروڑ روپیئے رکھے ہوئے ہیں۔ اس رقم کو واٹر ورکس ڈپارٹمنٹ کو منتقل کردیا جائے۔ میرے اسمبلی حلقہ کے اندر جنچل گوڑہ کے پاس ایک واٹر ریزروائر تھا۔ اسکو منہدم کردیا گیا جسکی وجہ سے وہاں کے اطراف واکناف محلوں میں پانی کا ایک مسئلہ بنا ہوا ہے۔ انھیں ہر دوسرے روز بھی پانی نہیں مل رہا ہے۔ کرماگوڑہ، یاغ جہاں آرا، چھاؤنی نادر علی، گرلمی پلی علاقوں میں پانی نہیں مل رہا ہے۔ بعض ایسے محلوں میں جیسے یزدانی کالونی، ویشالی نگر آرٹی سی کالونی، وناتک نگر، لکشمی نگر وغیرہ میں پانی کا ایک قطرہ بھی نہیں آرہا ہے۔ لوگ کافی پریشان ہیں۔ وہاں پر پانی کے پائپ لائن بھی نہیں ہیں۔ ٹینکرس کے ذریعہ پانی دیا جاتا تھا اب ٹینکرس سے پانی سپلائی کرنا بھی بند کردیئے ہیں۔ لوگ پانی کے ایک ایک قطرہ کے لئے ترس رہے ہیں۔ میں حکومت سے درخواست کرتا ہوں کہ اس تعلق سے عاجلانہ طور پر پانی سربراہ کرنے کے تعلق سے اقدامات کریں۔

Sri P. Ashok Gajapathi Raju:- Noted Sir, We will take action.

శ్రీ డి. నాగేందర్:- ఎక్కువ సమయం తీసుకోను సార్. ఎక్కడయితే ప్రజా ప్రతినిధులు ప్రజల తీర్పుతో ఎన్నుకోబడతారో, దానిని కాదనే హక్కు ప్రభుత్వానికి నైతికంగా ఏవిధంగా వచ్చింది?

Mr. Speaker:- What is your new point? I don't allow any discussion.

Sri D. Nagender:- I am coming to the point.

Mr. Speaker:- This is Zero Hour. Don't waste time of the House.

శ్రీ డి. నాగేందర్:- ఇది తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులే చెప్పడం జరిగింది. ప్రజా ప్రతినిధులుగా ఎన్నిక కాబడి మునిసిపల్ కార్పొరేషన్లలో, పంచాయతీలలో ఎన్నికయిన...

(అంతరాయం)

12.20 మ. మీరు ఏది చెబితే అదే మాట్లాడతాము. మాకు అభ్యంతరం ఏమీ లేదు. మేము చెప్పినవి విని, దయచేసి... You please try to come to our response sir. ఇది ప్రజా ప్రతినిధులకు సంబంధించిన ఇష్యూ. వారు మునిసిపల్ కార్పొరేషన్లకు సంబంధించిన వారా లేక ఎం.ఎల్.ఎ.లా అనేది కాదు. That is not the criteria. here.

Mr. Speaker:- Already one hour discussion was held on that subject. You cannot prolong it. This House belongs to every Member, not only to you.

శ్రీ డి. నాగేందర్:- ఇక్కడ మనం ఏ రకంగా సభ్యులకు సంబంధించిన హౌజ్ అని చెప్పుకుంటున్నామో at the same time...

Mr. Speaker:- I know, your notice is here with me. You cannot discuss on the same issue.

శ్రీ డి. నాగేందర్:- తమరిద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. వారు ఏ రూల్ క్రింద కార్పొరేషన్ను రద్దుచేయడానికి ప్రయత్నిస్తున్నారు? ఒకసారి కర్నూలు కార్పొరేషన్ను చూసినట్లయితే ఐదుగురిని కో-అప్ట్ చేసుకున్నారు. ఏ రూల్ క్రింద కో అప్ట్ చేసుకున్నారో చెప్పండి.

Mr. Speaker:- This is not correct. You please follow the proceedings. If you want to protest. you can protest.

శ్రీ డి. నాగేందర్:- సర్, ఇది ప్రజా ప్రతినిధులకు సంబంధించిన ఇష్యూ.

Mr. Speaker:- Don't speak on ethics and morals. Why do you disturb the proceedings.

శ్రీ డి. నాగేందర్:- మీరు చెప్పండి. కేవలం ఎం.ఎల్.ఎ.లు, ఎం.పి.లనే ప్రజా ప్రతినిధుల క్రింద గుర్తిస్తామంటే ఈ రాష్ట్రంలో వుండే కార్పొరేషన్లు అన్నిటిని రద్దు చేయమనండి. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత, వారు ఎక్స్టార్డినరీ పవర్స్ను ఉపయోగించుకుంటున్నారు. కాంగ్రెస్ సభ్యులు ఎక్కడైతే వున్నారో అటువంటి కార్పొరేషన్లను రద్దు చేస్తున్నారు. తెలుగుదేశం ప్రభుత్వానికి నైతిక విలువలు లేవు. అధికారంలో కొనసాగడానికి వారికి నైతికహక్కు లేదు.

Mr. Speaker:- Don't speak on the same subject. If there is any new issue, you please tell me, I will listen to you.

అర్జీల సమర్పణ

శ్రీ డి. వినమల్లయ్య(ఇందుర్తి):- సర్, జనవరిలో రాష్ట్ర కల్లు, గీత పనివారల సంఘం 43 సంవత్సరాల ఉత్సవం జరుపుకుంది. ఆ సందర్భంలో, రాష్ట్ర నలుమూలల నుంచి లక్షలాది మందికి ప్రాతినిధ్యం వహిస్తున్న వేలాదిమంది గీత కార్మికులు ఈ రాజధాని నగరానికి వచ్చారు. ఆ సభలో వారి సమస్యలపై చర్చించిన అంశాల గురించి ఒక పిటిషన్‌ను సమర్పించారు. అది మీకు పంపుతున్నాను.

(పిటిషన్‌ను గౌరవ సభాపతికి అందజేసారు.)

(శ్రీ డి. నాగేందర్‌చే తిరిగి అంతరాయం)

Mr. Speaker:- Already your leaders spoke on this issue. I cannot prolong the issue. I have already allowed you to speak on this.

శ్రీ ఎన్. నరసింహారెడ్డి:- సర్, నల్గొండ జిల్లాలో విద్యుత్ సరిగా సరఫరా కాక వ్యవసాయదారుల పంటలు ఎండిపోతున్నాయి. అక్కడ ఉన్న రైతాంగం ఒక పిటిషన్‌ను ఇచ్చారు. నిన్న, మొన్న సబ్-స్టేషన్‌లో విద్యుత్ తక్కువ అయి పొలాలు ఎండిపోతున్నాయి. వారు ఇచ్చిన పిటిషన్‌ను తమకు పంపుతున్నాను.

(పిటిషన్‌ను గౌ. సభాపతికి అందజేసారు).

(శ్రీ డి. నాగేందర్‌చే తిరిగి అంతరాయం)

Mr. Speaker:- I am very sorry, I cannot allow you. I will take-up discussion on the Budget. If you want to raise any new issue, you please tell me. I will permit you.

శ్రీ కె. రామకృష్ణ(అనంతపూర్):- సర్, ఎ.పి. శానిటరీ ఇన్‌స్పెక్టర్లు మరియు హెల్త్ అసిస్టెంట్స్, అన్-ఎంప్లాయిడ్ అసోసియేషన్ వారు ఇచ్చిన పిటిషన్ ఇది. గత 3 సంవత్సరాల నుండి పోస్టులను భర్తీ చేయడంలేదు. 2,000 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వివిధ ప్రాథమిక వైద్యశాలల్లో, అవన్నీ ఫిలప్ చేయమని వారు ఆందోళన చేస్తున్నారు. వారు ఇచ్చిన పిటిషన్‌ను తమకు పంపుతున్నాను.

(పిటిషన్‌ను గౌ. సభాపతికి అందజేశారు.)

(శ్రీ డి. నాగేందర్‌చే తిరిగి అంతరాయం)

Mr. Speaker:- I am sorry, Mr. Nagender. I will not allow you. I will go according to the rules. If you want to say anything new, you can tell. But, I dont allow any discussion on the same issue. Your leaders spoke on it.

శ్రీ డి. నాగేందర్:- నేను ప్రొసీడింగ్స్ స్టార్ట్ చేయాలని కాని, వేరే సబ్జెక్ట్ మాట్లాడాలని కాని ప్రయత్నం చేయడంలేదు. ఇది కూడా ప్రజా ప్రతినిధులకు సంబంధించిన ఇష్యూ....

**Mr. Speaker:- Already your leaders spoke on it and they were suspended. Don't try to stall the proceedings.**

శ్రీ డి. నాగేందర్:- సర్, వారి వైఖరిని మీ ముందర పెట్టడానికి ప్రయత్నిస్తు న్నాను. ఇరెస్పాన్సిబుల్ ఆఫ్ పార్టీ అని తెలుగుదేశం వారు చెబుతున్నారు. తెలుగుదేశంవారు నైతిక విలువలు లేకుండా ఈ రకమైన....

**Mr. Speaker:- What is this? You should have commonsense.**

శ్రీ డి. నాగేందర్:- ఈ ప్రభుత్వాన్ని తమరిద్వారా కోరుతున్నాను. ఈ తెలుగుదేశం పార్టీ ఈ మధ్యకాలంలో.....

**Mr. Speaker:- Please don't waste the time of the House. Otherwise, I will have to initiate the action.**

శ్రీ డి. నాగేందర్:- అశోకగజపతిరాజుగారు కాని, ముఖ్యమంత్రిగారు కాని, హోం మంత్రిగారు కాని, సిద్ధాంతాల గురించి, ఎథిక్స్ గురించి మాట్లాడుతున్నారు. ఏ ఎథిక్స్ ప్రకారం వారు...

(అంతరాయం)

**Mr. Speaker:- I am very sorry, I don't allow. I have categorically told that I will not allow anybody to speak on the same issue.**

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు:- సర్, వారికి ఏమైనా ప్రొటెస్ట్ వుంటే వాకౌట్ చేసి వెళ్ళిపోవాలి.

శ్రీ డి. నాగేందర్:- సర్, మీరు ఇగ్నోర్ చేస్తే మేము ఎట్లా చెయ్యాలి? మా ప్రొటెస్ట్‌ను వినండి. పేషెన్స్‌తో వినండి. తెలుగుదేశం పార్టీవారు, ముఖ్యమంత్రిగారు, ప్రజా ప్రతినిధులకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తూ శాసనసభలో నైతిక విలువల గురించి మాట్లాడుతున్నారు. వీరికి ఏమి నైతిక విలువలున్నాయో ఏమి సిద్ధాంతాలున్నాయో మాకు తెలియదు. ప్రజలద్వారా ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులకు ఈ రాష్ట్రంలో రక్షణ లేకుండా పోయింది. ప్రజా ప్రతినిధులకే రక్షణ లేకపోతే సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటో ఆలోచించండి.

దాని గురించి మా సభ్యులు డా.పి.వి. రంగారావుగారు జీరో అవర్‌లో మెన్షన్ చేయడం జరిగింది. వరంగల్లు జిల్లాలో మునిసిపల్ కార్పొరేషన్‌ను మీరు రద్దు చేస్తారా?

అది ఏ పి రూల్స్ ప్రకారం రద్దు చేస్తారని డిమాండ్ చేయడం జరిగింది. మీరు తెలంగాణ ప్రజలపై సవతితల్లి ప్రేమ చూపిస్తున్నారు. తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కర్నూలులో...

Mr. Speaker:- What is your protest?

శ్రీ డి. నాగేందర్:- ప్రొవిసో అంటే అన్నీ వినాలి కదా?

మిస్టర్ స్పీకర్:- ప్రొవిసో అంటే గంటసేపు మాట్లాడడం కాదు. Today, I have to complete the discussion on the Budget.

శ్రీ డి. నాగేందర్:- నాకు వన్ మినిట్ టైమ్ ఇవ్వండి.

Mr. Speaker:- That is not the issue here.

శ్రీ డి. నాగేందర్:- మీరు అర్థం చేసుకోవడం లేదు. నేను తమద్వారా ప్రభుత్వాన్ని కోరేదేమిటంటే...

Mr. Speaker:- If any Member behaves like that, I cannnot prolong the proceedings.

(Interruptions)

Already your leaders spoke on it and they were suspended.

శ్రీ డి. నాగేందర్:- వారి రియాక్షన్ ఏ విధంగా వుందో మీరు విన్నారు కదా? ఈ తెలుగుదేశం పార్టీకి నైతిక విలువలు లేవు. మీరు అధికారంలో కొనసాగే నైతిక విలువలను కోల్పోయారు. ఈ ప్రభుత్వం గద్దె దిగాలి. వీరికి ఏమ్మాత్రం నైతిక విలువలుంటే ఫ్రెష్ మాండేట్‌కు రమ్మని చెప్పండి. తెలుగుదేశం ప్రభుత్వానికి నైతిక విలువలుంటే మళ్లీ ప్రజల తీర్పును కోరమని చెప్పండి.

Mr. Speaker:- I am very sorry, Mr. Nagender. Don't stall the proceedings. Then, I have to take action.

శ్రీ కె. సుబ్బరాజు:- అధ్యక్షా, విజయవాడ నగరంలో కులాంతర వివాహం చేసుకున్న ఒక నిరుపేద కుటుంబానికి సంబంధించిన ఇష్యూ ఇది.

(అంతరాయం)

Mr. Speaker:- If you don't behave in a proper manner, I have to take action. what is your protest? Why don't you understand the procedure? Already your Leaders spoke on it and they were suspended.

శ్రీ డి. నాగేందర్:- ప్రొటెస్ట్ చేయడానికి కూడా మాకు హక్కు లేదంటే ఎట్లా? మా పార్టీ తరఫున మా లీడర్‌గారు చెప్పారు. ప్రజలచేత ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులకు వ్యతిరేకంగా వరంగల్లు కార్పొరేషన్‌ను అన్యాయంగా రద్దు చేస్తున్నారు. దానిని మార్చుకోమని డిమాండ్ చేయడం జరిగింది. ఎక్కడైతే కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులున్నారో వారి మీద కక్ష సాధింపు చర్యలను తీసుకుంటున్నారు.

Mr. Speaker:- Is it the way of protesting? Don't misuse the mike. I am very sorry.

Sri D. Nagender:- I am not misusing the mike they are misusing the power.

శ్రీ కె. సుబ్బరాజు:- విజయవాడ నగరంలో కులాంతర వివాహం చేసుకున్న నిరుపేద కుటుంబానికి చెందిన ఇస్లావు బాబూ నాయక్ అనే ఎస్.టి. కులానికి చెందిన వ్యక్తి, పద్మావతి అనే బి.సి. కులానికి చెందిన వ్యక్తిని వివాహం చేసుకున్నాడు...

(అంతరాయం)

Mr. Speaker:- This is not correct.

శ్రీ డి. నాగేందర్:- సర్, మీరంటే మాకు హయ్యెస్ట్ రికార్డ్ వుంది.

Mr. Speaker:- I am here to protest the interests of the Members. That is why, I have allowed you to speak. Tell me, what is your protest?

శ్రీ డి. నాగేందర్:- మేము ఎందుకు ప్రొటెస్ట్ చేస్తున్నామో చెప్పడానికి కూడా అవకాశం ఇవ్వకపోతే ఎట్లా? ....

Mr. Speaker:- I gave you opportunity to tell your opinion.

శ్రీ డి. నాగేందర్:- సర్, ఎక్కడైతే కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ప్రజా ప్రతినిధులున్నారో, వారిమీద కాంగ్రెస్ కార్యకర్తల మీద కక్షసాధింపు చర్యలు చేస్తున్నారు. ఎక్కడకు పోయినా కాంగ్రెసు కార్యకర్తలను హత్య చేస్తున్నారు. కాంగ్రెసు ప్రజా ప్రతినిధులమీద కక్ష సాధింపు చర్యలు తీసుకుంటున్నారు. తెలుగుదేశం ప్రభుత్వం తన యాటిట్యూడ్‌ను మార్చుకోవాలి.

Mr. Speaker:- This is too much on your part. This is too much on your part. Mr. K. Subba Raju.

(Interruptions)

Then I have to take action. If you don't behave in a proper manner, I will send you out. If you want to protest, you can

protest. But, I will not allow you to discuss the same issue.

All the papers are deemed to hae been laid on the Table of the House.

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

1. A copy of the 27th Annual Report of Andhra Pradesh State Trading Corporation Limited for the year 1996-97, as required under Section 619-A(3) of the Companies Act, 1956.

2. A copy of the Audit Report of the Andhra Pradesh State Financial Corporation for the year 1995-96, as required under Section 37(6) of State Financial Corporation Act, 1951.

3. A copy of the Seventeenth Annual Report of the Andhra Pradesh Dairy Development Corporation Ltd., for the year 1991-92, as required under Section 619( 4) of the Companies act, 1956.

## ప్రకటన

### శ్రీ అసదుద్దీన్ ఓవైసీ అరెస్టు మరియు విడుదల గురించి.

"I am to announce to the House that Sri Asaduddin Owaisi, M.L.A., Charminar Assembly Constituency, was arrested at 1730 hours on 19th February, 1999 at Chadherghat Police Station, Under Section 151 Cr.P.C. while he was obstructing the officials of Housing Board and Police from discharging their duties and later he was released on bail on the same day".

12.30 మ.

శ్రీ డి. నాగేందర్:- సార్, మా ప్రొటెస్టు ఎందుకు తెలుపుతున్నామంటే, కాంగ్రెసు కార్యకర్తలమీద, ప్రజాప్రతినిధులమీద యీ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినప్పటినుండి కక్ష సాధింపు చర్యలకు నిరసన తెలియచేస్తున్నాము. కాంగ్రెసు పార్టీ నుంచి శ్రీ పి.వి. రంగారావుగారు, మా నాయకుడు శ్రీ పి. జనార్ధన రెడ్డిగారు జీరో అవర్‌లో మెన్షన్ చేస్తుంటే వారు కేవలం మా గొంతు నొక్కాలని ప్రయత్నం చేస్తున్నారు. 200 మంది శాసనసభ్యులు అసెంబ్లీలో వున్నారని అనుకుంటు న్నారు. వాపుచూసి బలుపు అనుకోవద్దు. తెలుగుదేశం పార్టీకి పుట్టగతులు వుండవు. తెలుగుదేశం పార్టీ చేస్తున్నటువంటి సంఘటనలకు నిరసనగా మేము వాకౌట్ చేస్తున్నాము.

(శ్రీ డి. నాగేందర్ మరియు శ్రీ ఎన్. వెంకటరామరాజు వాకౌట్ చేశారు.)

Sri P. Ashok Gajapathi Raju:- Sir, democracy has to be redfined. Whatever he says to democratic and what others say is undemocratic. అంటే అర్థం తెలు. 283 రూలు కూడా వున్నది. తమరు పదేపదే హౌసులో చెపుతున్నారు.

శ్రీ కె. సుబ్బరాజు:- విజయవాడ నగరానికి చెందిన బాబారావునాయక్ కులాంతర వివాహం చేసుకున్నారు. 1996 సంవత్సరంలో బి.సి. వారిని చేసుకున్నాడు. వారికి ప్రభుత్వం యివ్వవలసిన బెనిఫిట్ ఇవ్వాలని కోరుతున్నాను. న్యాయం చేయడం లేదు. వారికి వెంటనే ప్రభుత్వం సహాయం అందించాలని కోరుచున్నాను.

(పిటీషన్‌ను గౌరవ సభాపతికి అందజేశారు.)

Mr. Speaker:- Notice given under Rule 304 by Sri S.V. China Appala Naidu and others with regard to 'completion of Janjavathi Project' and notice given under Rule 304 by Sri D.L. Ravindra Reddy and others with regard to 'opening or Cuddapah Co-operative Sugars Limited' are postponed to tomorrow.

## సంతాప ప్రతిపాదన
## మాజీ సభ్యులు శ్రీ వేమారెడ్డి రామచంద్రారెడ్డి మృతిపట్ల

మిస్టర్ స్పీకర్:- "ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభా సభ్యులు శ్రీ వేమారెడ్డి రామచంద్రారెడ్డిగారి మృతిపట్ల యీ సభ తీవ్రసంతాపాన్ని వ్యక్తంచేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నది."

శ్రీ రామచంద్రారెడ్డిగారు 1967-72 సంవత్సరంలో గూడూరు నియోజకవర్గానికి శాసనసభ సభ్యునిగా ప్రాతినిధ్యం వహించారు. వీరు 1982-84 సం.లలో శాసనమండలి సభ్యునిగా కూడా ఉన్నారు. వీరు 1959-64 సం.లలో గూడూరు సమితి అధ్యక్షునిగా పని చేశారు. వీరు 1991-94 సం.లలో నెల్లూరుజిల్లాలో సెంట్రల్ ఛైర్మన్‌గా పనిచేశారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశారు.

వీరు 1999 జనవరి 21వ తేదీన మరణించారు.

వీరి ఆత్మకు శాంతిచేకూరాలని రెండు నిముషములపాటు మౌనం పాటిద్దాము.

(సభ రెండు నిముషాలు మౌనం పాటించింది).

## 1999-2000 సంవత్సరమునకు వార్షిక ఆదాయవ్యయ పత్రిక
## సాధారణ చర్చ - రెండవ రోజు (బడ్జెట్)

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు(సిరిసిల్ల):- అధ్యక్షా, మీరు ఉదార స్వభావంతో నాకు సమయం కేటాయించి, మా అభిప్రాయాన్ని వినడానికి అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్:- యు హేవ్ ఫస్ట్ ఛాన్స్ బడ్జెట్‌పై మాట్లాడే అవకాశం మీకు లభించింది.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:- లెట్ ఇట్ బి ఎ గుడ్ ఆగరి: అధ్యక్షా, తమరి అధ్యక్షతలో యీ పదవ శాసనసభలో చివరి బడ్జెట్ సమావేశంలో ప్రథమంగా బడ్జెట్‌పై ఉపన్యాసం చేసే అవకాశం కలిగినందుకు తమరిని అభినందిస్తున్నాను. బడ్జెట్‌పై ఉపన్యాసాలు, బడ్జెట్‌యొక్క రూపకల్పనలకు, పార్లమెంటరీ డెమక్రసీ యొక్క సుదీర్ఘ చరిత్రలో ఎంతో ప్రాముఖ్యం ఉంది. అన్నిరకాల అనుభవాలు కూడా మనకు ఉన్నాయి. వాటిన్నిటినీ కూడా సద్వినియోగం చేసుకుంటే, తప్పకుండా మన రాష్ట్రం అనేకానేక అవకాశాలతో అభివృద్ధి పథంలో యీనాటికంటే బాగా అభివృద్ధి చెందుతుంది. రాష్ట్రం ముందుకుపోయే అవకాశం ఉందని నేను మీ దృష్టిని ఆకర్షించడానికి మనవి చేస్తున్నాను. అధ్యక్షా, ఇంతకాలం తరువాత కూడా మన రెవిన్యూ రెసిట్స్ అన్నీ కూడా కేవలం రూ.22.626.08 కోట్లు మాత్రమే. తమరి అనుమతితో ప్రసంగ వాతావరణం మాట్లాడే అవకాశం కల్పించాలని కోరుచున్నాను. ఈ రెవిన్యూ కలక్షన్స్ ఆర్థిక మంత్రిగారికి తెలుసు. మన రాష్ట్రం మొత్తం గ్రాస్ స్టేట్ డొమెస్టిక్ ప్రొడక్ట్స్‌లో రెవిన్యూ కలక్షన్స్ మొత్తం ఆదాయంలో 15 శాతం మాత్రమేనని చెప్పారు. ఆర్థిక శాస్త్రవేత్తలు అంతర్జాతీయంగా స్పష్టంగా చెబుతున్నారు. యీ 15 శాతం జి.ఎస్.డి.పి. రెవిన్యూ కలక్టు చేయడం అనేది గొప్ప విషయం ఏమీ కాదు. మనం తప్పనిసరిగా పెంచుకోవలసిన అవసరం ఉంది. మీరు ఖర్చుచేసేది రూ.22,792-52 కోట్లు - ఇది రెవిన్యూ మాత్రమే. అంటే మొత్తం గ్రాస్ స్టేట్ డొమెస్టిక్ ప్రొడక్షన్‌లో 16 శాతం కంటే మించి వుంది. మన ఆర్థిక శాస్త్రవేత్తల అనుభవం ప్రకారం కనీసం 20 శాతం మీ ఆదాయంనుంచి పన్ను రూపంలో వసూలుచేసే అవకాశం తప్పకుండా ఉంది. పన్నులు అంటే, ప్రత్యక్ష పన్నులు, పరోక్ష పన్నులు వున్నాయి. మరొక విషయాన్ని గమనించాలి. పన్నుల్లో ప్రత్యక్ష పన్నులు కేంద్రప్రభుత్వం వాటా కింద తీసుకుంటుంది. పరోక్ష పన్నులు - సేల్స్‌టాక్స్, ఎక్సైజులాంటి వాటిలో మన వాటా తీసుకుంటున్నాము. పరోక్ష పన్నుల పాత్ర చాలా ఎక్కువగా ఉన్నది. పరోక్ష పన్నులు వేస్తే ప్రజలపై పడుతుంది. వినియోగదారునిపై పడుతుంది. సేల్స్‌టాక్సు, ఎక్సైజు పన్నులు అంతా సామాన్య ప్రజలపై పడుతుంది. దేశంలో అనేక వ్యాపారాలు, వాణిజ్యాలు చేస్తున్నప్పుడు, పెట్టుబడదారులపై ప్రత్యక్ష పన్నులు ఎక్కువగా వేయడానికి అవకాశం లేదు. అధికారం లేదు. కేంద్రప్రభుత్వం వారు వేయడం జరుగుతుంది. మనకు జోక్యం లేకుండా పోతుంది.

12.40 మ. కేంద్రంనుంచి మనకు వచ్చే పన్నులేమైనా ఉన్నాయా అని చూస్తే ఎప్పటి కప్పుడు చాలా ఆందోళనకరంగా ఉన్నాయే తప్ప ఎంత మాత్రం సంతృప్తి కరంగా లేవు. కేంద్ర ఆర్థిక వనరుల పంపకంలో అన్ని రాష్ట్రాలు ఎంత కృషి చేసినప్పటికీ కేంద్రప్రభుత్వం యొక్క విధానంలో మార్పురావడం లేదు. ఫైనాన్స్ కమీషన్లు ఉదారంగా ఏదైనా ఇస్తే తప్ప, కేంద్ర వనరులు మన హక్కుగా పోరాడి సంపాదించుకోలేకపోవడం చాలా దురదృష్టకరం. తెలుగుదేశం ప్రభుత్వం సిద్ధాంతపరంగా అనేకసార్లు నేషనల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్‌లో, ఇంటర్‌స్టేట్ మీటింగ్స్‌లో కేంద్రప్రభుత్వంతో పోరాడి తప్పని సరిగా రాష్ట్రానికి వనరుల కేటాయింపు పెరగాలని చెపుతున్నారే తప్ప దీని గురించి నిర్దిష్టమైన

ఆందోళన చేయడం లేదు. కేంద్ర, రాష్ట్ర ఆర్థిక సంబంధాలలో మౌలికమైన మార్పులు రావాలని. పెద్ద వాటా కేంద్రంనుండి తరలించాలని ఎంతమంది చెప్పినా దీనిమీన కేంద్ర ప్రభుత్వం ఏ మాత్రం శ్రద్ధ తీసుకోవడం లేదు. ఇప్పటికే కేంద్రీకృతమైన ఆర్థిక వ్యవస్థ ఉంది. భారతదేశం లాంటి దేశంలో ఇన్ని రాష్ట్రాలు ఉన్నా కేంద్రం యొక్క గుత్తాధిపత్యం ఎంతమాత్రం ముందుకు సాగడానికి వీలులేదు. తప్పకుండా రాష్ట్రం. కేంద్రంనుండి ఇప్పుడున్న వాటాలకంటె రెట్టింపు వాటాలు సంపాదించుకోడానికి పట్టు పట్టాలని రాష్ట్రప్రభుత్వాన్ని కోరుతున్నాను. బడ్జెటులో డెఫిసిట్ రూ.166.44 కోట్లుగా చూపించారు. వేల కోట్లాది రూపాయల బడ్జెటులో డెఫిసిట్ రూ.166.44 కోట్లు పెద్ద సమస్య కాదు. పన్నులద్వారా, ఇతర ఆదాయ మార్గాలద్వారా ఆదాయం పెంచుకొని ముందుకు వెళ్ళాల్సి ఉంది. అప్పులు బాగా పెరుగుతున్నాయనీ, ఋణభారం పెరుగుతోందనీ, వడ్డీభారం పెరుగుతోందనీ అందరూ అంటున్నారు. ఈ రాష్ట్రాన్ని తాకట్టు పెడుతున్నారనీ, అమ్మేస్తున్నారనీ కూడా అంటున్నారు. రాష్ట్రం అప్పులభారం నుండి బయటపడలేదని, ప్రతి మనిషి అనేకానేక ఉపన్యాసాలతో చెపుతున్నారు. మేమూ చెప్పాము. సత్యాలు బయటపడ్డ కొద్దీ వాస్తవాలు అర్థం చేసుకొంటే స్పష్టముగా తెలుస్తోంది ఏమంటే ఈనాడు అభివృద్ధి చెందుతున్న ప్రపంచంలో ప్రపంచవ్యాప్తమైన ఆర్థిక వ్యవస్థలో వస్తున్న మార్పులవల్ల వెనుకబడిన దేశాలు, అభివృద్ధి చెందుతున్న దేశాలు సొంత వనరులను అభివృద్ధి చేసుకోడానికి అవకాశం కోల్పోయిన దేశాలు, వనరులు కోల్పోయిన దేశాలు, సొంత ఉత్పాదకశక్తిలో వెనుకబడిన దేశాలు ఉత్పాదకశక్తి పెంచుకోవాలి. పరిశ్రమలు, వ్యవసాయం పెంచుకోవాలి. ఉత్పత్తులు బాగా పెరగాలి. భాగస్వామ్యలాలు పైకి రావాలి. 30 సంవత్సరాల నాడు మొదలుపెట్టి పూర్తి చేసుకోవాల్సిన మన దేశం, 50 సంవత్సరాలలో 25 సంవత్సరాలైనా వృధా చేశాము. అధికారం పంపిణీ చేస్తున్నామే తప్ప రాష్ట్రంలో అభివృద్ధి పెరగలేదు. మన రాష్ట్రంలో 30, 40 సంవత్సరాలు పరిపాలన చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ సమస్యలపైన ఎప్పుడూ దృష్టి కేంద్రీకరించలేదు. రాష్ట్రాభివృద్ధికొరకు కృషి చేయకపోవడం అన్నది మనమందరం స్పష్టముగా గుర్తించిన విషయమే. ఏదేమైనప్పటికీ అప్పులభారం పెరిగింది. 1990–91 లో ఈ రాష్ట్రంలో అప్పుల భారం ఉంది. ఓపెన్ మార్కెట్ లోన్స్, లోన్స్ ఫ్రం సెంట్రల్ గవర్నమెంట్, అటానమస్ బాడీస్ అంటే ఇంక్లూడింగ్ వరల్డ్‌బ్యాంకు, ఇంటర్నేషనల్ ఫండ్స్ ఇండియాలో ఉన్న నాబార్డ్ కాని ఇతర బ్యాంకులు అన్ని రిసోర్సెస్ కలుపుకొంటేనే మనకు అప్పులభారం ఉందని నేను అనుకొంటున్నాను. సందేహమేమైనా ఆర్థిక మంత్రిగారు స్పష్టముగా సమాధానం చెప్పాలని కోరుతున్నాను. 1990–91లో రూ.6,125.33 కోట్ల భారం ఉండేది. 1995–96 కాంగ్రెస్ చివరి కాలంలో, ఈ సంవత్సరం వచ్చిన మొదటి బడ్జెటులో 6 వేల కోట్ల రూపాయల నుండి 13,564.86 కోట్ల రూపాయలకు అప్పులు పెరిగాయి. స్పష్టముగా అర్థం చేసుకుంటే రెట్టింపుకంటె మించి పెరిగిందని తెలియజేస్తున్నాను. దీనికి గాను కాంగ్రెస్ వారే తప్పు చేశారని నేను చెప్పడం లేదు. అప్పు తీసుకోవాల్సిన అవసరం ఎంతగా పెరిగిందో అది తెలియ జేస్తున్నాను. 1995–96లో 13564.86 కోట్ల రూపాయలు అప్పుభారం ఉంటే 1998–99, 1999–2000 సంవత్సరానికి బడ్జెట్ ఎస్టిమేట్సులో 25,018.61 కోట్ల రూపాయలని చెప్పారు. దాదాపు 25వేల కోట్ల రూపాయల అప్పుభారం పెరిగిందని చెప్పారు.

ఒక రకంగా క్రమానుగతంగా ప్రతి సంవత్సరం ఒక పద్ధతిలో పెరుగుతున్నాయి. ఈ 5 సంవత్సరాలలో క్రొత్తగా అప్పులుచేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి ముంచుతున్నారనే విమర్శ వాస్తవం కాదు. అప్పులు తీసుకొన్న మాట వాస్తవం. మరిన్ని అప్పులు తీసుకోవాల్సి ఉంది. మన గ్రాస్ స్టేట్ డొమెస్టిక్ ప్రొడక్షన్‌లో 27 శాతం ఉంది. వనరుల సమీకరణలో మనము తప్పనిసరిగా ముందుకు వెళ్ళడానికి ప్రయత్నం చేస్తే ఈ 27 శాతం అప్పుభారం తప్పించుకొనేవారు. సెంట్రల్ ఫైనాన్స్ బాగా వస్తే, డైరెక్ట్ ట్యాక్సేషన్ వస్తే మన ఉత్పాదకత పెరిగితే, రెవెన్యూ పెరిగితే అప్పులభారం తగించుకొనే అవకాశం ఉంది. సగటు జాతీయ ఉత్పత్తిల్లో 27 శాతం అప్పుంభారం ఉంది. దీనిగురించి భయపడాల్సిన పనిలేదు. అప్పులు తీర్చాలి. వడ్డీ తీర్చాలి. దీనిని ఎప్పటికీ శాశ్వతం చేసుకోవద్దు. మన వనరులు, సొంతవనరులు సమకూర్చుకోవాలి. పన్నులు ఎగవేయనీయకుండా, దొంగతనంగా ఇతరమార్గాలకు పోనీయకుండా అడ్డుపడి వాటిని తరికట్టాలి. రాష్ట్ర స్థితి స్వయంపోషక శక్తిచేసుకొనే దిశలో రాష్ట్రప్రభుత్వం ప్రయత్నంచెయడానికి మంచి వార్నింగ్ మాత్రమే ఉంది. భయపడాల్సిన అవసరం లేదని తెలియజేస్తున్నాను. ఈ అప్పుల భారం పెరగకుండా చూడాలి. లెక్కలు చూస్తే 5 సంవత్సరాల తరువాత అప్పులు రెట్టింపు ఔతాయి. ప్రతి సంవత్సరం 20 శాతం అప్పులు తెస్తున్నాము. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం 20 శాతం అప్పులు చేసుకొంటున్నాము. మీ ఆదాయం పెరుగుదల ఎంత ఉంది? అది 20 శాతం ఉందా అని అడుగుతున్నాను. లేదు. 5 శాతం, 7 శాతం, 3 శాతం అట్లా పెరుగుతూ తగ్గుతోంది. నేను మనవిచేసేది ఏమంటే అప్పులు చెయడంలో పెరుగుదల ఉంది. అదే మాదిరిగా మీ ఆదాయం పెరుగుదల రేటు కూడా పెరగాలి. ఆదాయం పెరుగుతుంటే ఈ రోజు కాకపోతే రేపైనా అప్పులు తీర్చగల్గుతారు. అప్పుల పెరుగుదల రేటు 20 శాతం ఉంటే బాగాలేదు. వ్యాపారస్తులు అప్పిచ్చేప్పుడు మీ ఆదాయం ఎంత అని ప్రశ్నిస్తారు. ఆదాయం లేకపోతే అప్పులు ఎలా ఇవ్వాలని అడుగుతారు. అప్పుడు సమాధానం చెప్పడంలో కొంత ఇబ్బంది కలుగుతుంది. 80వ దశకంలో రాష్ట్రం మొత్తము యొక్క ఆదాయం 23వేల కోట్లు ఆ రోజు ఉంది. దానికి ఇప్పుడు 16 శాతం అయ్యింది. 10 శాతం 1980లో ఉంటే 1990లో 16 శాతంకి పెరిగింది. అంటే వడ్డీలు పెరిగే దశకి బాగా పెరుగుతోంది. ఇది కూడా ఆదాయానికి అనుకూలంగా లేదు. వడ్డీల బరువు పెరుగుతోందనే హెచ్చరిక గమనించి మన ఆదాయాన్ని పెంచుకోవాలి. అనవసర ఖర్చులు తగ్గించుకోవాలి. వృధా ఖర్చులు తగ్గించుకోవాలి. కరప్షన్ తగ్గించుకొని వేస్టేజి తగ్గించి. బాగా వనరులను సమకూర్చుకొని ఉత్పాదక శక్తులపై ఖర్చు పెట్టాలని తెలియజేస్తున్నాను. ఇట్లు వడ్డీలు కట్టడం, ఆదాయం పాడు చేసుకోవడం, దుర్మార్గాలు పెరిగితే ఏ ప్రభుత్వమైనా ఆర్థిక పటుత్వాన్ని కాపాడుకోలేదు. పటుత్వం కోల్పోతుందని మనవిచేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి దిశలో పయనిస్తోందని ముఖ్యమంత్రిగారు ప్రతి రోజూ చెపుతున్నారు. ఇతరులూ చెపుతున్నారు. అభివృద్ధి గమనం ఎంత? ఈ చివరి సంవత్సరంలో బాగా ఖర్చు చేయవచ్చు. ఏవరేజీగా తీసుకొంటే గత 15 సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్ యొక్కఅభివృద్ధి, కేవలం 4.6 శాతం.

12.50 మ. మొత్తం దేశంలో పోలిస్తే దేశం మొత్తంలో 5.2 శాతం వుంటే మన ఆంధ్ర రాష్ట్రంలో 4.6 శాతం మాత్రమే ఉంది. మనకంటే మించి అభివృద్ధి కలిగిన రాష్ట్రాలు 6 వున్నాయి. మనది 7వ రాష్ట్రం. భారతదేశంలో నార్త్ఈస్ట్ అరుణాచల్ మొదలైన వాటితో పోల్చుకుని సంతోషపడటం కాదు. మన ప్రక్కన వున్న తమిళనాడు, కేరళ, మహారాష్ట్ర తదితర రాష్ట్రాలు మనకంటే మంచి అభివృద్ధి చెందాయి. ఈ 4.6 శాతం అభివృద్ధి రేటు ఏమాత్రం సంతృప్తికరం అయిందికాదని గమనానికి తెచ్చుకోవాలి. ఇందులో ప్రధానమైన బలహీనత పారిశ్రామిక అభివృద్ధి. అలాగే వ్యవసాయకరంగా అభివృద్ధి చాలా మందకొడిగా సాగుతున్నది. అలా వుండటానికి కారణం మనకు రైతులు లేకనా? వ్యవసాయ భూములు లేకనా? లేక వ్యవసాయ అలవాట్లు లేకనా? ఆ సంస్కృతి మనకు లేకనా? అసలు మనది వ్యవసాయానికి పేరుపొందిన రాష్ట్రం. వ్యవసాయం మనకు వెన్నతోపెట్టిన విద్య. మరి ఇందులో మనం ఎందుకు ముందుకు పోలేక పోతున్నాం? ఎందుకు వ్యవసాయాభివృద్ధిలేక దెబ్బతింటున్నాము? జాతీయ సగటు ఉత్పత్తిలో ఎందుకు మనం పాత్ర వహించలేకపోతున్నాము. జాతీయ వ్యాపారం పెరుగుతున్నది. ఎక్స్‌పోర్ట్స్, ఇంపోర్ట్సు పెరుగుతున్నాయన్నే, దానివల్ల ఏదో పన్నులు వస్తున్నాయన్నే కాదు. సగటు రైతు కూలీలు 100 మందికి 70 మంది బాధపడేది వ్యవసాయోత్పత్తి దెబ్బతినటం వల్లనే. నాలుగేళ్ల క్రితం నాలుగున్నర శాతం ఉత్పాదక రేటు వుంటే అది ఇప్పుడు రెండున్నరకు పడిపోయింది. ఈ ప్రభుత్వం వచ్చిన మొదటి రోజుల్లో 3 శాతం ఉండేది. ఈ రోజు రెండున్నర అయింది. అందుకు కారణం ఏమిటి? దానిని మనం వెతకాలి. అనేక రకాల వ్యవసాయ సమస్యలు ఉన్నాయి. ఉత్పాదక సమస్యలు ఉన్నాయి. క్రిమిసంహారక మందులు మనకు కావాలి. ఎరువులు కావాలి. అవి కొనుగోలు చేయగలిగే శక్తి మనకు కావాలి. అన్నిటికంటే నేడు రైతు రుణభారంతో ఆత్మహత్యలు చేసుకోవడం మనకు కనిపిస్తున్నది. అది మన ఆర్థిక అభివృద్ధి క్రమాన్ని దెబ్బతీసిన దాని ఫలితమేనని మనం గుర్తించాలి. దయచేసి ఈ ఆత్మహత్యలవల్ల మన పరిస్థితులు ఎలా వున్నాయనేది రాష్ట్ర, కేంద్రప్రభుత్వాలు గుర్తించాలి. మన వ్యవసాయ విధానాన్ని పునర్ వ్యవస్థీకరించాలి. 15, 20 ఏళ్ళుగా వ్యవసాయ విధానం మారుతుందని, అదిగో వస్తుందని అంటున్నాము. కానీ అది ఎక్కడా కనుచూపుమేరలో లేదు. మనకు ప్రధానమైన ప్రైమరీ సెక్టారు ఈ వ్యవసాయ రంగం కనుక దానిగూర్చి మౌలిక సంస్కరణలు చేసి, వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు ఎరువులు, క్రిమిసంహారక మందులన్నిటినీ చౌకధరలకు కొనుక్కొనేలా, రుణాలు యిప్పించడం ఈ ప్రభుత్వం చేయకపోవడం అన్నది చాలా విచారకరమైన విషయంగా ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఇక విద్యా విషయానికి వచ్చినట్లయితే మహిళలలో విద్య 35 శాతానికి పడిపోయింది. పురుషులు 40 శాతం వద్ద అటూ ఇటూగా తిరుగుతూ వున్నారు. ఇది భారతదేశంలో కూడా క్రిందనున్న రాష్ట్రాలు 3, 4 వుంటే, అందులో కూడా మనం క్రిందనున్నవాటిలో వున్నాము. అలాగే ఆరోగ్యం విషయంలో కూడా, మనకు పౌష్టిక ఆహారం లేదు. పౌష్టికాహారం లోపంతో గర్భవతులు బాధలు పడుతున్నారు. పసిపిల్లల చనిపోవడం స్థాయి యిప్పటికి పూర్వంలానే యథాతథంగా వుంది. విద్యా ప్రమాణాలు ఏమాత్రం పెరగలేదు. 10 సంవత్సరాలలో

2.3 శాతం పెరిగింది. అది కూడా మొత్తం భారతదేశంలో చూస్తే అసలు పెరగలేదు.

ఇక సాంఘిక సంక్షేమ కార్యక్రమాల నిమిత్తం మనం 18 శాతం ఖర్చు పెడుతున్నాం. అయినప్పటికీ సమస్యలు పరిష్కారం కావడం లేదు. సాంఘిక సంక్షేమ కార్యక్రమాలను పెంపొందించాలంటే డబ్బులు కావాలంటారు. డబ్బులు కావాలంటే పన్నులు కావాలంటారు. ఇదంతా ఒక విషవలయం. కాబట్టి ఇవన్నీ మనం సమకూర్చుకోవాలంటే, ఆర్థికంగా శక్తివంతులం కావాలి. అలా జరగాలంటే మనం అంతా విద్యా విషయకంగా అభివృద్ధిని సాధించాలి. విద్యాశాతం పెరగాలి. ఇదే విషయాన్ని గవర్నరుగారి ప్రసంగంలో చెప్పారు. ఇప్పుడు బడ్జెటులో చెబుతున్నారు. మన భారతదేశంలో ఒకరైన అత్యంత ప్రఖ్యాతిగాంచిన, ప్రపంచంలోనే కీర్తి ప్రతిష్ఠలను పొందిన, నోబుల్ బహుమతిని పొందిన అమృత్యసేన్‌గారు చాలా చక్కగా ఈ విషయమై చెప్పారు. "విద్య, వైద్యం అన్నవి లేకపోతే, ఈ దేశంలో ఎన్ని సంస్కరణలు చేయబడినా, ఎన్ని సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించబడినా, వాటిని సద్వినియోగం చేసుకునే పరిస్థితి వుండదు". అన్నారు. వీటన్నిటిని సద్వినియోగం చేసుకోవాలంటే మానవుని ఆరోగ్యం, బుద్ధి, విద్య అన్నది తప్పనిసరి. హ్యూమన్ రిసోర్సెస్ లేకపోతే వ్యక్తి శ్రమించలేడు. ఉత్పత్తిని సాధించలేడు. ఉత్పాదకత పెరగదు. కనుక మన వారికి విద్య, వైద్యం, పౌష్టిక ఆహారం, పరిసరాల పరిశుభ్రత నివసించేందుకు ఇళ్ళు, కనీస సౌకర్యాలు అత్యంతావశ్యకమని ఆయన తెలిపారు. ఆయన ఈ విషయం చెప్పి 20 సంవత్సరాలు అయింది. దీనిని ఎందుకు చెబుతున్నాను అంటే వరల్డ్ బ్యాంకు అన్నది
ఈ సందర్భంగా గుర్తుచేసుకోవాలి. మనం అప్పు తీసుకోవడానికి అది ఒక ఏజన్సీగా పని చేస్తున్నది. కానీ గత 40 సంవత్సరాలుగా ముఖ్యంగా 50, 60, 70వ దశకంలో వరల్డ్ బ్యాంకు పనిచేయడం ఆరంభించింది. అది రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ఏర్పడింది. రికన్ డెవలప్‌మెంట్స్ కోసం ఇది ఏర్పడింది. వరల్డ్‌బ్యాంకు, ఐ.ఎం.ఎఫ్. కన్నవి ట్విన్స్. ఐ.ఎం.ఎఫ్. అన్నది ప్రపంచంలో ప్రభుత్వాలకు ఆర్థిక ఇబ్బందులు వస్తే ఆదుకుంటుంది. దానికి వేస్ అండ్ మీన్స్ ఇది. ఆ ప్రభుత్వాలు ఆర్థికంగా బాగా చెడిపోతే వాటికి అప్పులు యిచ్చి ఆర్థిక విధానాన్ని కాపాడుకోవడానికి ఐ.ఎం.ఎఫ్. సహకరిస్తుంది. డెవలప్‌మెంట్ కార్యక్రమాలకు వరల్డ్‌బ్యాంకు లోన్స్ యిస్తుంది. ఈ రెండు రంగాలలో డబ్బులు యిచ్చేది ఎవరు? డబ్బు యిచ్చేవారు ప్రపంచబ్యాంకు, గుత్త పెట్టుబడిదారులు యావత్ మానవ కోటి రక్తాన్ని 200, 300 సంవత్సరాలుగా పీల్చి, ఇంకా తమ పెట్టుబడులను పెట్టి ప్రపంచంమీద తమ కబంధ హస్తాలను పెట్టే పద్ధతిలో వున్నారు. వారే వరల్డ్ మొనోపలీ కాపిటలిస్టులు. జి.7 దేశాలలో అమెరికా, ఫ్రాన్స్, ఇటలీ జర్మనీ, తదితర దేశాలు ఉన్నాయి. వీళ్ళే పెట్టుబడిదారులుగా బహుళ జాతి సంస్థలుగా ప్రధాన పాత్ర వహిస్తున్నారు. ఇప్పుడు ఈ ఐ.ఎం.ఎఫ్. వరల్డ్‌బ్యాంకులు ఎందుకు మనకు పెట్టుబడులు పెడుతున్నాయి? మనకు ఆర్థిక సౌష్ఠవం లేకపోవడంవల్ల, మనం ఆర్థిక సౌష్ఠవాన్ని పొందాలంటే పారిశ్రామిక తదితర రంగాలలో అభివృద్ధిని సాధించాలి. అలా సాధించాలంటే పెట్టుబడి కావలసి వుంది. ఆ పెట్టుబడులను పెట్టడానికి ఆ సంస్థలు

ముందుకు వస్తున్నాయి. మరో నేపథ్యాన్ని మనం మరచి పోకూడదు. ప్రపంచబ్యాంకు అన్నది రెండవ ప్రపంచ యుద్ధం తరువాతనుంచే ఉంది. ప్రపంచం అంటే ఇక్కడ రెండు ప్రపంచాలు వున్నాయి. ఒకటి సోషలిస్టు ప్రపంచం, ఒకటి అభివృద్ధి ప్రపంచం. ఎన్ని ఎన్నైనప్పటికీ సోషలిస్టు ప్రపంచం సోవియట్ రష్యా. యావత్ప్రపంచ దేశాలను కాపాడటమే కాక, అభివృద్ధి చెందుతున్న దేశాల, సోషలిజం సాధించిన దేశాలను కాపాడటమే కాక, వెనుకబడిన దేశాలకు, అత్యంత ప్రేమపూర్వకంగా చూస్తూ ఉండింది. అలా మన భారతదేశంతో సన్నిహిత సంబంధాలు కలిగి, సామాజిక, ఆర్థిక అభివృద్ధికోసం నిరంతరం సహకరించింది. ఈ రోజు మనకు వున్న ఎరువుల పరిశ్రమలు, ఎలక్ట్రిసిటీ పరిశ్రమలు, పెద్ద పెద్ద స్టీలు పరిశ్రమలు కానీ, ఆయిల్ ఇండస్ట్రీస్‌గానీ వచ్చాయంటే అందుకు సోవియట్ రష్యాయే కారణం. దాని ఉదారత్వం వల్లనే మనకు యివన్నీ వున్నాయి. యావత్ప్రపంచంలో ఈ సామ్యవాదులు ఏర్పాటుచేసిన విధానం వల్ల వడ్డీలతో, అప్పులతో పెట్టుబడిదారుల దోపిడీకి గురికాకుండా చౌక వడ్డీలకు, తక్కువ వడ్డీలకు అప్పులు యిచ్చేందుకుగాను, పెద్ద దేశాలను అభివృద్ధి చెందుతున్న దేశాలను ఆదుకునేందుకుగాను ఒక పద్ధతి పెట్టారు. ఈ ప్రపంచ బ్యాంకు, ఐ.ఎం.ఎఫ్.లు ఎన్నిసార్లు మెలికలుపెట్టి చేతులు త్రిప్పినా మన ఆర్థిక విధానం చెక్కు చెదరలేదు. మనం వాళ్ళకు లొంగిపోవడం జరగలేదు. భయపడటం జరగలేదు. మనం ఆర్థికంగా కొంత స్వావలంబనను సమకూర్చు కున్నాము. ఇన్ని అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయంటే కారణం ఈ ప్రపంచంలో సోషలిస్టు వ్యవస్థతో సన్నిహిత సంబంధం పెట్టుకోవడం వల్లనే. అందువల్లనే పారిశ్రామిక రంగంలో గణనీయమైన అభివృద్ధి కలిగింది. ఏది ఏమైనప్పటికీ యావత్ప్రపంచంలో పెట్టుబడులు పెట్టి అభివృద్ధి చేయబడిన బ్రిటిష్ ఏమైంది? లాటిన్, అమెరికా ఏమైంది? మన ప్రక్కన ఉన్న ఆసియా దేశాలు ఏమైనాయి? ఇష్టం వచ్చినట్లు పెట్టుబడులు యిచ్చి పరిశ్రమలు పెట్టి సిద్ధాంతాలు చెప్పి దానిని గ్లోబలైజేషన్ అంటున్నారు. దానిని మనం కాదనలేము. నా కొడుకు జర్మనీలో వున్నాడు. మీ కొడుకు అమెరికాలో వున్నాడు. మీరూ మేమూ వ్యాపార సంబంధాలు పెట్టుకోవచ్చు. మేము మీరు వ్యాపారం

1.00 చేసుకోవచ్చు, సంబంధాలు పెట్టుకోవచ్చు. టెలికమ్యూనికేషన్ మారిపోయి

మ. టి.వి.లు వచ్చాయి. గ్లోబలైజేషన్ ఇవాళ కాదు 100 సంవత్సరాల క్రితమే

లేకపోతే 50 సంవత్సరాలక్రితమో వచ్చింది. ప్రపంచ వ్యాప్తంగా రాజకీయంగా కంట్రోల్ చేద్దామని బహుళజాతి సంస్థలు గ్లోబలైజేషన్ ఉపయోగించుకొని తమయొక్క స్వార్థాన్ని పెంచుకోడానికి ప్రయత్నం చేస్తున్నారు. గ్లోబలైజేషన్ ఎన్నడూ కూడా ప్రపంచానికి ప్రజాస్వామ్యానికి ఉపయోగపడేది కాదు. లిబరలైజేషన్ వచ్చింది. మీ అందరికి తెలుసు బాగా అనుభవించారు. సోషలిస్టు వ్యవస్థ తూర్పు దేశాలలో అనేక అంతర్గత కారణాలవల్ల కూలిపోవడంవల్ల ప్రపంచంలో ఏకచ్ఛత్రాధిపత్యం వచ్చేసింది. యావత్తు ప్రపంచాన్ని తమ అదుపులో పెట్టుకొనేదేశంగా అమెరికా అవతరించింది. ఎగుమతులు, దిగుమతులు ఫ్రీగా జరగాలి. ఫ్రీ ట్రేడ్ ఉండాలి. మార్కెటు ఫ్రీగా ఉండాలి. కాంపిటేటివ్ ఎకానమీ ఉండాలి. ఇవి అన్నీ ప్రపంచ బ్యాంకు షరతులు. వాళ్ళు చెబుతున్నారు. దానికి ఒకే ఒక సమాధానం. ఇది

గుత్త పెట్టుబడిదారు. బహుళ జాతి సంస్థలు చెప్పే సిద్ధాంతాలు తప్ప ఇందులో నిజమైన స్వావలంబన, స్వతంత్రత ఆర్థిక విధానాన్ని నిర్వహించడానికి ఆస్కారం లేదు. మన సరుకులు మార్కెటుకు పంపిస్తే, ట్యాక్సులు పెంచి దేశాలు మేము రానివ్వం అంటారు. ఎక్స్‌పోర్టు, ఇంపోర్టు పాలసీద్వారా తమయొక్క ఆధిపత్యాన్ని కంట్రోల్ చేస్తున్నారు. ఫ్రీ మార్కెటు పేరుతోటి వాళ్ళ ఈ దేశంలోకి వచ్చి ఇష్టం వచ్చినట్లు సరుకులు తీసుకోవచ్చు అంతేకాదు పరిశ్రమలు కూడా పెడతామని అంటున్నారు. తెలుగుదేశం పార్టీ సిద్ధాంతం అర్థం అవుతుంది కాని ఇంకా సంపూర్ణంగా అర్థం కాలేదు. నిజంగానే ద్వారాలు తెరచి సింగపూర్ కాని అమెరికా కాని వచ్చి పరిశ్రమలు పెడతామంటే తప్పనిసరిగా 5 సంవత్సరాలలో స్వర్ణాంధ్రప్రదేశ్‌గా కనిపిస్తుంది స్వర్ణాంధ్రప్రదేశ్ మిథ్య, మిథ్య, భ్రమ. ఈ రాష్ట్ర ప్రజల స్వతంత్ర ఆర్థిక విధానాన్ని బాగుచేసి కడుపునిండా తిని సొంత బలంపై పైకి వచ్చి సొంత ఇల్లు కట్టుకొని సొంతగా కుటుంబాలను బాగుచేసుకొని స్వశక్తి రాకుండా పరాధీనమైనటువంటి అభివృద్ధి వస్తుంది. అందుకొరకు ఈ ప్రపంచబ్యాంకు చెప్పేటటువంటి, గుత్తపెట్టుబడిదారుల. చెప్పేటటువంటి మార్కెటు ఎక్కడా లేదు. వాళ్ళ ఊరిలో లేదు. వాళ్ళ అమెరికాలో లేదు. మన దగ్గర కూడా అవకాశం లేదు. కేంద్ర ప్రభుత్వం ఎన్ని తప్పులు చేసినా ఇంకా తప్పులు చేయడానికి తయారుగా లేదు చేయించే అవకాశం లేదు. విదేశాలలో తప్పనసరిగా సహాయం తీసుకొంటాము. ఎగుమతి దిగుమతి చేసుకొంటాము. ఏ సరుకు ఎగుమతి చేయాలి? ఏ సరుకు దిగుమతి చేసుకోవాలి, పరిశ్రమలలో ఏ టెక్నాలజీ మనకు అవసరం, ఏ టెక్నాలజీ లేకపోవడంవల్ల మన పరిశ్రమలు మూతపడ్డాయి. మన కార్మికులు నిరుద్యోగులు అవుతున్నారు అనేటటువంటి విచక్షణా జ్ఞానం కావాలి. వ్యవసాయం కాని, వ్యాపారం కాని పారిశ్రామిక రంగం కాని అత్యంత ఆధునికమైన పరిశ్రమలు కాని అన్నిటి స్వతంత్రతను కాపాడుకొంటూ స్వావలంబనకు ఏ మాత్రం భంగం కలుగకుండా మనయొక్క హక్కులను తాకట్టు పెట్టకుండా విదేశాలనుంచి

(శ్రీ జి. బచ్చయ్య చౌదరి అధ్యక్షస్థానంలో వున్నారు.)

అప్పు తీసుకోవలసిందే. అది ప్రపంచబ్యాంకు కానీయండి. ఐ.ఎం.ఎఫ్. కానీయండి. వేరే వేరే సోర్సెస్ ఉన్నాయి. అప్పుతీసుకోవడం వ్యతిరేకం కాదు. అప్పు మన షరతులపైన మన స్వాతంత్ర్యానికి ఏమాత్రం భంగం లేకుండా ఉండే విధంగా ఉండాలి. ప్రపంచబ్యాంకు వారి షరతులు మొన్న ఆర్థిక మంత్రిగారి సమాధానంలో కూడా చెప్పారు. రిపోర్టు కూడా ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకొన్నటువంటి మూడువేల కోట్ల రూపాయలు అప్పు ప్రపంచబ్యాంకు విధించిన షరతులకు గురైనది కాదు. అప్పు చేస్తున్నట్లుగానే సొంత వనరుల రేటు కూడా అలాగే పెంచుకోండి అని ప్రపంచ బ్యాంకు వాళ్ళు చెప్పారు. సబ్సిడీలు క్రమేణా పద్ధతి తగ్గించుకొని ఆదాయాన్ని పెంచుకోమని చెప్పారు. మీరు సబ్సిడీలు అవసరం లేనివారికి కూడా ఇస్తున్నారు. 10, 15 లక్షల తెల్లకార్డులు ఇవ్వాలని జన్మభూమి కార్యక్రమం సందర్భంలో రాష్ట్రమంతటా కోరుతున్నారు. ఇవ్వక పోతే ప్రభుత్వానికి నష్టం వస్తుంది. రాజకీయంగా కూడా నష్టం వస్తుంది. తెల్ల కార్డులు ఎక్కువ ఎందుకు ఇచ్చారు? ఇచ్చినవాటిని తీసుకొంటారా లేదా అనేది మీ ఇష్టం. ఇప్పటికి కష్టజీవులు, పేద ప్రజలు తక్కువ ఆదాయం వచ్చేవారు తెల్లకార్డులు కావాలని

కోరుతున్నారు· మన బడ్జెటుపైన సబ్సిడీల భారం పెరిగిపోతావుంది· విద్యుత్‌కు సబ్సిడీ ఇస్తున్నాము ఇవ్వక తప్పదు· రాష్ట్రంలో అంచనాల ప్రకారం 35 శాతం దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నారు· ప్రపంచ వ్యాప్తంగా ఎక్స్‌పర్ట్స్ చేసిన అంచనా ప్రకారంగా 27 శాతం మంది ఉన్నారు· వ్యవసాయ కార్మికులు, చిన్న, సన్నకారు రైతులు పట్టణాలలో కూలీ నాలీ చేసుకొనే ప్రజలు వారి భార్యా, పిల్లలు వీరి సంఖ్య అద్భుతంగా ఉన్నది· విద్యుత్‌లో కాని నీటితీరువాల్లో కాని బియ్యం రూపంలో కాని సబ్సిడీలు ఇస్తున్నాము· సబ్సిడీలు ఇచ్చి తీరవలసిందే ఇవ్వకపోతే అభివృద్ధి నిరోధకం అవుతుంది· రాష్ట్రానికి నష్టం వస్తుంది· కాబట్టి అందులో కాంప్రమైజ్ లేదనే విషయాన్ని మనవిచేస్తున్నాను· ఆ సబ్సిడీల కొరకు యావత్తు భారతదేశంలో 40వేల కోట్ల రూపాయలు ఖర్చు అంటున్నారు· ఆంధ్రప్రదేశ్‌లో ఎన్ని వందల కోట్ల రూపాయలైన దాంట్లో భయపడే పనిలేదు· క్రింద ఉన్నటువంటి జనాన్ని పైకి తీసుకొచ్చేటటువంటి ప్రక్రియ, అంతా అభివృద్ధి అయ్యేవరకు సబ్సిడీలు ఇవ్వకతప్పదు· ఇచ్చి తీరాల్సిందేనని మనవిచేస్తున్నాను· ప్రపంచ బ్యాంకు వాళ్ళు దీనిని అంగీకరించారు· అనవసరమైన సబ్సిడీలు తీసివేయమని సబ్సిడీలు తీసివేయమని, అవసరం ఏమిటో, అనవసరం ఏమిటో మీరే నిర్ణయించుకోండి అన్నారు· ప్రపంచ బ్యాంకు వాళ్ళు తెల్లవాళ్ళు, నల్లవాళ్ళు అనే విచక్షణ మనకు ఎందుకు? షుగర్ పేషంటుగా ఉన్నాము కాబట్టి టాబ్లెట్స్ వేసుకో, ఆహారం కంట్రోల్ చేసుకో, ఎక్సర్‌సైజ్ చేసుకోమని చెబితే, చెప్పిన వాడు ఇంగ్లాండువాడు, అమెరికా వాడు అని మనం చేసుకోకుండా ఉండము కదా, ఈ ప్రపంచబ్యాంకు యొక్క ఫండమెంటల్సును, ఫిలాసఫీని పూర్తిగా మనం వ్యతిరేకించడం లేదు· కాని కొన్ని సందర్భాలలో అమర్త్యసేన్ లాంటి వాళ్ళు అనేకమంది ఆర్థిక శాస్త్రవేత్తలు అనేక సిద్ధాంతాలు చెప్పడంవల్ల ప్రపంచబ్యాంకులోనే ఒక మార్పు వస్తావుంది· పెట్టుబడిదారు వాడి సరుకులు ఈ దేశంలో అమ్ముడుపోవాలంటే దేశంలో ఉత్పత్తి పెరగాలి· పేదరికం తగ్గాలి· పేదవాడు ధనికుడు కాకపోయినా మధ్యతరగతిలో వాడుగా రావాలి· అప్పుడే టి·వి·లు కాని మరొకటి కాని కొనగలడు· అందుకొరకు ప్రపంచ పెట్టుబడిదారులు కూడా పేదరికాన్ని తగ్గించడానికి ఒకప్రక్క కష్టపడుతూ, ఆలోచించడం అవసరం అవుతున్న సందర్భం ఇది· అందుకొరకు ఏమైనా కానీయండి మన సొంత షరతులపైన మన అవసరాలు తీర్చడానికి ఇరిగేషన్, ఎడ్యుకేషన్, హెల్త్, రోడ్స్, ట్రాన్స్‌పోర్ట్ ఇలాంటి మౌలిక సదుపాయాల కల్పనలో తప్పనిసరిగా అప్పుతీసుకొంటాము· తీసుకోవడం అవసరం· అప్పులపైనే ఆధారపడకుండా సొంతవనరులు పెంచుకోవాలనే విషయాన్ని మొదటే మనవిచేశాను· మళ్ళీ చెప్పనక్కరలేదు·

1·10 ఇలాగే ఐ·ఎం·ఎఫ్· వరల్డ్ బ్యాంక్‌లతోపాటు వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్ అనే
మ· మరొక సంస్థ ఉన్నది· వీరు వ్యాపారం పేరుతోచేసే ఈ దుర్మార్గం బాగా
బట్టబయలుగా కనపడుతోంది· మీ ఇంటికి వస్తే ఏమిస్తావు, మా ఇంటికి వస్తే ఏమి తెస్తావు అనే సిద్ధాంతం వారిది· మిమ్మల్ని బాగుచేయాలని కాదు వారు చూసేది, ఎలా మీతో వ్యాపారం చేసి మీ నెత్తిమీద చెయ్యి పెట్టాలో చూడటమే ఆ వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్ వారి

సిద్ధాంతం. వారు ఇప్పుడు ఈ వ్యవసాయ రంగంలో ప్రవేశించారు. వారికి శక్తి బాగా ఉంది కాబట్టి క్రొత్తక్రొత్త విత్తనాలు తయారుచేస్తున్నారు. రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ 4 శాతం, 5 శాతం కనపడుతోంది. క్రొత్తక్రొత్త వంగడాలు, విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు కనిపెడుతున్నారు. టెక్నాలజీలో వారిది అందెవేసిన చేయి కాబట్టి ఆ విషయంలో వారి సహకారం తీసుకుందాము. కాని వారు కాస్త సందు చూసుకుని మీ దేశంలో వ్యవసాయం బాగా పచ్చగా ఉంది. వాతావరణం బాగా అనుకూలిస్తుంది. 12 మాసాలు వ్యవసాయం చేసుకోవచ్చు కాబట్టి కాస్త మాకు కూడా చోటివ్వండని చెప్పి మొదట కొంచెం చోటు తీసుకుని రేపు దేశాన్ని మొత్తాన్ని కబళించే ప్రమాదం ఉంది. క్రొత్త విత్తనాలు కనుగొనడంలోగాని, సహజంగా లభించే వాటిని ఉపయోగించుకుని ఉత్పత్తి పెంచుకుని స్వయం సమృద్ధిని సాధించుకోగల సత్తా మన దేశానికి ఉంది. అది ఉందో, లేదో ప్రక్కనపెడితే ఏ రంగంలోనూ ఈ బహుళజాతి సంస్థల జోక్యాన్ని సహించ కూడదు. ముఖ్యంగా వ్యవసాయ రంగంలో వారి ప్రవేశాన్ని తప్పనిసరిగా అడ్డుకోవాలి. కొన్ని సందర్భాలలో టెలీ కమ్యూనికేషన్, కొన్ని సందర్భాలలో పారిశ్రామిక రంగంలో క్రొత్త టెక్నాలజీ నెలకొల్పవలసిన అవసరం ఉన్నది. అటువంటప్పుడు పిలుస్తున్నాము. కాని వ్యవసాయ రంగంలో మానవశ్రమ చాలా అవసరం. టెక్నాలజీ పేరుతో, బహుళజాతి సంస్థలైన ఐ.ఎం.ఎఫ్., వరల్డ్ బ్యాంక్, వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్లు తమయొక్క జోక్యాన్ని పెంచుకుని మనలను ఆకర్షించి మన దేశంలోని ఆర్థిక స్వాతంత్ర్యాన్ని హరించి తమ సంపదను పెంచుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు. జాగ్రత్తగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. ఎందుకంటే మనం అంతకంటే ఇంకొకటి చేయలేము. వారి కంపెనీ వచ్చి 10,000 ఎకరాలలో వ్యవసాయం చేస్తే ఆ భూముల ప్రక్కన ఉండే మన 5,000 మంది రైతులు వారితో పోటీపడలేరు. అన్ఈవెన్ ప్లేగ్రౌండ్లో పోటీ ఏ విధంగా ఉంటుంది? ఒక వస్తాదును తీసుకువచ్చి 16 ఏళ్ళ కుర్రాడితో పోటీపడమంటే ఎట్లా? వాడి వాసన తగిలితేనే, వాడి గాలి తగిలితేనే వీడి గుండె ఆగిపోతుంది. పారిశ్రామిక, వ్యవసాయ రంగాలలో, అంతర్జాతీయ బహుళ జాతి సంస్థలతో పోటీపెట్టుకోవటం సరికాదు. మనలాంటి దేశాల, మధ్యప్రాచ్య దేశాల, అభివృద్ధిచెందుతున్న దేశాలు ఒక సంఘంగా ఏర్పడి జి.7 దేశాలను ఎదుర్కోవలసిన అవసరం ఉన్నది. అందులో భాగంగానే మన రాష్ట్ర ఆర్థిక విధానాలు ఉండాలని ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. ప్రపంచ బ్యాంక్ విషయాన్ని గాని, ఐ.ఎమ్.ఎఫ్. విషయాన్నిగాని ఎవరూ కావని అనటంలేదు. మేమూ వస్తాము, చేస్తాము, చేయమని అనటంలేదు. మీరు బాగుపడాలి. మీకు ఇన్ఫ్రాస్ట్రక్చర్ కావాలి. అందుకు మా జోక్యం తప్పనిసరని వారు పలికే మృదువైన, గౌరవప్రదమైన, మర్యాదపూర్వకమైన సంభాషణలు అర్థం చేసుకుందాం. వారితో స్నేహం చేద్దాం కాని ఎట్టి పరిస్థితుల్లోనూ మన స్వతంత్ర ఆర్థిక విధానాన్ని కోల్పోవద్దు. ఇంతవరకు పర్ క్యాపిటా నేషనల్ ఇన్కం ఎంతని చూసేవారు. అదేమంటే నెలకు నీకు, రూ.5 లక్షల ఆదాయం వస్తుంది. నాకు నెలకు రూ.200 ఆదాయం వస్తుంది. నీకు మరియు నాకు కలిపితే మొత్తం ఇంత వస్తుంది. ఆ విధంగా చూపిస్తూ, పర్ క్యాపిటా నేషనల్ ఇన్కం కాలిక్యులేట్ చేసేవారు. ఈ లెక్క కాకి లెక్క. అప్పుల గురించి వీరు ఆలోచించరు. అప్పులు, వానిన్నైన దృష్టి సారించవలసిన అవసరం వీరికిలేదు. మన దేశంయొక్క విద్య, వైద్యం ఆరోగ్యం, ఆర్థిక

పరిపుష్టి మొదలైన విషయాలు చూడాలి తప్ప వారియొక్క సిద్ధాంతాలు కాదు. మన బాధలు
వింటే సంతోషం, వినకపోతే వినేవాడి వద్దకు పోయి సహాయం తీసుకుంటాం తప్ప
దేనివద్దా చేతులు చాచవలసిన అవసరం లేదు. ఇక ప్రభుత్వ పాత్ర విషయానికి వస్తే
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెగ్యులేటరీ పాత్రను నిర్వహించాలి. గవర్నమెంట్ అనేది
సెక్రటేరియట్లో కూర్చుని ప్లాన్స్ వేసుకోవాలి. వ్యాపారం మరియు ఉత్పత్తి అంతా కూడా
ప్రైవేటువారు చూసుకోవాలని అనుకోవటం సరైనది. ప్రైవేటైజేషన్ గురించిన ఆలోచన
ఎక్కడైతే ఉందో దయచేసి దానిని కూకటివేళ్ళతో పెకిలివేయాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు
ఈ దేశ ప్రజలను కాపాడవలసిన అవసరమున్నది. ప్రతి విషయాన్ని ఎక్స్‌పోర్ట్స్
ఇంపోర్ట్సును, అప్పు నొప్పులను లాగా పరిశీలించవలసిన అవసరం ఉన్నది. తమ యొక్క
రెగ్యులేటరీ పవర్ను ప్రభుత్వాలు ఏమాత్రం వదులుకోకూడదు. అలా వదులుకుంటే భారత
దేశానికి మనుగడ లేదు. మీరు అనేక రిఫార్మ్స్ గురించి మాట్లాడుతున్నారు. ఈ ప్రభుత్వాన్ని
ఒక రకంగా రిఫార్మిస్ట్ ప్రభుత్వం అనవచ్చు. రివల్యూషనరీ ప్రభుత్వం కాకపోవచ్చు
మేము, మీరు దానిని తీసుకురాలేకపోవచ్చు. భవిష్యత్తులో రావొచ్చు. అది ఎలా
ఉన్నప్పటికీ మనదేశ ప్రయోజనములు కాపాడవలసిన అవసరమున్నది. రిఫార్మిస్ట్ పద్ధతిలో
ఆలోచించినందుకు ఒకవైపు సంతోషం కాని దానికంటే ముందు ఈ బడ్జెట్ గురించి
ఆలోచించండి. దీనికి పెద్ద పెట్టుబడి అవసరం లేదు. కాంగ్రెస్‌వారి విమర్శను ఎదుర్కో
వలసిన అవసరం లేదు. లెక్చర్లు విమర్శించను. మీరు సెక్రటేరియట్లో కూర్చుని
అనుభవాలు దృష్టిలో పెట్టుకొని రిఫార్మ్స్ చేసుకోవచ్చు. బడ్జెట్ తయారవుతుంది.
మంత్రిగారు ఈ బడ్జెట్లో రానున్న సంవత్సరానికి ఏ డిపార్ట్‌మెంట్‌కైనా, ఏ శాఖకైన
ఎంతెంత మొత్తం ఖర్చుపెడుతున్నారో, ఎంత ఖర్చుపెట్టవలసిన అవసరం ఉన్నదో, దానికి
అసలు ఎంత, వడ్డీ ఎంత, అప్పు తీసుకొచ్చే మొత్తం ఎంత అనే వివరాల మొత్తం బడ్జెట్
రూపంలో తయారుచేస్తున్నారు. నేను ఒకసారి మా ఊరిలో, ఒక చెరువు కావాలని తుమ్మల
నాగేశ్వరరావుగారి వద్దకు పోయాను. వారి సంతకం అయిన తరువాత ఎస్టిమేట్సు శాంక్షన్
అయిన తరువాత, రిపోర్టు ఉన్నప్పటికీ రూ.5 లక్షల కొరకు ఆ ఫైల్ ఫైనాన్సు
డిపార్ట్‌మెంటుకు పోయినది. ప్రతి చిన్నమైన ఫైనాన్సు వారు శాంక్షన్ ఇచ్చే పద్ధతి
ఏమిటి? ఫైనాన్సువారిని విమర్శించటం, మంత్రిగారిని కించపరచటం కోసం కాదు నేను
మాట్లాడుతున్నది. ఈ రాష్ట్ర బడ్జెట్ అసలే అడుక్కుతినే బడ్జెట్. మనం డబ్బులు
సకాలంలో ఖర్చు పెట్టాలంటే సకాలంలో అవి అందాలి. 25 సంవత్సరాల క్రితం నేను
ఎమ్.ఎల్.ఎ.గా ఉన్నప్పుడు ఆశిరెడ్డిపల్లి చెరువు, దానినే క్రొత్త చెరువు అంటారు. దానికి
గండిపడితే రూ.3 లక్షల 50 వేల రూపాయలు కావాలన్నాము. నేను ఎన్నిసార్లు గెలిచినా,
ఓడినా క్రొత్త చెరువు తెస్తామని ఆనాడు అన్నాను. దీనికి ఏమి జరిగింది? ఈ ప్రభుత్వం
వచ్చిన తరువాత దానికి ఎస్టిమేషన్ వేయించండి. శాంక్షన్ చేస్తామని అన్నారు. ఈ రోజు
దానికి రూ.40 లక్షలు శాంక్షన్ అవసరమైనది. సుమారు మూడు లక్షల్లో అయిపోవలసినది
ఈనాడు ఇంత మొత్తంగా పెరిగింది. అక్కడ కొంత పని అయిపోయింది. 2, 3 నెలల్లో
మొత్తం పని అయిపోతుంది.

1-20 మ. కాని ఇది అందించే సందర్భం ఏమిటి? మూడున్నర లక్షల పని 45 లక్షలయింది. దీనికి ఫైనాన్స్ వారే కారణం. ఫైనాన్స్ లేదని అబద్ధాలు చెప్పడం ఒకటి. సమయానికి శాంక్షన్ చేయకపోవడం రెండవది. ఎగ్జిస్టింగ్, ఆయకట్టు, ఫ్యూచర్ ఆయకట్టు, మునిగిపోయే భూమి, తేలిపోయే భూమి ఇలా ఎన్నో క్వెరీస్ పెడతారు. ఒకటా, రెండా? ఈ క్వెరీలు వేయకపోతే ఇన్ని ఏళ్ళకు అది 45 లక్షల రూపాయలకు వచ్చేది కాదు. నేను గత నాలుగేళ్ళుగా అసెంబ్లీలో ఉంటూ ఈ నాలుగేళ్ళ నుండి నిర్వహిస్తున్న అనేక కార్యక్రమాలలో, కష్టం వంద కార్యక్రమాల విషయంలో, ఈ ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ యొక్క క్వెరీల విషయంలో సాక్ష్యం చెప్పగలను. The Finance Department is impeding the development. డెవలప్‌మెంటును నాశనం చేస్తున్నది. దానికి సంస్కరణలు లేవా? డబ్బు ఎవరిది వారికి కేటాయించండి. ఏ కలెక్టర్‌కు ఆ కలెక్టర్‌కు ఇవ్వండి. ఏ ఇంజనీర్‌కు ఆ ఇంజనీర్‌కు ఇవ్వండి. డిసెంబర్‌లో రెవ్యూ చేయండి. మిగిలితే తీసుకోండి లేదా మార్చిలోపల ఖర్చుచేయమని చెప్పండి. ఫైనాన్షియల్ డిసిప్లిన్ లేకపోవడం వల్ల డబ్బులు ఎలాగోలాగ ఖర్చవుతూనే ఉన్నాయి. పోయేవి పోతూనే ఉన్నాయి. అకౌంటెంట్ జనరల్, కాగ్‌వారు ఎన్నిసార్లు రిపోర్ట్లు ఇచ్చినప్పటికీ ఈ బడ్జెటింగ్ పద్ధతి, అకౌంటింగ్ పద్ధతుల్లో గుణపాఠాలు నేర్చుకోవలసిన అంశాలు ఎవరెన్ని చెప్పినా చెవిటివాని ముందు శంఖం ఊదినట్లుంది గాని ఆర్థికశాఖ చలనం పొందడం లేదు. దీనికి పెట్టుబడి కావాలా? కేంద్ర, రాష్ట్ర సంబంధాలు ఇందులో ఇమిడి ఉన్నాయా? అంగట్లో అన్నీ వున్నా అల్లుని నోట్లో శని ఉన్నట్లు, ప్రభుత్వాల దృష్టిలో, ఇతర సమస్యలు అనేకం ఉన్నప్పటికీ మౌలిక సమస్యలు పరిష్కారం కావడం లేదు. ఎంత తాత్సారం చేస్తే, ఎంత ఆలస్యం చేస్తే ఎంతో అభివృద్ధి దెబ్బతింటుందని మనవిచేస్తున్నాను. అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ లేద గౌరవ రెవిన్యూ మినిస్టర్‌గారు చాల కష్టపడుతున్నారు. అన్నిచట్టాలను క్రోడీకరిస్తున్నారు. మన ఉద్యోగులకు ఎంతో జీతాలు ఇస్తున్నారు. నేను ఉద్యోగులను తప్పు పట్టడం లేదు. ఫైనాన్షియల్ ఇన్‌కం ఉంది. పన్నుల ద్వారా వచ్చే ఆదాయం అంటే జనరల్ రెవిన్యూస్ కాదు ట్యాక్స్ ఇన్‌కం ఉంది, ట్యాక్స్ ఇన్‌కంలో 75 శాతం ఉద్యోగుల జీతాల క్రింద ఇస్తున్నాం. బడ్జెట్‌లో 51 శాతం ఇస్తున్నాం. ఇతర జీతాలు కలుపుకుని 65 నుండి 70 శాతం ఇస్తున్నాం. ట్యాక్స్ కలెక్షన్‌లోనే 75 శాతం ఇస్తున్నప్పుడు, అప్పుడు తీసుకు వస్తున్నప్పుడు, ఇంత సంక్లిష్టమైన ఆర్థికపరిస్థితి ఉన్నప్పుడు ఆ బరువు, బాధ్యత ముఖ్యమంత్రిగారికి మాత్రమేనా? మనందరికీ లేదా? ఎన్జీవో సంఘాలకు లేదా? ప్రభుత్వోద్యోగులకు లేదా? ఎందుకు సంస్కరణలు అమలుకావడం లేదు? ఫైలు బూజు దులిపితే, దుమ్ము దులిపితే సంస్కరణలు కాదు. ఆ ఫైలును చూసేవాడి మనసులో ఉండే బూజును దులపాలి. అప్పుడు సమస్య పరిష్కారమవుతుంది. ఒక్కొక్క ఫైలు వెనక అనేక కుటుంబాల జీవితాలు ఉన్నాయి. ఒక్కొక్క ఫైలు వెనుక అనేక గ్రామాల జీవితాలు నిక్షిప్తమై ఉన్నాయి. ఒక్కొక్క ఫైలు వెనుక వందలు, వేలమంది ప్రజలు మంచినీటి కోసం, బ్రతుకుతెరువు కోసం పడే తపన ఉంది. ఒక్కొక్క ఫైలు వెనుక వ్యవసాయం చేసుకునే పేద రైతుల జీవితాలు ముడిపడి ఉన్నాయి. అంత గుర్తెరగకూడదా? ఫైలు పారేయగానే ఫైలు బాగుపడిందా? నో. ఎన్. రాయగానే ఫైలు డిస్పోజ్ అవుతుందా?

ఏమిటీ సంస్కరణలు? ఈ సంస్కరణల మీద అనేక కమిటీ రిపోర్టులు కూడా ఉన్నాయి· రుస్తుంజీ కమిటీ రిపోర్టు, ఇంకా అనేక కమిటీ రిపోర్టులున్నాయి· అనేకసార్లు ముఖ్యమంత్రిగారు వ్యక్తం చేశారు· పరిపాలనా సంస్కరణలు తెస్తామన్నారు· మేం సంస్కరణలకు వ్యతిరేకం కాదు· మౌలిక రంగాలను సంస్కరించడానికి ఎందుకు వెనుకంజ వేస్తున్నారు? సెక్రటేరియట్‌వారు వ్యతిరేకించవచ్చు· ఘనాపాటీయైన సెక్రటరీలు వ్యతిరేకించవచ్చు· కొమ్ములు తిరిగిన ఐ·ఎ·ఎస్, ఐ·పి·ఎస్·లు మీకు అడ్డురావచ్చు· దానికి భయపడి దానిని సంస్కరించలేరా? ఆ మాత్రం అడ్మినిస్ట్రేటివ్ రిపోర్ట్సు తీసుకువచ్చే శక్తిలేని ప్రభుత్వం ఇంకెన్నాళ్ళీ ప్రభుత్వం? ప్రభుత్వం ఏమి చేస్తోంది? మళ్ళీ గెలిస్తే ఏమి చేస్తారు? ఈ రంగాలు సంస్కరణలు కోరుతున్నాయి· ఈ రంగాలు ప్రజా జీవితాలను తమగుప్పిట్లో పెట్టుకున్నాయి· ఈ రంగాలను వదిలిపెడితే మేము మిమ్మల్ని వదిలే సమస్యే లేదు· అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ మీద రిపోర్టులు ఉన్నాయి· వాటిని ఎప్పుడు ప్రారంభిస్తారు? ఎప్పుడు పూర్తిచేస్తారు? ఎప్పుడు ప్రజల్లో ఈ ప్రభుత్వం మా ప్రభుత్వం, మా సమస్యలను పరిష్కరించే ప్రభుత్వం అన్న విశ్వాసాన్ని కల్పిస్తుంది? చాలా దూరంలో ఉంది· ఇంకా దాని కోసం చేయవలసినది చాల ఉందని మనవిచేస్తున్నాను· ఈ అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ బ్యూరాక్రాట్స్ ఒక్కరితో అయ్యే పనికాదు· బ్యూరాక్రాట్స్ ఒకవైపు, ప్రజా ప్రతినిధులు ఇంకా ప్రజల భాగస్వామ్యం , ఈ ముగ్గురు పార్ట్‌నర్స్‌గా ఉండాలి· ఈ రోజు హిందూ పేపర్లో మంచి ఆర్టికల్ వచ్చింది చూడండి· మూడు 'పి'.లుండాలి· అవి ఉంటేనే అడ్మినిస్ట్రేషన్ సులువుగా నడుస్తుంది· సంతృప్తికరంగా సత్ఫలితాలనిస్తుంది· అవి లేకపోతే గవర్నమెంటు వారి దయాదాక్షిణ్యాలపై ఆధారపడాలి· అందులోనూ ఇంకొక గవర్నమెంటు, ఫైనాన్స్ గవర్నమెంటు దయాదాక్షిణ్యాలపైన ఆధారపడాలి· ఫైనాన్స్ డిపార్టుమెంటును అధిష్ఠించిన మంత్రిగారు మంచి సౌమ్యులు, స్నేహశీలి, కాని మన ఫైనాన్షియల్ పరిస్థితి చాల ఇబ్బందికరంగా ఉంది కాబట్టి ఎందుకైనా మంచిదని ముందుగా 'నో' అందాం· అవసరమయితే ఎప్పుడైనా ఎవరైనా చెబితే 'ఎస్', అందామనుకుంటారు· లేకపోతే చాల సహజంగా 'నో' అంటారు· మీరు అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ తీసుకుంటే ఫైనాన్స్‌ను రివాల్వ్ చేయండి· ఏ జిల్లాకు ఆ జిల్లాకు రివాల్వ్ చేయండి· ముందు మీరు ఇచ్చేదానిని ఇవ్వండి· సూత్రబద్ధంగా ఇవ్వండి· అప్పుడు మీకు ఇబ్బంది ఉండదు· అప్పుడు మీ చుట్టూ తిరిగే వారు ఉండరు·

ఇక భూ సంస్కరణలు అంటే ఏదో, కమ్యూనిస్టులకు వారసత్వంతో వచ్చిన లక్ష్యమని అంటున్నారు కొంతమంది· నిజానికి ఈ దేశం భూమిపై ఆధారపడిన దేశం· ఈనాటికీ 70, 75 శాతం భూమిపైనే ఆధారపడి జీవిస్తున్నారు· 50 ఏళ్ళ నుండి వందల, వేల ఎకరాలు భూస్వాములు కౌగిళ్ళలో పెట్టి చేయిస్తున్నారు· భూ సంస్కరణలు అంటే ఫ్యూడల్ సాంప్రదాయాన్ని తెగగొట్టడమే కాదు· ఇప్పటికీ నేను రోజూ కనీసం ఒకటి, రెండు చూస్తూనే ఉన్నాను· ఈనాం అబాలిషన్ యాక్టు, జాగీర్ అబాలిషన యాక్టు, ఎస్టేట్ అబాలిషన్ యాక్టు ఇది ఆంధ్రా ఏరియాలో, ఉంది· ఈ చట్టాల క్రింద నలిగిపోతున్న వందల, వేల వ్యవసాయ కార్మికులున్నారు· ఈ చట్టాలను తప్పించుకొని భూస్వాములు

పెద్ద పెద్ద వ్యాపారాలు, ఉద్యోగాల్లో ఉండి ఈ పేదవారిని ఏడిపిస్తున్నారు. ఈ చట్టాన్ని వాళ్ళ కాళ్ళ క్రింద పెట్టుకుని, పేదవారి మెడమీద పెట్టి తొక్కేస్తున్నారు. మొత్తం సాగు క్రింద ఉన్న భూమి రెండు శాతమో, మూడు శాతమో మాత్రమే ఉండవచ్చు. ఏది యేమైనా ఆ పేదవారి గతి ఏం కావాలి? వారి జీవనాధారం సంగతి ఏమిటి? వారి జీవిత సంతృప్తి కొరకు, వారి జీవితావసరాల కొరకు ఈ చట్టాలను జనరలైజ్ చేసి ఒక్క కలం పోటుతో వాటిని రద్దుచేస్తే పేదవారందరికీ భూములు పంచిపెట్టకూడదా? ఇంకా పేదరికాన్ని దారిద్ర్యాన్ని సశేషంగా ఉంచాలా? భూసంస్కరణలు అంటే మన రాష్ట్రంలో టినెన్సీ యాక్టు. టినెన్సీ యాక్టు ఉపయోగించుకొని 10 ఎకరాలు, 20 ఎకరాలు, 50 ఎకరాలు గలవారు కూడా వేరే వృత్తులు చేసుకుంటూ కౌల్దారులకు ఇస్తున్నారు. ముఖ్యంగా డెల్టా ప్రాంతంలో ఈ పద్ధతి ఉంది. టినెన్సీ యాక్టు ఉంది కదా, దాని కిందికి వద్దామంటే అందులో రికార్డు ఉండదు. వారి పేరు రాయరు. కౌల్దారును ఎలా కౌల్దారువయ్యావంటే మూడువాడి అంటాడు. వారికి హక్కులుండవు. అధికారులకు మొరపెట్టుకుంటే కాగితాలేవి, పట్టాలేవి, లెక్కేది అని అడుగుతారు. అందువల్ల కౌల్దారుల సంస్కరణలు చాల అవసరం. దానిని అమలుపరచే సిబ్బంది అవసరం. కొన్ని లక్షల మంది కౌల్దారులున్నారు. వారికి కడుపునిండా తిండి ఇవ్వండి. 50 శాతం భూస్వాములకు పోతుంది. కుంటెదారుల్లో 70 శాతం పోతుంది. ఈ దైన్య పరిస్థితి లేదా? ఇది ప్రత్యక్ష సమస్య కాదా? ఎందుకు విస్మరిస్తున్నారు? ముట్టుకుంటే కొంతమందికి కోపం వస్తుంది కదా? భూస్వాముల పక్షపాతం అంటే అదే అర్థం. ఎవరికీ కోపం రానివ్వకుండా, నొప్పించక తానొవ్వక తప్పించుకుపోయి ప్రజలను వదిలేద్దామా? మీరు కొంతమందిని నొప్పించక తప్పదు. దుర్బుద్ధి గల వారిని భూస్వాములను, ప్రజల శ్రమను కాజేసేవారిని అవసరమైన విధంగా ఇబ్బంది పెట్టి ఖచ్చితంగా నిలబెట్టి సమస్యలను పరిష్కరించండి. అలా చేయకపోతే రిపోర్టు రావు.

1-30 మ. దేవాదాయ భూములు సుమారు మూడు లక్షల ఎకరాల మేరకు ఉన్నవి. నాలుగైదు లక్షల మంది రైతులు బ్రతుకుతున్నారు. కొంతమంది భూస్వాములు రెండు, మూడు వందల ఎకరాలను స్వాధీనం చేసుకున్నారనే ప్రచారం ఉంది. నిజమే, వాస్తవంగా ఎవరైతే దేవాదాయ భూములను సేద్యం చేస్తున్నారో వారి పేర్లను నమోదు చేయండి. కౌలును వసూలుచేయండి. కౌలును పెంచకూడదని అనడం లేదు. కొద్దో, గొప్పో పెంచండి. ఈ భూమి మీద బ్రతికే కౌలుదారులు, రైతుల రక్త మాంసాలు, చెమటమీద ఈ రోజు ఎండోమెంట్ డిపార్ట్‌మెంట్ అధికారులు, అసిస్టెంట్ కమీషనరు, డెప్యూటీ కమీషనర్ తదితర ఎంతోమంది అధికారులు బ్రతుకుతున్నారు. కొన్ని వేల మంది అడ్వకేట్లు బ్రతుకుతున్నారు. వీరికి యిది తప్ప మరొక మార్గం లేదు. ముఖ్యమంత్రిగారు తలుచుకుంటే అన్నిపార్టీల ప్రతినిధులను పిలిపించి మీటింగుపెట్టి ఒక రెండు గంటలు కూర్చుంటే అన్నీ సక్రమంగా అమలుచేయవచ్చు. ఈ చట్టాలను సంస్కరించండి. అమలుపరచండి అని మేము రిమైండు చేస్తూనే ఉన్నాం. ఆరు నెలల్లో అమలు చేయవచ్చు. లక్షల మందిని విముక్తి చేయవచ్చు. ఉత్పత్తి పెరుగుతుంది. నా భూమి అనే విశ్వాసంతో, నమ్మకంతో కష్టపడి పనిచేస్తారు. కౌలుదార్ల సమస్యను పరిష్కారం చెయకుంటే ఈ భూసంస్కరణల సమస్య పరిష్కారం కాదు.

ఇక సీలింగ్ చట్టం గురించి మాట్లాడితే, ఈ విషయంపై ఎన్.టి. రామారావుగారికి నాకు వాగ్వివాదం జరిగింది. బినామీ పేర్లమీద దాచుకున్న భూములు కొన్నిలక్షల ఎకరాల్లో ఉన్నాయి. సీలింగ్ యాక్టును అమలుచేయండి. సవ్యారిద్ధం చేయండి. సీలింగ్ చట్టానికి అనుగుణంగా, దాచుకున్న భూములను వెలికితీయండి. ఈ విషయంపై సుప్రీంకోర్టు జడ్జిమెంట్ కూడా ఉంది. ఈ చట్టాన్ని అమలుచేయడానికి కలెక్టర్లకు అధికారాలున్నాయి కొంతమంది రాజకీయనాయకులకు, భూస్వాములకు యిబ్బంది కలుగవచ్చు. మీరు వారి యిబ్బందులకు భయపడి దీన్ని విస్మరిస్తే, అది ఏ మాత్రం సంస్కర్త లక్షణం కాదు. ఈ భూములను బయటకి తీసుకురావడానికి ఒక ల్యాండ్ కమీషనర్‌ను వేయండి, జిల్లాకు ఒక కమిషన్‌ను వేయండి, అందులో భూసంస్కరణల మీద విశ్వాసం ఉన్నవారిని సభ్యులుగా వేయండి, సంబంధిత రికార్డులను చూసి, పరిశీలించి నిర్ణయం తీసుకోవచ్చు.

వనసంరక్షణ సమితుల విషయం బాగానే ఉంది. వ్యతిరేకిస్తున్నామని చెప్పడం లేదు. అనుభవంలో వచ్చిన అనుభవాలు ఏమిటి? యింకా వందల వేల వన సంరక్షణ సమితుల అవసరం ఉంది. వీటిని ఏర్పాటు చేసిన చోట ఏమి అనుభవం వచ్చింది? ఫారెస్టు వాళ్ళు ఏమంటున్నారు, రెవెన్యూ వాళ్ళు ఏమంటున్నారు, కార్మికులు ఏమంటున్నారు. అంత పంట పండించిన వారికి ప్రభుత్వం ఏమి ప్రోత్సాహం అందించిందో చర్చలు చేయండి. సీలింగు భూములు, దేవాదాయభూములు, పాత చట్టాల నుంచి అదేవిధంగా చట్టాల క్రింద సలిగిపోతున్న భూములకు సంబంధించి సమగ్రంగా పరిశీలన జరిపితే, ఈ పేదర్కులంతా యాజమాన్య వ్యవస్థ నుంచి విముక్తిపొంది నిట్టూర్పు విడుస్తారు. అది అవసరం లేదా? అది ప్రజాస్వామ్యంలో భాగం కాదా? ఈ విషయాలను పట్టించుకోకుండా మీరు కాలయాపన చేస్తే మిమ్ముల్ని ఆ దెయ్యం వదిలిపెట్టదు, తక్షణమే ఆలోచించి సంస్కరణలు చేయండి.

ఇదివరకే మనవి చేశాను, విద్యా విషయంలో, ఆరోగ్యం విషయంలో అమర్త్యసేన్ కూడా చెప్పారు. అయనేకాదు అందరూ చెప్పారు, ప్రపంచబ్యాంకు కూడా అంగీకరించింది కాని ఈ రంగంలో మన రాష్ట్రం సగానికి సగం వెనుకబడి ఉన్నది. తక్షణమే ఈ రంగానికి అవసరమైన నిధులను విడుదల చేయాలి. స్కూలు బిల్డింగులు కట్టించాలి. మీరు స్కూల్సులో టీచర్లను అపాయింట్ చేశారు, దానికి ఆ విషయంలో ప్రభుత్వాన్ని అభినందించ వలసిన అవసరం ఉన్నది. లక్షకు పైగా టీచర్లను పెట్టారు, నాలుగు లక్షల స్కూల్సును పెట్టారు. నా నియోజకవర్గంలో నాలుగు వందల టీచర్ల పోస్టులు భర్తీ కావలసియుంటే అవన్నీ భర్తీ అయ్యాయి, సంతోషం, యిందులో సందేహం లేదు. అయినా యింకా యిబ్బందులు చాలా ఉన్నాయి, బిల్డింగులు లేవు, అక్కడ ఫర్నీచర్, అటెండర్ల అవసరం వుంది, స్కూల్సులో మంచినీళ్ళు లేవు, ఆడపిల్లలకు మరుగుదొడ్లు లేవు, ఈ విషయాలపై దృష్టిని కేంద్రీకరించండి. మరుగుదొడ్ల విషయం ప్రధానమైనది, చిన్నపిల్లలు ఒకరిని చూసి ఒకరు ఎక్కడపడితే అక్కడ మల, మూత్ర విసర్జన చేస్తుంటే చూస్తూ కూర్చోవాలా? మనకు నాగరికత లేదా? తక్షణమే సంస్కరించవలసిందిగా కోరుతున్నాను.

గవర్నర్‌గారి ప్రసంగంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని చెప్పారు. అతిశయోక్తి చెప్పారు. మినిమమ్ వేజెస్‌ను అమలుపరుస్తున్నామని చెబుతున్నారు. ఎక్కడ అమలుచేస్తున్నారు? వ్యవసాయ కార్మికులకు మినిమమ్ వేజెస్ ఎంత ఇస్తున్నారు? రియల్ వేజెస్ ఒక గ్రామంలో నెలకు రూ.1500 లు ఉండవచ్చు. మరొకచోట వెయ్యి. యింకొక చోట అయిదు వందలు ఉండవచ్చు. అసలేమీ యివ్వకుండా ఎగనామం పెట్టే వాళ్ళు ఉండవచ్చు, యిబ్బందులు పెట్టేవాళ్ళు కూడా ఉండవచ్చు కోట్లమంది వ్యవసాయ కార్మికులున్నపుడు కనీస వేతనాలను ఎందుకు రివైజ్ చేయడం లేదు? ఐదేళ్ళకు ఒకసారి రెవ్యూచేసి రివైజ్ చేయాలి. ఈ విషయానికి సంబంధించి కేంద్రంలో, రాష్ట్రంలో చట్టం లేదా? వాడు చేసిన కష్టానికి, పండించిన పంటకు వాడికి వాటా లేదా? వాడితో కష్టం చేయించుకొని ఏదో కొంత డబ్బు ఇస్తున్నారు భూస్వాములు. మీరు ఎవరికోసం పాటుపడు తున్నారు? సబ్సిడీ రూపేణా నాలుగు రూపాయలకో, ఐదు రూపాయలకో కిలో బియ్యం యిచ్చి వాడి కడుపు నింపుతారా లేక వాడంతటికి వాడే వంద కిలోలు పండించుకునే పరిస్థితి కల్పిస్తారా? . ఉపాధి కల్పించి మినిమమ్ వేజెస్ యిప్పించినట్లయితే వాడు మీ సబ్సిడీ కూడా అడుగడు. అదేవిధంగా అప్పులుచేసి ఖర్చు చేయవలసిన అవసరం మీకు రాదు. ఉత్పత్తులు పెరగాలి, పెరిగిన ఉత్పత్తి పేదవాడికి చేరాలి. వారు లేకపోతే మీకు వేరే దిక్కులేదు. కఠినంగా మాట్లాడుతుంటే క్షమించండి. మిత్రులు కాబట్టే యింత కఠినంగా మాట్లాడాలని పిస్తోంది.

ఈ రోజు నాకు ఒక పోస్టుకార్డు వచ్చింది. ప్రస్తుతం నా జేబులో ఉంది. రాజేశ్వరరావుగారూ మీరు అసెంబ్లీలో మాట్లాడుతుంటారు. 'మేము చేనేత కార్మికులం' అని దాన్ని రెడ్ యింకుతో అండర్‌లైన్ వేశారు. మా సమస్యల గురించి ప్రభుత్వానికి తెలియ జేయండని వేడుకున్నారు. మాకు పోటీ పవర్‌లూమ్స్, మాకు పోటీ టెక్స్‌టైల్ యిండస్ట్రీ; మాకు పోటీ కోఆపరేటివ్ సొసైటీ నాయకులని వారు అంటున్నారు. మమ్మల్ని పట్టించుకోకపోతే మా గతి ఏమటని అంటున్నారు. వారికి కనీస వేతనాల సంగతి దేవుడెరుగు. అధ్యక్షా, నేను సిరిసిల్ల నియోజకవర్గం నుంచి వచ్చాను. నియోజకవర్గం హెడ్‌క్వార్టర్సు సిరిసిల్లలో 45వేల మంది చేనేత కార్మికులున్నారు. యిక్కడి నుంచి వెళ్ళగానే వారి దర్శనం, వారి బిడ్డల అనారోగ్యాలు, వారి కష్టాలు నాకు నిదర్శనం. రాష్ట్రంలో, దేశంలో వ్యవసాయం తర్వాత చేనేత పరిశ్రమ ప్రధానమైనది. అది సంస్కరణలకు నోచుకో కూడదా? ఇది దుమ్ముకాదు దులపడానికి, సువాసన అందించడానికి. ఎనిమిది గంటలు భార్యా పిల్లలతో పనిచేస్తే రోజుకు కనీసం వంద రూపాయలు కూడా రావు. నా నియోజక వర్గంలో మగవానికి రూ.25లు రావు, ఆడబిడ్డలు బీడీలు చేసుకొని రూ.35 నుంచి 40 దాకా సంపాదిస్తారు. అది కూడా ఆరోగ్యం ఉంటేనే. జ్వరం వస్తే రెండు, మూడు రోజులు పస్తులు కూడా ఉండవలసి వస్తుంది. ఈ పరిస్థితి యిప్పటికీ ఉన్నది. పొయ్యిలోంచి పిల్లి లేవడం లేదు. ఆడపిల్లలు బాధలు పడుతున్నారు. యిలాంటి కుటుంబాలు లక్షల్లో ఉన్నాయి. వీరెప్పుడైనా మీరు దృష్టి సారించలేరా? వీరికి కనీసం వేతనం గ్యారంటీ చేయండి. వారికి యిచ్చే లోన్లను వెంటనే యివ్వండి. కేంద్రప్రభుత్వంతో ఈ విషయం గురించి

వర్తింపచేయండి. కనీస వేతనాలు యివ్వకుండా ధిక్కరించిన వారికి శిక్ష వేయండి. జైలుకు పంపించండి. మీ దృష్టి పేదవారిమీద, వారి రక్తం, చెమట, కష్టాల మీద ఉండాలేగాని పై పై కుడుపులు పనికిరావు. ఎంతో జనబాహుళ్యం ఉంది. వారి గురించి ఆలోచించవలసిందిగా మనవిచేస్తున్నాను.

1.40 మ. ఇక పంచాయతీరాజ్ వ్యవస్థ ఉంది. బాగా జరిగింది. 73, 74 సవరణల క్రింద మార్పులు చేసుకొన్నారు. పంచాయతీరాజ్ అన్నప్పుడు తప్పకుండా ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీవారు వస్తారు. తెలుగుదేశం పార్టీవారు వస్తారు. అదేవిధంగా ఇండిపెండెంట్స్ వస్తారు. మరొకరు వస్తారు. మన దృష్టి అందరిపై సమానంగా ఉండాలి. అన్ని మతాలను సమానంగా చూడాలని ఎట్లా చెపుతామో అట్లాగే అన్ని పార్టీలను కూడా ప్రజలు ఎన్నుకొన్న తరువాత సమానంగా చూడాలి. ప్రజాస్వామ్యంలో ఆ విధమైన గౌరవం ఇవ్వాలి. కాని అదేమో కాని ఇతరుల పట్ల ఒకింత కోపంతో ఉన్నారు ఏలినవారు. పంచాయతీ సర్పంచులకు అధికారాలు ఇవ్వమంటే తప్పకుండా ఇస్తామంటున్నారు. కమిటీలలో అధ్యక్షులుగా వారిని పెడతామంటున్నారు. జన్మభూమి కమిటీలలో పెడుతున్నారు. మరొకదానిలో పెడుతున్నారు. అయితే ఇలాంటి వ్యవస్థ ఇప్పుడు వచ్చింది కాదు. మహాత్మగాంధీ కలలు కన్నది కాదు. భారతదేశ పూర్వ చరిత్రలో, ప్రపంచ వ్యాపిత చరిత్రలో ప్రకృతి సిద్ధంగా సామాజిక జీవితాన్ని ప్రారంభించిన మానవులు మొదట రూపొందించుకున్న వ్యవస్థ అది. అత్యంత పరిశుభ్రమైన, ప్రజాస్వామ్యానికి పునాది అయిన వ్యవస్థ అది. వారికి హక్కులు ఇవ్వాలి. వారికి 29 ఐటమ్స్ ఇచ్చారు. 11వ షెడ్యూల్ అని చెప్పారు. రాజ్యాంగంలో చెప్పారు. అవన్నీ ఇచ్చివేయండి. వారు తప్పు చేస్తే అనుభవించనివ్వండి. వారు తప్పు చేస్తే కలక్టర్లు ఉన్నారు. అధికారులు ఉన్నారు. మీరూ, మేమూ, మనమంతా ఉన్నాం. వారికి ట్రయినింగ్ ఇద్దాం. ఈనాడు సర్పంచ్ పదవులు మహిళలకు, బి.సి.లకు, ఎస్.సి.లకు, ఎస్.టి.లకు ఇచ్చారు. అట్లాగే అధికారాలు కూడా ఇవ్వండి. కాని అందుకు ఏవో కండిషన్స్ పెట్టి ఆలస్యం చేసే ప్రయత్నం చేస్తున్నారు. అది మాత్రం సరైనది కాదు. రాజ్యాంగంలో 11వ షెడ్యూల్‌లో పేర్కొన్న అధికారాలను, విధులను, బాధ్యతలను అక్షరాలా పుస్తకంలో పెట్టి వారికి అప్పగించండి. ఆలస్యం చేస్తే అమృతం విషం అవుతుందని మరొకసారి మనవిచేస్తున్నాను. ఈ సందర్భంలో కేరళలో ఒక మంచి కమిటీ ఏర్పాటుచేసారు. కలకత్తాకు చెందిన డాక్టర్ సత్యబ్రతాసేన్ గుప్తా 1996లో అక్కడ యునైటెడ్ లెఫ్ట్ ఫ్రంట్ గవర్నమెంట్ వున్నప్పుడు రిపోర్టు ఇచ్చారు. కేరళ లెఫ్ట్ ఫ్రంట్ గవర్నమెంట్‌వారు అమలుచేసారు. అందులో సంపూర్ణమైన ప్యాకేజ్ ఉంది. ఆ రిపోర్టును కూడా తెప్పించుకోండి. ఇవన్నీ మీకు తెలియనివి కావు. అవసరమైతే ఆ రిపోర్టును కూడా తెప్పించుకోండి. ఎలాంటి అరమరికలు లేకుండా పంచాయతీరాజ్ బోర్డులకు అన్ని అధికారాలు ఇవ్వండి. పంచాయతీ బోర్డు అధ్యక్షులుగాని, జిల్లా పరిషత్ అధ్యక్షులుగాని ఏం చేస్తున్నారో నాకుతెలుసు. అందరు కాదు కాని కొందరు ఉన్నారు. ఒకానొక ఘనుడు ఉన్నాడు. అతనికంటె ఘనుడు ఆచంట మల్లన్న అన్నట్లు అతను ఉన్నాడు. టీచర్ల ట్రాన్స్‌ఫర్లలో ఏం చేస్తున్నారో మీకు తెలుసు. ఇప్పుడు కౌన్సిలింగ్ పెట్టారు. కౌన్సిలింగ్ అనేది చాలా మంచిది. అయితే దానివెనుక నడుస్తున్నది కన్సల్టెన్సీ

ఫీజు. ఆ జిల్లా పరిషత్ అధ్యక్షులు నా దృష్టిలో ఉన్నారు. అతను ఎవరో మీరు ఊహించు కోవచ్చు. అతని పేరు పత్రికలలో రాని రోజంటూ లేదు. ఆ మహానుభావుడు ఎన్నో కోట్లు సంపాదించుకొన్నారు. మేము ఎన్నో సందర్భాలలో మంత్రులకు, ముఖ్యమంత్రిగారికి కూడా చెప్పాం. మీకంటె ఎక్కువ నాకు తెలుసు. ఏమీ అంత నిస్సహాయులయిపోయారా, నిర్భాగ్యులైపోయారా ఈ ప్రజలు. ఏమైనా చేస్తారని మేము సగర్వంగా చెప్పుకొనే ముఖ్యమంత్రిగారు ఈ చిన్న పని చేయలేరా? అందులో పార్టీ రాజకీయాలు వస్తాయా? ఏ పార్టీ; టీ పార్టీనా మీది. కాంగ్రెస్ పార్టీనా మీది? మీరు చేసిన వాగ్దానాలు, మీ సిద్ధాంతాలు, మీరు నిర్వహించే ట్రయినింగ్ క్లాసులు చూస్తుంటే తప్పనిసరిగా యావత్ భారతదేశంలో నూతన ఒరవడితో, నూతన శక్తితో ఒక పార్టీని సంస్కరిస్తున్న అభిప్రాయం మాకు కలుగుతోంది. దానిని మీరు కాపాడుకొంటారా లేక దానిని కూడా మూడు, నాలుగు. రోజుల గారడీగా మారుస్తారా? ఇప్పటి సంస్కృతి బాగా లేదు. ఎందుకంటే మండల టి.సి.లు సంఘం పెట్టుకొని వచ్చి అడుగుతారు. మా సంఘం తరఫున మా మొదటి డిమాండు 500 రూపాయల జీతం ఇవ్వాలనేది అని చెపుతారు. మా సంఘం తరఫున మొదటి డిమాండు జిల్లా పరిషత్‌లో మీ కుర్చీ ప్రక్కనే మాకు కుర్చీ వేయాలి. అంటే ఎం.ఎల్.ఎ. ప్రక్కనే కుర్చీ వేయాలి అంటారు. ఈ విధంగా పదవులు, కోరికలు పెరిగిపోయాయి. అధికారం కావాలంటారు. కొన్ని అధికారం వుంటే ఏమైనా చేస్తారా అనుకొంటే కేవలం స్వార్థం కోసం, డబ్బు సంపాదన కోసం అధికారాన్ని ఉపయోగించుకొంటున్నారు. ఇకపోతే పంచాయత్ ఎన్నికలలో మీరు రిజర్వేషన్లు కల్పించడం మొదటి ప్రయోగం. మీరు మొదటిసారి రిజర్వేషన్లు కల్పిస్తే మా ప్రాంతంలో ముగ్గురు, నలుగురు మహిళలు అధ్యక్షులుగా వచ్చారు. అనేకమంది సర్పంచులుగా ఎన్నికయ్యారు. టి.సి.లు గెలిచారు. అయితే మండల మీటింగుకు అక్కడ చాలామంది మగవాళ్ళు కూర్చోవడం చూసి నాకు ఆశ్చర్యం వేసింది. ఏమయ్యా, మీది ఏ ఊరు. ఏమిటి అని అడిగితే నా భార్య సర్పంచు అన్నారు. ఇలా చాలామంది మగవాళ్ళు చెపితే మీరు దయచేసి ఇక్కడనుంచి లేవండి. మీకు బయట కుర్చీలు వేసాం. కూర్చోండి అని చెప్పాను. మీరు బయట కూర్చుని మీ భార్యలను లోపల కూర్చోబెట్టండి. వారికి నేను పాఠాలు చెపుతానన్నాను. అలా మహిళలు మీటింగులో కూర్చున్నారు. రెండు, మూడు మీటింగ్స్‌వరకు సిగ్గుతో నాకు మొహం చూపించలేక ఉన్న మహిళలు ఇప్పుడు మమ్మల్ని నిలదీసే పరిస్థితికి వచ్చారు. నేను మీటింగ్‌కు వెళ్ళగానే మహిళలు లేచి నిలబడి ఇక్కడ మనం అల్లరిచేస్తున్నట్లుగా ఏం చేస్తున్నాము. ఎప్పుడు చేస్తాము. ఏం వాగ్దానాలు చేస్తున్నాము. ఏమి పరిష్కారం చేస్తున్నాము. అని నిలదీసే శక్తి మహిళా లోకానికి వచ్చింది. మూడు సంవత్సరాలు కాలేదు. అప్పుడే వారికి ఆ శక్తి వచ్చింది. అంటే నిద్రాణమై వున్న స్త్రీ శక్తిని, ఆదిపరాశక్తిని మేలుకొలిపితే తప్పకుండా మన అభివృద్ధికి ఉపయోగపడుతుంది. అందువల్ల ఆ రంగంలో సంస్కరణలు చేయాలి. వారికి అధికారాలు ఇవ్వాలి. కాని వారికి అధికారాలు ఇవ్వడంలేదు. వారికి అధికారాలు ఇస్తే ఏమౌతుందో అన్న భయం అవసరం లేదు. అందువల్ల మీరు సంస్కరణలు చేయాలి. ఈ 11వ షెడ్యూల్‌లో వున్న అధికారాలను వారికి ఇవ్వండి. తప్పు చేస్తే శిక్షించండి.

ఇక మరొక బాధాకరమైన విషయం గురించి చెపుతాను. మీరు నాతో ఏకీభవిస్తారని నమ్ముతున్నాను. నేను ప్రభుత్వంయొక్క చిత్తశుద్ధిని శంకించడం లేదు. మాధవరెడ్డిగారూ, మీరు పోలీసు మంత్రిగా చాలా కష్టపడుతున్నారు. చాలామంది దుర్మార్గులు, దుష్టులు, సంఘ విద్రోహులు మిమ్ములను చూసి సరెండర్ అవుతున్నారు. కాని పోలీసు డిపార్ట్‌మెంట్ మాత్రం మీకు సరెండర్ కావడంలేదు. పోలీస్ హెడ్ కానిస్టేబుల్ మొదలుకొని, సబ్-ఇన్‌స్పెక్టర్ మొదలుకొని పై స్థాయివరకు చాలా అనుభవం ఉన్న అధికారులు మనకు ఉన్నారు. మన రాష్ట్రం గర్వించదగ్గ అధికారులు ఉన్నారు. ఇతర రాష్ట్రాలలో మంచి పేరు పొందిన అధికారులు ఉన్నారు. కాని ఎందుకో ఈ చట్టం ఈ విధంగా తయారౌతోంది. విషపూరితమైపోతున్నది. మంచి మాటలు మాట్లాడడంగాని, గౌరవంగా మాట్లాడడం అనేది లేనే లేదు. ఇవి ఉర్దూలో మాట్లాడారంటే చెప్పడానికి వీలులేదు. వారిదొక ప్రత్యేక భాష. ఈ భాషను మార్చడానికి ఎన్నో కమిషన్లువేసారు. పోలీసు కమిషనుల రెండు, మూడు ఉన్నాయి. మొన్ననే విజయరామారావుగారిని పిలిచి మాట్లాడితే చట్టాలను మార్చమని చెప్పలేదు. మొదట పోలీసుల ప్రవర్తనను మార్చాలన్నారు. వారు మర్యాదపూర్వకంగా మాట్లాడేటట్లు చూడాలి. పంచాయతీ సర్పంచులుగాని, ఎం.ఎల్.ఎ.లు గానీ, ఏ ప్రజా ప్రతినిధులతోనైనా, సామాన్య ప్రజలతో కూడా మర్యాదగా వ్యవహరించాలంటే అది యింకా అమలులోకి రావడంలేదు. ఆ లాఠీ ఉంటే నేమి, ఆ ఖాకి డ్రెస్ ఉంటే ఏమి ఆ డ్రెస్‌లో వున్నది మానవుడే కదా? వారిని కంట్రోల్ చేసేశక్తి మానవులకు లేదా? మనమంతా ఇక్కడ నవ్వుతూ, చూస్తూ కూర్చోవలసిందేనా? అందువల్ల ఇక ఎంత మాత్రం ఆలస్యం చేయడానికి వీలులేకుండా పోలీస్ రిఫామ్స్‌ను అమలుపరచండి. తెల్లవారి లేస్తే వాడి దర్శనం. నేను ఫోన్ చేస్తే సరే అంటారు. మీరు చాలా పెద్ద మనుషులు, అనుభవజ్ఞులు, కేసులో ఏ మాత్రం మీరు జోక్యం చేసుకోరు. మీరు మంచివారు అంటారు. అయితే ఎన్ని లక్షలు తిన్నా, ఎంతమందిని తన్నినా, ఎంతమంది ప్రజా ప్రతినిధులను అవమానించినా పట్టించుకోకుండా వుండే పద్ధతి వుంటే అది నాకు అవమానం కాదా? నేను వంద కేసులు వస్తే అందులో ఒకదాని గురించి చెపితే మంచిది సార్ అంటారు.

1.50 మ. పోలీసుల ప్రవర్తనలో లంచగొండితనానికి పెట్టింది పేరు అక్కడ. ఇంత నాగరిక ప్రపంచంలో 50 ఏళ్ల స్వాతంత్ర్యానంతరం ఇలాంటి పోలీసు వ్యవస్థను ఏమాత్రం క్షాళన చేయకుండా, సంస్కరణలు చేయకుండా వున్నారు. దుర్మార్గులు, ఎక్స్‌ట్రీమిస్టులు, సంఘ వ్యతిరేకులు ఉన్నారు. వారి బూచి చూపి క్షమించే పరిస్థితి చేస్తే నేను ఎవరిని క్షమించదలచుకోలేదు. దయచేసి శక్తియుక్తులను కేంద్రీకరించి, శ్రీ విజయరామారావుగారు ప్రవేశపెట్టిన సంస్కరణలు, సిద్ధాంతాలను అమలుపరచడం ప్రారంభించండి? అప్పుడు సమాజంలో విశ్వాసం వస్తుంది. పోలీసు స్టేషన్లచుట్టూ వెళితే కేకలు, గావుకేకలు, పెడబొబ్బలు వినిపిస్తుంటాయి. ఏమిటీ అంటే – తంతున్నారు; ఏమిటి అంటే – కొడుతున్నారు; ఎందుకు కొడుతున్నారు అంటే, ఉత్తినే.– రాక్షసులు వారు. ఈ పద్ధతిలో వినలేక వస్తున్నాము. కారణం, నక్సలైట్లుగాని, ఎవరుగాని కారని మనవిచేస్తున్నాను. యీ సంఘాన్ని సంస్కరించే బాధ్యత ప్రభుత్వం చేతిలో ఉన్నది. తప్పించుకొవడానికి వీలులేదు. నక్సలైట్లు ఎన్నో తప్పులు చేస్తున్నారు.

చట్టబద్ధంగా నాగరిక ప్రపంచాన్ని – సివిలైజేషనను దృష్టిలో పెట్టుకుని, శిక్షలు వేయండి? దానిబదులు స్వైరవిహారం, అరాచకం, దౌర్జన్యం చేయడం కాదని మనవిచేస్తున్నాను. వారిని కాల్చి పారేస్తున్నారు. షేర్ ఎన్‌కౌంటర్లు వస్తున్నాయి. వారిని హైదరాబాదుకు తెచ్చి కాల్చారు. 10 మందిని, ఐదుగురిని సంఖ్య ఎక్కువ చేయాలనిగాని అనుకుంటున్నారు. టెలిఫోనులో మాట్లాడితె విన్నాను. ఏమిటి అని అంటే, నా నెంబరు యీ నెలలో 3. నీ నెంబరు 6. 6 అయితే ప్రమోషను వస్తుంది. సర్వీసులో పైకి పోవడానికి యీ నెంబర్లు, ఎన్‌కౌంటర్లు సంఖ్య పెంచుతున్నారు. దయచేసి యీ పరిస్థితిని గమనించండి. పోలీసులు సమాజానికి ప్రాథమిక సేవకులు. ఆ సర్వీసు మోటోతో వుండాలి. వారికి సర్వాధికారాలు ఇచ్చారు. వారికి చక్రవర్తులకు ఉండే అధికారాలు రారాజులకు ఉండే అధికారాలు ఇవ్వడానికి వీలులేదు. ప్రజాస్వామ్యంలో అనుమతించకూడదని, అది కూడా దృష్టిలో పెట్టుకోవాలని మనవి చేస్తున్నాను. అధ్యక్షా, 40 కార్పొరేషన్లు వున్నాయి. ప్రభుత్వ రంగ కార్పొరేషన్లలో 3 1/2 లక్షల మంది కార్మికులు ఉన్నారు. కొన్ని వందల కోట్లు పెట్టుబడితో పెట్టిన కార్పొరేషన్స్ ఉన్నాయి. ప్రతి సంవత్సరం రూ.400 – 500 కోట్లు నష్టం వస్తోంది. నాలుగు, అయిదు వందల కోట్లు రూపాయలు పనికిరాని కార్పొరేషన్లలో ఉద్యోగస్థుల జీతాలు ఇస్తున్నారు. వాటిద్వారా ఉత్పత్తిచేసే అవకాశం వుంది. ఒక కమిటీ వేశారు. సుబ్రహ్మణ్యంగారితో కమిటీ వేశారు. చర్చిస్తామన్నారు. రెండు, మూడేళ్లు అయింది. ప్రజాప్రతినిధులను బెదిరిస్తున్నారు. టిక్నాలజీని మార్చాలి. అవి అన్నీ కూడా చెప్పాలి. ఏవి అయితే పూర్తిగా పనికిరావో వాటిని రద్దు చేయాలి. వాటిని అఖిలపక్ష సమావేశంలో పెట్టండి. వారికి అప్పగించండి.

రెండవది – నదీ జలాల సమస్య గురించి చెపుతాను. ప్రాజెక్టుల సమస్యల గురించి వర్ణించడం, చర్విత చర్వణం అవుతుంది. కాబట్టి చెప్పదలచుకోలేదు. తెలుగు గంగ– రాయలసీమలో, హంద్రి, నీవా, గాలేరు, నగరిగాని అనేక ప్రాజెక్టులను మీరు శంకుస్థాపన చేశారు. ఒకటి, రెండు వాటికి నేను సి.ఎం.తో పాటు వెళ్లాను. రెండు సంవత్సరాలు అయింది. అలాంటి వాటికి ఎందుకు శంకుస్థాపన చేశారు. చేసిన తరువాత ఖర్చు చేయాలి కదా? చివరకు మోసం చేశారు వాటిని ప్రక్కకు పెట్టడం బాధ కలుగుతుంది. తెలంగాణా ప్రాంతంలో గోదావరి, ఇచ్చంపల్లి ప్రాజెక్టు గురించి ఆందోళన చేశాము. వారు చేశారు. మీరు చేశారు. ఇంకా ఎవరు చేయాలి? ఈ సమావేశంలో చర్చకు పెడతామన్నారు. గోదావరి జలాల గురించి సమయం తీసుకున్నాము. గోదావరి జలాల సద్వినియోగం చేస్తే తెలంగాణా ప్రాంతం, రాయలసీమ, ఇచ్చంపల్లి ఎత్తిపోతలద్వారా 40 లక్షల ఎకరాలకు వచ్చే 5–15 ఏళ్లు అయినా ప్రయత్నించి సాగు నీరును అందించండి? చేతల్లో చూపించండి? ఒక పథాన్ని, చిత్రాన్ని చూపించండి? అన్ని ప్రభుత్వాలు చేస్తాయి ; మీరు చేయవచ్చు; మరొక ప్రభుత్వం చేయవచ్చు కదా? ప్రధానమైన నీటివనరు గోదావరి జలాలు తప్ప వేరే లేవు. తరువాత చర్చిస్తాము. కమ్యూనిస్టు పార్టీలో ముఖ్యమైన మౌలికమైన విషయాలు, అసాధారణ ఫండమెంటల్స్ ఉన్నాయో, మేము చేసిన సంస్కరణలను గుర్తించడం లేదు. సందేహం కలుగవచ్చు, మేము సామాన్య పౌరులు, మానవులు గురించి, వారి చైతన్యం,

గురించి పాటుపడుతున్నాము. ప్రజల మేలుకు బాధలు పడి, కష్టాలుపడి యీ దశలో ఉన్నాం. కాబట్టి, పెద్ద మనుష్యులుగా, అనుభవజ్ఞులుగా వున్నారని, వారి ప్రసంగంలో ప్రయోజనం వుందనే వాతావరణంలో గౌరవించి అర్థం చేసుకోవాలని కోరుచున్నాను. పల్లెవాళ్లో గ్రామాల్లో, సిబ్బందికి, నిజాయితీ అన్నప్పుడు ఎవరికి అభ్యంతరం లేదు. ఇది అనుసరించవలసిన ప్రక్రియ – ఏమీ సందేహం లేదు. అభ్యంతరం లేదు. ఫ్లైలు క్లియరెన్సు చేశారు. రెవిన్యూ కలెక్షన్స్ గురించి బడ్జెట్ సందర్భంగా చెప్పాను. ఇంతకు ముందు చెప్పడం జరిగింది. మీరు కూడా చిలుము తీసేయాలి? రాబడుల గురించి అనేక సార్లు ఆలోచిస్తామన్నారు. బహుశః ఆలోచించి వుంటారు. ఏమీ అభ్యంతరం లేదు. రైతు బజార్లవల్ల పట్టణ ఉద్యోగులకు, ప్రజలకు చౌకగా కూరగాయలు దొరుకుతుంటే కాదనే వారు ఎవరు ఉండరు. రైతులను భయపెడుతూ, దుర్మార్గులు, గూండాలు ఎంతోమంది కష్టపడుతున్నారు. వారి బారినుండి తప్పించడానికి, రక్షణ కల్పించడానికి పూనుకోవాలి. ప్రయాణ సౌకర్యాలు వారికి కల్పించి, స్టోరేజ్ చేసుకోవడానికి సౌకర్యాలు కల్పించండని మనవి చేస్తున్నాను. విద్యా కమిటీల విషయం గాని, వాటర్ యూజర్స్ కమిటీగాని, బిల్లులు వచ్చినపుడు చెప్పాము. మళ్లీ చెప్పక్కరలేదు. మా పార్టీ కోరేది ఏమిటంటే, అభివృద్ధి జరగాలని, గ్రామీణ కార్యక్రమాలు చేపట్టినందుకు సంతోషపడ్డాము తప్ప, మాకు అభ్యంతరం లేదు. రెవ్యూ చేయండి? మిగిలినవి ఏర్పాటు చేయండి? వాటిలో గుణపాఠాలు స్వీకరించండి? తరువాత బాగు చేయండి. 'ఆదరణ' డ్వాక్రా వల్ల మహిళాలోకానికి మేలు కలుగుతున్నది అని అభిప్రాయపడుతున్నాము. 'ఎంపవర్‌మెంటు' వారికి వచ్చేసింది. శ్రీ తుమ్మల నాగేశ్వరరావుగారు చెప్పితే సంతోషం అయింది. సి.ఎం.గారు వస్తారు. చేస్తారు, జనం వస్తారు అంటే, సాధ్యం కాదు. ఆదరణ, డ్వాక్రా ద్వారా అభివృద్ధి జరిగితే సమాజానికి మేలు జరుగుతుంది. తప్పనిసరిగా అదర్శవంతంగా భావించాలి తప్ప విమర్శించే సమస్య లేదు. అంగన్‌వాడి వాటి విషయంలో అభ్యంతరం ఏమీ లేదు. సమస్య లేదు. కాని వర్కర్స్ జీతాలు ఎక్కువ కావాలని వారు పోరాడుతున్నారు. వారికి అసలు జీతాలు ఇవ్వడం లేదు. ప్రైవేటీకరణ సమస్య లేదు. 10 లక్షలతో ప్రారంభిస్తున్నారు. పరిశ్రమలు పెడితే, అధికారం ఇస్తే మేము లైసెన్సు ఇస్తామంటే మేము అంగీకరించం. పరిశ్రమలను, ప్రభుత్వ పరిపాలనా, డిపార్టుమెంటులలో ప్రైవేట్ కంపెనీలకు ఇస్తామంటే ఇక మీకూ, మాకు చెల్లు చీటీ. వాటి గురించి చర్చించకుండా చేయరాదు. తప్పకుండా చర్చించాలి. కాని ప్రైవేటీకరణ సామాజికాభివృద్ధి వ్యవసాయాభివృద్ధిలో అక్షేపణ వచ్చే అవకాశాలు ఉన్నాయి.

2.00 మ. హవుసింగ్ విషయం మనవి చెయ్యాలి. చాలా లక్షల రూపాయలు ఇచ్చారు. ప్రభుత్వం చెప్పింది. మేము ఇచ్చాము. ఇంకొక రు.4 లక్షలు ఇవ్వబోతున్నారు. సంతోషం. రూరల్ హవుసింగ్‌కు రు.17 వేలు, అర్బన్ హవుసింగ్‌కు రు.25 వేలు చేశారు. కానీ ఇంతచేసి కూడా పెద్ద తప్పు చేస్తున్నారు. నిష్పక్షపాతంగా, అందరు శాసనసభ్యులను సమదృష్టిలో ఆలోచించి, మీరు ఇచ్చే రు.500లో, రు. 700లో లేదా రు.1000 కానీ అందరికి ఇస్తే బాగుంటుంది. కానీ తెలుగుదేశం ఎం.ఎల్.ఎ.లకి

లేక వారి పార్టీకి చెందిన జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి మరొక వెయ్యి రూపాయలో, రెండు వేల రూపాయలో లేదా అయిదువేల రూపాయలో అని తయారు చెయ్యడం మంచిది కాదు. ఎట్టి పరిస్థితిలో కూడా అది ప్రజాస్వామికం కాదు. మిత్రపక్షమో, శత్రుపక్షమో కానీ వారి దృష్టిలో ఎంత చిన్న, అల్పమైన ఆలోచన వస్తుందంటే, అనవసరంగా శత్రువులను తయారు చేసుకుంటున్నారు. వారితో ప్రేమగా, స్నేహంగా ఉండే ఎం.ఎల్.ఎ.కి. కూడా తక్కువ ఇస్తున్నారు. అయినా, నేను ఎంతో సేవ చేస్తున్నాను. నాకు రు.5 వందలు ఇస్తారా, నా ఊరిలో నాకు పోటీగా ఉన్న వారికి రు.1000 ఇస్తారా కని అనుకునే పరిస్థితి ఉంది. స్పీకరుగారు సరిచేస్తామని అన్నారు. మంత్రితో మాట్లాడుతారో, ముఖ్యమంత్రిగారితో మాట్లాడుతారో కానీ సరిచెయ్యాలని కోరుతున్నాను. అందరికి సమానంగా ఇవ్వాలని కోరుతున్నాను. జన్మభూమి గురించి చెప్పి పూర్తి చేస్తాను.

కాన్‌స్టిట్యుయెన్సీ ఫండ్‌లో రు.50 లక్షలు ఇచ్చారు. అందులో రూ.25 లక్షలు ఇళ్ల క్రింద పోతుంది. మిగతా దానిలో 80 గ్రామాలు, 100 గ్రామాలు ఉండే, ఒక వైపున ఎం.పి.లు మాకు పోటీ ఉంటారు. ఎం.పి. రు.1 కోటి కాదు రు.2 కోట్లు వస్తుంది అంటారు. ప్రతి మండలానికి ఆయన లక్షలు ఇస్తుంటే, ఎం.ఎల్.ఎ. ఇచ్చే రు.10 వేలు, రు.20 వేలు ఎవరి ముక్కుతో పెడతారు? ఏ పనీ పూర్తి కావడం లేదు. కనుక రు.25 లక్షలు హౌసింగ్‌కు పెట్టండి. ఎం.ఎల్.ఎ.కి రు.50 లక్షలు ఇవ్వండి. దానిని రు. 1 కోటి చెయ్యండి.

(ఇంటరప్షన్స్)

ఇవ్వకపోతే వారి ఇష్టం.

ఛైర్మన్:– ముగించండి. హోం మంత్రిగారి స్టేట్‌మెంట్ ఉంది.

శ్రీ వి.వెంక. రాజేశ్వరరావు:– కోటి రూపాయలు పెట్టండి. బడ్జెట్ విషయం మంత్రిగారికి, ముఖ్యమంత్రిగారికి చెప్పనక్కరలేదు. కలెక్టర్‌ద్వారా ఖర్చు చేయిస్తారో, ఏ డిపార్ట్‌మెంట్‌లో ఖర్చు చేస్తారో దానికి ఏకాంత అవుతుంది. మా ఎం.ఎల్.ఎ.లకు నిర్ణయాధికారం ఉండాలి. రు.50 లక్షలు పూర్తిగా ఇవ్వండి. రు. 1 కోటి చెయ్యండి. అదనంగా బడ్జెట్ పెట్టుకోండి. ఫరవాలేదు. కానీ ప్రజలు నిజంగా బాధపడి, సమస్యలు చెప్పుకోడానికి గాను ప్రజలకు, ఎం.ఎల్.ఎ.లకు తక్షణ, వ్యక్తిగతమైన సాన్నిహిత్యం ఏర్పడే ప్రయత్నం చేయండి. అత్యధిక మెజారిటీ మీకు ఉంది. ఫలితం మీరే పొందుతారు. అందరం పొందుతాము. అందుకు సంతోషపడాలి తప్ప, అందులో పిసినారితనం అక్కరలేదు. జన్మభూమి గురించి మనవి చెయ్యాలి. ఎవరు ఏం చెప్పినప్పటికీ జన్మభూమి ప్రవాహమంచిది. ఈ రోజు మాకు ఇచ్చిన నివేదికలో మాత్రమే కాదు. అంతర్జాతీయంగా నివేదికలలో కూడా అదే ఉంది. యావత్ ప్రపంచంలో ఈ ముఖ్యమంత్రిగారు కీర్తింపబడ్డారు దావోస్ అంతర్జాతీయ మహాసభలో ఆయనకు పెద్ద పీట కూడా వేశారంటే, నిజంగా గ్రామీణ పేదలను, వారి సమస్యల పరిష్కారంలో భాగస్వాములను చెయ్యడానికి చేసిన జన్మభూమి

పథకం అని, ఇది ప్రధానమైన అంశంగా అనిపిస్తోంది. ఇందులో ఏ మాత్రం సందేహం లేదు. జన్మభూమి కార్యక్రమంలో మా సిరిసిల్ల పట్టణంలో, వేములవాడలో తుప్పలు, ధూళితో ఉన్న రోడ్లు సిమెంట్ రోడ్లుగా వేసుకున్నాము. ప్రజల కంట్రిబ్యూషన్స్ ఇవ్వలేదని కొందరు అన్నారు. కావచ్చు. అటువంటి దుర్మార్గులు లేకపోలేదు. నేను వసూలు చేశాను. నేను రు.15 వేలు ఇస్తే, రు.30 వేలు ఇస్తాను కదా వేసెయ్యండి అన్నారు. నాలుగయిదు శిబిరాలలో నేను ప్రయత్నించి, చేశాను. బాగు పడింది. సంతోష పడ్డారు. మురికి కాలువలు కానీ మరొకటి కానీ వేసుకున్నాము. బాగా చేశారు. బెల్లం ఉన్న చోటే ఈగలు ముసురుతాయి. ఎక్కడ డబ్బు వస్తుందో, అక్కడ సమాజంలో ఉన్న వారు, రాజకీయాలలో ఉన్నవారు, ప్రజా ప్రతినిధులు కాని కొందరు ప్రజా హితం కంటె స్వార్థం పెరిగి, అందులో ఏం లాభం వస్తుంది, ఎవరితో ఏం చెయ్యాలి, ఎట్లా చెయ్యాలి, ఎస్టిమేట్స్ ఎట్లా పెంచాలి అనే విద్యలు బాగా నేర్చి, జన్మభూమి సిద్ధాంతాన్ని వక్రీభాష్యం చేస్తున్నారు. జన్మభూమి ప్రయత్నాన్ని వీరు కారుస్తున్నారు. మిగతా పార్టీల కంటె మేము తప్పు చెయ్యలేదు అనుకుంటున్నాము. వేస్తే ఉరి తీయండి. మాకు అభ్యంతరం లేదు. కానీ మా కళ్ళముందే అధికారపార్టీ ఎం.ఎల్.ఏ.లు కలెక్టరు మీద, మరొక అధికారి మీద తమ పలుకుబడి ఉపయోగించి, ఆచరణలో ఎంత ప్రయోజనం పొందాలో, అంత ప్రయోజనం పొందకుండా, ప్రజలకు ప్రయోజనాన్ని అందించకుండా, స్వార్థ పూరితంగా, 'మా కార్యకర్తలు, మా ప్రాంత నాయకులు" అంటూ చెయ్యడం మంచిది కాదు. నేను చెప్పేది హితవు మాత్రమే. విమర్శ కాదు. మొత్తంమీద జన్మభూమి కార్యక్రమం రాష్ట్ర జీవితంలో, యావత్ భారతదేశ జీవితంలో, ప్రజలను పరిపాలనకు సన్నిహితం చెయ్యడానికి పరిపాలన వారి డోర్ స్టెప్‌కు తేవడానికి, ప్రజల పరిపాలన అనిపించుకోవడానికి, ప్రజల వద్దకే అధికారులు వెళ్ళేట్లు చెయ్యడానికి చాలా తోడ్పడింది. ప్రజాస్వామ్యంలో ఇది చాలా ఆకర్షించవలసింది. అభినందించవలసింది. దీనిలో నాకు ఏ మాత్రం సందేహం లేదు. మా పార్టీ దీనిని బలపరుస్తూ, జరుగుతున్న దుర్మార్గాలను రివ్యూ చేసుకోమని చెబుతున్నాను. దానిలో మమ్మల్ని కూడా చేర్చండి. అటువంటి పొరపాట్లు జరగకుండా, నిశితంగా చూసి, ఇంకా పవిత్రం చేద్దాము. ఇంతమంచి కార్యక్రమం చేపడుతున్నారు. ఇంత ప్రధానమైన సంస్కరణ, మౌలిక రంగాలను విడిచి పెడుతున్నారని నిక్కచ్చిగా చెప్పాము. అవి అవసరం కనుక వాటికి ప్రాధాన్యత ఇవ్వండి. ప్రభుత్వం చేస్తున్న పరిపాలనా సంస్కరణల లెక్కలు చెప్పాము. వివరించి చెప్పాము. అందులో మాకు అభిప్రాయ భేదం లేదు. కానీ జన జీవితాన్ని, రాష్ట్ర జీవితాన్ని, ప్రజాస్వామ్య పరిపాలనను భ్రష్టు పట్టించి, అన్ని రంగాలలో చెయ్యవలసిన రిఫార్మ్స్ చెయ్యకుండా ఉండడం ఏ మాత్రం న్యాయం కాదు. వారు రాజకీయంగా ఆలోచించవచ్చును. 'మేము సర్వం సహా అధికారం సంపాదించుకుంటాము' ఎన్నికలు వస్తే ఎవరి సహాయం లేకుండా, కాంగ్రెస్‌ను చిత్తుగా ఓడిస్తాము. కమ్యూనిస్టులను చొక్కుగా చేస్తాము. మిగతా పార్టీల సంగతి అక్కరలేదు. మేము చేసిన మంచి పనులమీదే ఆధారపడి గెలుస్తాము. అంటున్నారు. మంచి పనులమీద ఆధారపడి గెలవడం నిజంగా మంచివారి లక్షణం. నాకు అభ్యంతరం లేదు. నేను స్వయంగా గెలిచాను. ఓడిపోయినా గెలిచినా మంచి పనులే నాకు

తార్కాణం. మా పార్టీ నాయకులు, కార్యకర్తలు అట్లాగే చేశారు. అది తప్పు మాకు వేరే బలం లేదు. ధన బలం లేదు. కండ బలం లేదు. అధికార బలం లేదు నేను మనవి చేసేది ఎన్నికలు రాజనీతిగా ఉండాలి. ఎన్నికలు ప్రకటించిన తరువాత రాజనీతి కాదు. జరిగేది యుద్ధం. ఆ యుద్ధంలో రాజనీతి ఉండదు. శత్రువు, శత్రువు మిత్రుడు అవుతాడు. అపార శక్తిమంతుడయిన ధర్మరాజు. 'అశ్వత్థామ హత: కుంజర:' అన్నాడు. ఆ యుక్తులు బాగా పనిచేస్తాయి. మీరెన్ని మంచి పనులు చేసినా, ఎంత ముందుకు పోతామని చెప్పినా, ఇన్ని తప్పులు చేస్తున్నారు. సంస్కరించుకోమని చెప్పినా, ఒంటరిగానే గాలివాటంగా ఉంది అనుకున్నా, ఒంటరిగా ఈ రాజ్యాన్ని గెలుస్తామని, మళ్ళీ ప్రభుత్వాన్ని స్థాపిస్తామని అనుకుంటే – నన్ను ఒక మిత్రుడిగా ఆలోచిస్తే, నేను మనవి చెయ్యదలుచుకున్నది, మీ ఆలోచన ఒంటరి పోకడ తప్పు, సమగ్రమైన ఆలోచన కాదు.

2.10 మ. అయితే అంత మాత్రాన నేను మీకేదో సలహా చెప్పి మీ రాజకీయ విధానాలను ప్రభావితం చేయక్కర్లేదు. మీరు ఇవ్వాళ కేంద్రంలో – నా మిత్రుడు బాలయోగి క్షమిస్తే – చాలా సన్నిహితులు. అభిమానం వారంటే నాకు. ప్రేమపూర్వకమైన స్నేహితుడు. వారిని వ్యక్తిగతంగా తప్పుపట్టే సమస్య లేదు. ఇవ్వాళ ఉదయం చెప్పినప్పుడు నేను అడిగాను. బి.జె.పి. కాదు దాని వెనుక ఆర్.ఎస్.ఎస్. ఉంది. బంజరంగదళ్ ఉంది. విశ్వహిందూ పరిషత్ ఉంది. వాటి ముఖమే బి.జె.పి. అలా చెప్పుకోవడానికి గర్వపడుతున్నామన్నారు. మీరు గర్వపడుతున్నారా? వారి కనుసన్నలలో పని చేస్తున్నారు.

(అంతరాయం)

నన్ను అపార్థం చేసుకోకండి. ఎంతో బుద్ధిమంతులుగా మీరు వ్యవహరిస్తారని ఆశించాను. ఏమి జరిగింది? మీరు ఖండించడం కాదు. అసలు ఆ పరిపాలనా అధికారంలో కూర్చోబెట్టిన ప్రధాన మూలమైన శక్తి మీది. లేకపోతే క్రిస్టియన్లపైన దాడి జరిగేది కాదు. చర్చిలపైన అన్యాయం జరిగేది కాదు. ముస్లింలపైన అక్రమాలు జరిగేవి కావు. బంజరంగదళ్ లాంటి సంఘాలకు మత ప్రమాదం తెచ్చేవాటికి మత శక్తులకు ఇంత ధైర్యం వచ్చేది కాదు. మీరు ఖండిస్తే లాభం లేదు. మీరు ఖండించడం లేదని అనడం లేదు. చంద్రబాబునాయుడుగారు ఖండించారు. మీరు ఖండించారు. కాని అసలు అసలేది? దానిని నిలబెట్టుకునే వారెవరు?

ఇవ్వాళ ఆర్టికల్ 356 సమస్య వచ్చింది. ఈ 356 రాష్ట్ర ప్రభుత్వాలను కూలదోసే విషయం. బీహార్ ప్రభుత్వం అనేక తప్పులు చేసింది. మేము ఖండించాము. విమర్శించాము. అయినా 356 ఆర్టికల్‌ను ఉపయోగించడం న్యాయం కాదు. ఎప్పుడైతే ప్రభుత్వమే రాష్ట్ర ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వమే దౌర్జన్యానికి దిగజారుతుందో, లేకపోతే పరాయి దేశంతో కుమ్మక్కయి, కుట్ర పన్ని రాజ్యాంగ ద్రోహం చేస్తుందో అలాంటి వేలు, లక్షలు వచ్చిన సందర్భంలో ఆర్టికల్ 356 ఉపయోగించాలి తప్ప సాధారణంగా ఉపయోగించకూడదు. అనేకసార్లు దానిని ఉపయోగించారు. మీ గోత్రకులే. ఎప్పుడూ అదే ఉపయోగిస్తున్నారు. మీరు ఆర్టికల్ 356 ఉపయోగించి ఇప్పుడు రద్దు చేశారు.

ఆ రద్దు అక్కడే కాదు. తమిళనాడు ప్రభుత్వాన్ని కూడ రద్దు చేయమని జయలలిత అంటోంది. మీ మిత్ర పక్షమే. చేస్తారా? మరొక చోట మరొక చోట చేయమంటారు. అందుకే ఆందోళన చేయమంటున్నారు. బెంగాల్‌లో మమత బెనర్జీ తీసి వేయమంటే చేస్తారా? అంత చౌకబారు అయిపోయిందా? రాజ్యాంగం లేదా? అర్థం లేదా? అర్థం పర్థం తెలీని దురుద్దేశ్యాలతో. రాజ్యం చేసి వంద సంవత్సరాల, రాజకీయ, జాతీయత, సమైక్యత అన్ని మతాల సమన్వయ భావంతో, సర్వసమతా భావంతో అన్ని రాష్ట్రాలు, అన్ని భాషలు, అన్ని ప్రాంతాలు ఈ భారతదేశంయొక్క అవయవాలు అనుకున్న జాతీయ సంస్కృతి ఎక్కడకు పోతోంది? వంద సంవత్సరాలు వెనుకకు పోతోంది. తిరగబోడుతున్నారు. ఈనాడు మనకు అన్నం సమస్య కాదు. ఈనాడు మనకు వచ్చిన సమస్య ఈ రాష్ట్ర, ఈ దేశ జాతీయత ఉంటుందా? పోతుందా? తిరిగి బ్రతికి బట్టకడతామా, లేదా? అటువంటి దుష్ట పరిపాలనా, అన్యాయమైన పరిపాలనా, భారత జాతి కనీ వినీ ఎరుగని దుష్ట సంస్కృతి కలిగినటువంటి బహుళ జాతులు, బహుళ సంస్కృతులు, బహుళ భాషలు బహుత్వంలో ఏకత్వం ఉన్న భారతీయ దుస్థితిని చీల్చి చెండాడే పారేసే పరిస్థితి వస్తే మీరు బలపరుస్తారా? లేదే? అవకాశం కొరకు చూస్తున్నాము. అవకాశం కొరకు చేరాము. అవకాశం కొరకు బయటకు వస్తామంటారా? ఇవ్వాళ వదులుకుంటే బహిరంగంగా చెప్పండి. కాంగ్రెస్‌వారు కూడా చెప్పారు. మేము ఆర్టికల్ 356 దీపోర్షన్ ఉపయోగించడం అన్యాయం అంటున్నాము మీకు స్వంత శక్తి ఉంది. స్వంత అనుభవం ఉంది. స్వరాష్ట్రం ఉంది. మీ వెనుక ప్రజలున్నారు. మీరు కూడా నిర్భయంగా ప్రకటించండి. ఆర్టికల్ 356 ఉపయోగించడం అక్రమం. పార్లమెంట్‌లో బిల్‌వస్తే వ్యతిరేకించండి. మీ ప్రభుత్వం పడిపోతుందా? ఏమవుతుంది? సూత్రబద్ధంగా వ్యవహరించండి. ఏమవుతుంది, ఎలా అని చూడకండి. ఫండమెంటల్ సూత్రాలలో ఏమి జరిగినా ఫర్వాలేదు. ప్రజలు చాలా అనుభవం కలవారు. తెలివైన వారు. వారు మంచి తీర్పు ఇస్తారు. కాని సూత్రాలు, సిద్ధాంతాలు వదులుకుని అవకాశం కొరకు మాట్లాడడం ఏమాత్రం సూత్రబద్ధమైన, నీతిబద్ధమైన, నియమబద్ధమైన ప్రజాస్వామ్య ప్రభుత్వాలకు తగదు. అందుకొరకు ఏమాత్రం ఆలస్యం చేయకుండా కేంద్ర రాజకీయాలలో మీ పాత్రకు ఖచ్చితంగా బంగారానికి వన్నె తెచ్చే విధంగా సమస్య వచ్చింది. పరీక్షకు నిలబడి రాణు తేలుతారో, మత తత్వ శక్తులకు విరుద్ధంగా జాతీయ సమైక్యతకు అనుకూలంగా భారతదేశంలో కాంగ్రెస్ వద్దు, బి.జె.పి. వద్దు. తృతీయ ప్రత్యామ్నాయం కావాలని చెప్పి కన్వీనర్‌గా పనిచేసిన చంద్రబాబునాయుడు మళ్లీ ముందుకు రావాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

## హోంశాఖామంత్రి స్టేట్‌మెంటు: రంగారెడ్డిజిల్లాలో 22-2-1999వ తేదీన జరిగిన డెకాయిటీ గురించి.

Sri A. Madhava Reddy:- On the intervening night of 22/23.2.99 an inter-district dacoity gang attacked 3 farm houses in Shamshabad PS limits of RR Dist.

Mr. Navin Bhayya, the farm servant from the 1st farm houses Santosh Sagar Gardens, was beetenup and his wife was indecently assaulted and both of them were lockedup in a room. When the dacoits left the scene, Navin Bhayya made a valiant attempt to comeout of the locked room by removing some asbestos sheets of the room. He was anxious to convey the information to the police about the dacoity. So he went to the nearby farm house. But he noticed that the dacoits were already in the 2nd farm house i.e., Durvesh Gardens and were attacking the inmates, Hafeez and his family. So he went to another farm house from where he could contact Shamshabad PS and gave the details of the dacoity.

Immediately on receipt of the information, the SI, Shamshabad Sri R. Jagadeeswara Reddy with available policemen rushed to the 2nd farm ouse i.e., Durvesh Gardens. By that time the dacoits left the farmhouse. The wife of the farm servant at Santosh Sagar Gardens was only available and the SI realised that she was indecently assaulted. By examining her, the SI procee d to the 3rd farmhouse where the dacoits could possibly go. On reaching the farmhouse, the SI immediately realised that the dacoits were already in the farmhouse and the dacoits on seeing the small police party immediately attacked them with stones and knives. SI immediately tried to apprehend the dacoits but as the dacoits were very violent, the SI ordered fire to be opened by the PCs. All the 4 dacois were shot dead.

The courage shown by Navin Bhhayya who cameout of traumatic conditions to inform the police, is praise-worthy. The heinous offences should be condemned by all of us.

The Government decided to announce an exgratia of Rs.1 lakh each to the victim, a house site and a house to be constructed under IAY scheme to each of the victims' families and in addition Rs.50,000/- will be awarded to Mr. Navin Bhayya for the courage he has shown in informing the police immediately. The SI and his men who promptly went to the scene and also searched for the dacoits in the vicinity are given One Advance increment each.

I congratulate the Supdt. of Police RR Dist, Officers and Men who are relentlessly figting against such crime and were successful in shooting down 4 dacoits soonafter the commission of heinous offences.

Chairman:- The House is adjourned to meet again at 9.00 a.m. tomorrow.

(Then the House is adjourned at 2.10 p.m. to meet again at 9.00 a.m. on Wednesday the 24th February, 1999.)

"Published under Rule 310 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the Assembly Press, Public Gardens, Hyderabad."